


# సూర్య


నేటి దినపత్రిక
www.suryaa.com
visit us @ https://www.suryaepaper.com
బుధవారం | 18 ఫిబ్రవరి 2026 | హైదరాబాద్
సంపుటి 19 | సంచిక 120
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi





అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, ఫాల్గుణ మాసం బహుల పక్షం, శుద్ధ పాడ్యమి సా.5.25, శతభిషం రా.10.00, వర్జ్యం తె.4.21 నుంచి 5.56 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.51 నుంచి 12.37 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు

● పీఎస్‌యూ బ్యాంకులు, ఐటీ షేర్లలో కొనుగోళ్ల మద్దతు ● అమ్మకాల ఒత్తిడితో నష్టపోయిన మెటల్ షేర్లు ● 25,700 మార్క్ పైన స్థిరపడిన నిఫ్టీ ● బలహీనపడిన బంగారం.. స్థిరంగా రూపాయి మారకం విలువ

వివరాలు-5లో



## బంగ్లాదేశ్ ఇకపై లొంగిపోయే దేశం కాదు



6లో

● పదవీ విరమణ ప్రసంగంలో మహ్మద్ యూనస్ ● ఇతర దేశాల ఆదేశాలపై నడిచే దేశం కాదని వెల్లడి

బంగ్లాదేశ్ ప్రధాన ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలను విరమించుకుంటూనే భారత్‌ను రెచ్చగొట్టే విధంగా యూనస్ ఖాన్ ప్రసంగించారు. తన పాలనలో బంగ్లాదేశ్ విదేశాంగ విధానంలో స్వాతంత్ర్యం, సార్వభౌమాధికారం, గౌరవాన్ని తిరిగి పొందిందని, ఇకపై ఇతర దేశాల ఆదేశాల ద్వారా ఢాకా నడుచుకోబోదని వ్యాఖ్యానించారు.

## చూస్తాయ్, వింటాయ్,
# అర్థం చేసుకుంటాయ్!

● ప్రధాని మోడీకి ఏఐ స్మార్ట్ కళ్లద్దాలు ● మోడీ 'సర్వం కేజ్' ధరించిన వీడియో వైరల్ ● అబ్బురపరిచే ఏఐ ఫీచర్లతో స్మార్ట్ కళ్లద్దాలు ● తొలిసారిగా స్వదేశీ టెక్నాలజీతో భారత్‌లోనే తయారీ



6లో

ప్రధానమంత్రి నరేంద్రమోడీ కొత్త కళ్లజోడును టెస్ట్ చేస్తున్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీంతో ఇప్పుడా కళ్లజోడు హాట్ టాపిక్‌గా మారింది. అది సాదాసీదా కళ్లజోడు కాదు. అధునాతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఫీచర్లను రంగరించి దాన్ని ప్రత్యేకంగా తయారు చేశారు. ఫిబ్రవరి 16 నుంచి ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా - ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ఈ కళ్లజోడు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రధాని మోడీ ధరించాక, దీని గురించి తెలుసుకునేందుకు క్యూ కట్టే జనం సంఖ్య పెరిగిపోయింది.

## నేడు విశాఖలో అంతర్జాతీయ
# ఫ్లీట్ రివ్యూ

● సమీక్షించేందుకు సాగరతీరం చేరుకున్న రాష్ట్రపతి ముర్ము ● ఘన స్వాగతం పలికిన గవర్నర్ నజీర్, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ● నౌకాదళాల విన్యాసాల వీక్షణకు సిఎం చంద్రబాబు రాక ● దేశ భద్రత, సముద్ర సార్వభౌమాధికారంపై ప్రసంగించనున్న రాష్ట్రపతి



2లో

ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ 2026లో పాల్గొనేందుకు భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సోమవారం సాయంత్రం విశాఖపట్నం చేరుకున్నారు.ఐఎన్ఎస్ డేగా నావల్ ఎయిర్ స్టేషన్లో ఆమెకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఇతర ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## భారత్ ఫ్యూచర్ సిటీలో
# 'హెల్త్ సిటీ'

● అంతర్జాతీయ ప్రమాణాలతో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా అభివృద్ధి ● కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్‌తో మారుమూల ప్రాంతాలకు వైద్యం ● రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

అంతర్జాతీయ ప్రమాణాలతో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచేలా భారత్ ఫ్యూచర్ లో సిటీలో ప్రత్యేకంగా 'హెల్త్ సిటీ'ని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, బ్లాక్ చెయిన్ లాంటి కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ సాయంతో మారుమూల ప్రాంతాలకూ వైద్య సౌకర్యాలను చేర్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని వివరించారు.




3లో

## త్వరలో హైదరాబాద్‌లో
# జోన్‌ల వారీగా పర్యటిస్తా

● హైదరాబాద్ పరిశుభ్రతకు పెద్ద పీట వేయండి ● విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించేది లేదు ● ప్రకటనల ఆదాయం పెంపుపై కసరత్తు చేయండి ● మల్టీలెవల్ పార్కింగ్... స్మైవాక్ మార్కెట్లపై అధ్యయనం ప్రధానం ● నూతన మేయర్లు.. డిప్యూటీ మేయర్లు.. చైర్మన్లు... డిప్యూటీ చైర్మన్లతో త్వరలో సమావేశం ● పురపాలక శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



3లో

## అంతా ఇంతే!




ఇక బయటకు వచ్చి బొమ్మ చూపిస్తాడేమో సార్ !

## మళ్లీ మూడు చోట్ల
# ఎన్నిక వాయిదా

● ఎన్నిక జరిగిన చోటల్లా అధికార కాంగ్రెస్ జెండా రెపరెప ● అలియాబాద్‌లో అనూహ్యంగా కాంగ్రెస్‌కు భాజపా మద్దతు ● పలుచోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఆందోళన ● పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ పీఠం కాంగ్రెస్ కైవసం ● బీజేపీని దెబ్బతీసేందుకు అనైతిక పొత్తులు : ఎంపీ అరవింద్




2లో

వాయిదా పడిన 11 మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు జరిగాయి. ఈరోజు కూడా ఛైర్మన్, వైస్ ఛైర్మన్ స్థానాలను దక్కించుకునేందుకు రాజకీయ పార్టీలు సర్వశక్తులా ప్రయత్నాలు చేస్తున్నాయి. పలుచోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఆందోళనకు దిగాయి. కోరం లేకపోవడంతో 3 చోట్ల ఎన్నికలు మళ్లీ వాయిదా పడ్డాయి. ఇల్లందు మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా దొడ్డ కిరణ్‌మిత్ర, వైస్ ఛైర్మన్‌గా పెండేల రాజు ప్రమాణ స్వీకారం చేశారు.

## 23న తెలంగాణ కేబినెట్ భేటీ

● అసెంబ్లీ బడ్జెట్, స్థానిక ఎన్నికలపై కీలక చర్చలు ● అంతకు ముందే 19న ఢిల్లీలో భారీస్థాయి సమావేశం ● ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్ వేదికగా భేటీకి వెళ్లనున్న సీఎం, మంత్రులు ● కాంగ్రెస్ అధిష్టానం దృష్టికి మున్సిపల్ ఎన్నికల ఫలితాలు

ఈ నెల 23న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం భేటీ కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మధ్యాహ్నం 3 గంటలకు మంత్రిమండలి సమావేశమై కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనుంది.



3లో

## తమాషా నడవదు..తడాఖా చూపిస్తాం



7లో

● ఈ నెల 20న రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు ● దీక్షలు, నిరసనలు చేపడతాం ● ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు పెట్టకపోతే తీవ్ర పరిణామం ● 14 సంఘాలు హెచ్చరిక ● బీసీలను ఇంకెన్ని సార్లు మోసం చేస్తారు చూపిస్తాం తడాఖా అంటూ బీసీ నేత, ఎంపీ ఆర్ కృష్ణయ్య హెచ్చరిక

## మోడీ ఫోటో షూట్
# వేదికలా సమ్మిట్

● ఏఐ సమ్మిట్‌లో నిర్వహణ లోపం ● దీని వల్ల దేశానికి తలవంపులు ● డిజిటల్ ఇండియా సదస్సులో నగదు చెల్లింపులా? ● బెంగళూరు టెక్ సమ్మిట్‌ను చూసి నేర్చుకోండి ● మోడీ సర్కార్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు : మల్లికార్జున ఖర్గే విమర్శలు

న్యూఢిల్లీ దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో ఏర్పడిన గందరగోళం, నిర్వహణ వైఫల్యాలు మోదీ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. దీని వల్ల అంతర్జాతీయ స్థాయిలో మన దేశ ప్రతిష్ఠ దెబ్బతింటోందని ఆరోపించారు.



6లో

# నేడు విశాఖలో అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ

● సమీక్షించేందుకు సాగరతీరం చేరుకున్న రాష్ట్రపతి ముర్ము ● ఘన స్వాగతం పలికిన గవర్నర్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ● నౌకాదళాల విన్యాసాల వీక్షణకు సిఎం చంద్రబాబు రాక ● దేశ భద్రత, సముద్ర సార్వభౌమాధికారంపై ప్రసంగించనున్న రాష్ట్రపతి



విశాఖపట్నం : ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ 2026లో పాల్గొనేందుకు భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సోమవారం సాయంత్రం విశాఖపట్నం చేరుకున్నారు. ఐఎన్ఎస్ డేగా నావల్ ఎయిర్ స్టేషన్లో ఆమెకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఇతర ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. 2016 తర్వాత పదేళ్లకు మళ్లీ విశాఖలో జరుగుతున్న ఈ అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూలో, భారత నౌకాదళం మరియు విదేశీ నౌకాదళాల నౌకలు, జలాంతర్గాములు, విమానాల విన్యాసాలను సాయుధ దళాల సుప్రీం కమాండర్గా, రాష్ట్రపతి ఫిబ్రవరి 18న నావికాదళ విన్యాసాలను పరిశీలిస్తారు.

భారతదేశ నావికా సామర్థ్యాన్ని, సముద్ర సంబంధిత బలాన్ని ప్రదర్శించనున్న ఈ కార్యక్రమంలో గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పాల్గొంటారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి దేశ భద్రత, సముద్ర సార్వభౌమాధికారంపై ప్రసంగించనున్నారు. కార్యక్రమం అనంతరం నేవల్ బేస్కు తిరిగి చేరుకుని మధ్యాహ్నం విశాఖపట్నం నుంచి ఢిల్లీకి బయలుదేరనున్నారు.

ఇదిలా ఉండగా, ఈ వేడుకలకు హాజరవుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఫిబ్రవరి 18వ తేదీ ఉదయం 8 గంటలకు విజయవాడ నుంచి బయలుదేరి వాయుమార్గం ద్వారా 9:20 గంటలకు విశాఖపట్నం ఐఎన్ఎస్ డేగా విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేవల్ జెట్టికి చేరుకుని రాష్ట్రపతికి స్వాగతం పలికి ఐఎఫ్ఆర్ కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమం ముగిసిన అనంతరం మధ్యాహ్నం 1:20 గంటలకు ఐఎన్ఎస్ డేగా నుంచి తిరిగి వాయుమార్గం ద్వారా ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కూడా విశాఖలో పర్యటించనున్నారు. ఫిబ్రవరి 17వ తేదీ ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయన రాష్ట్రపతితో కలిసి అధికారిక



కార్యక్రమాలలో పాల్గొని నగరంలో బస చేసారు.

ఫిబ్రవరి 18వ తేదీ ఉదయం 9:40 గంటలకు తూర్పు నౌకాదళ కేంద్రానికి చేరుకుని ఐఎఫ్ఆర్ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఐఎన్ఎస్ డేగా వద్ద రాష్ట్రపతి వీడ్కోలు కార్యక్రమంలో హాజరవుతారు. సాయంత్రం 5 గంటలకు విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి హైదరాబాద్కు తిరిగి ప్రయాణమవుతారు.

# మళ్లీ మూడు చోట్ల ఎన్నిక వాయిదా

● ఎన్నిక జరిగిన చోటల్లా అధికార కాంగ్రెస్ జెండా రెపరెప ● అలియాబాద్‌లో అనూహ్యంగా కాంగ్రెస్‌కు భాజపా మద్దతు.. ● పలుచోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఆందోళన ● పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ పీఠం కాంగ్రెస్ కైవసం ● బీజేపీని దెబ్బతీసేందుకు అనైతిక పొత్తులు : ఎంపీ ధర్మపురి అరవింద్




తెలంగాణబ్యూరో ప్రతినిధి : వాయిదా పడిన 11 మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు జరిగాయి. ఈరోజు కూడా ఛైర్మన్, వైస్ ఛైర్మన్ స్థానాలను దక్కించుకునేందుకు రాజకీయ పార్టీలు సర్వశక్తులా ప్రయత్నాలు చేస్తున్నాయి. పలుచోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఆందోళనకు దిగాయి. కోరం లేకపోవడంతో 3 చోట్ల ఎన్నికలు మళ్లీ వాయిదా పడ్డాయి.

ఇల్లందు మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా దొడ్డ కిరణ్‌మిత్ర, వైస్ ఛైర్మన్‌గా పెండేల రాజు ప్రమాణ స్వీకారం చేశారు.

కాగజ్‌నగర్ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం చేసుకుంది. బీజేపీ మద్దతుతో హస్తం పార్టీ దక్కించుకుంది. కాగజ్‌నగర్ మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్‌గా కాంగ్రెస్ చెందిన షాహిన్ సుల్తానా ఎన్నికయ్యారు.

డోర్నకల్ మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది. మున్సిపల్ ఛైర్ పర్సన్గా కొండేటి రాజకుమారి, వైఎస్ ఛైర్ పర్సన్గా మాద లావణ్యను ఎన్నికున్నారు.

**జనగామ, తొర్రూర్ :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో తీవ్ర ఉత్కంఠ మధ్య జనగామ, తొర్రూర్ మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. రెండుచోట్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు బలాబలాలు సమానంగా ఉన్నాయి. దీంతో అధికారులు లాటరీ తీశారు. లాటరీలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఛైర్మన్ అభ్యర్థుల పేర్లు రావడంతో ఆ 2 మున్సిపాలిటీలూ కాంగ్రెస్ ఖాతాలో పడ్డాయి. ఈ మేరకు అధికారులు వెల్లడించారు.

సుల్తానాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం చేసుకుంది. సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఛైర్మన్‌గా బిరుదు కృష్ణ, వైస్ ఛైర్‌పర్సన్‌గా పుష్పలత ఎన్నికయ్యారు.

జహీరాబాద్ మున్సిపాలిటీని కాంగ్రెస్ దక్కించుకుంది. ఛైర్మన్‌గా యూనుస్ ఎన్నికయ్యారు. ముగ్గురు స్వతంత్రులు, ఇద్దరు ఎంఐఎం సభ్యుల మద్దతుతో కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఎంపీ సురేష్ షెట్కార్ ఓటు వేశారు.

ఇంద్రేశం మున్సిపాలిటీని మాత్రం బీఆర్ఎస్ దక్కించుకుంది. ఛైర్‌పర్సన్‌గా కె. ప్రమీల, వైస్ ఛైర్మన్‌గా హరీశ్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.

**కన్నీళ్లు పెట్టుకున్న ఎర్రబెల్లి :** తొర్రూర్ మున్సిపాలిటీ కోల్పోవడంతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కన్నీళ్లు పెట్టుకున్నారు. ఎన్నికల సమయంలో ఆందోళనకు దిగిన నేపథ్యంలో ఉద్రిక్తత తలెత్తడంతో దయాకర్ రావును నర్సింహుల పోలీస్ స్టేషన్కు తరలించారు. మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. కష్టపడి పని చేసిన కార్యకర్తలకు తానేం సమాధానం చెప్పాలని కన్నీళ్లు పెట్టుకున్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా పని చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సభ్యుల మధ్య ఘర్షణ కారణంగా ఎన్నిక వాయిదా వేసినట్లురిటర్నింగ్ అధికారి సతీష్ ప్రకటించారు.

**మొన్న 105 మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్ల ఎన్నిక :** తెలంగాణ రాష్ట్రంలోని పురపాలిక సంఘాల్లో 116 పురపాలక సంఘాల ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా ఇవాళ కూడా పలు చోట్ల తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. దీంతో 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా పడింది. ఎన్నిక జరిగిన 105 మున్సిపాలిటీల్లో 81 కాంగ్రెస్ పార్టీ దక్కాయి. బీఆర్ఎస్ 18 చోట్ల, బీజేపీ ఒక చోట (నారాయణపేట) గెలిచాయి. నాలుగు చోట్ల స్వతంత్రులు (ఆదిలాబాద్, భైంసా, మహబూబాబాద్, జమ్మికుంట) ఛైర్మన్ స్థానాలు దక్కించుకొంటే, మరోచోట ఫార్వర్డ్‌బ్లాక్ కైవసం చేసుకొంది.

మేడ్చల్ జిల్లా అలియాబాద్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ ఉత్కంఠగా సాగింది. చివరికి ఛైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ దక్కించుకుంది. కంఠం శిరీష ఛైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఈ మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులకు గాను 8 కాంగ్రెస్, 7 బీఆర్ఎస్, 3 భాజపా, ఒక స్థానంలో ఇతరులు గెలుపొందారు. ఏ పార్టీకి పూర్తిస్థాయి మెజారిటీ రాకపోవడంతో ఇక్కడ స్వతంత్ర అభ్యర్థి, భాజపా మద్దతును కాంగ్రెస్ కూడగట్టింది.

**మళ్లీ వాయిదా**

క్యాతన్‌పల్లి మున్సిపల్ పాలకవర్గం ఎన్నిక వాయిదా పడింది. ఇరువర్గాల గొడవతో ప్రత్యేకాధికారి సతీష్ కుమార్ ఎన్నిక వాయిదా వేశారు. కోరం వచ్చినా అధికారులు ఎన్నిక నిర్వహించలేదు. ఎన్నిక చేపట్టాలని బీఆర్ఎస్ (10), సీపీఐ (4) సభ్యుల డిమాండ్ చేశారు. మంత్రి వివేక్, ఎంపీ వంశీ పార్టీ అభ్యర్థులతో కలిసి బయటకు వెళ్లారు. ఎన్నికల గదిలో బీఆర్ఎస్ సభ్యులు తమపై దురుసుగా ప్రవర్తించారని వివేక్ ఆరోపించారు. కాంగ్రెస్ సభ్యులు నిబంధనలు ఉల్లంఘించారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ప్రమాణ స్వీకారం తర్వాత అధికారులు కావాలని 10 నిమిషాలు విరామం ఇచ్చారని, తమని కిడ్నాప్ చేయాలని కాంగ్రెస్ పథకం వేసిందని ఆరోపించారు. ఎన్నిక జరిగే సమావేశం మంత్రి వివేక్ ప్రసంగించడానికి అధికారులు అవకాశం ఇచ్చారని, బీఆర్ఎస్, సీపీఐ బలాన్ని చూసి వివేక్ జీర్ణించుకోలేక పోయారని విమర్శించారు. సజావుగా జరపాల్సిన ఎన్నికలను ఉద్దేశ్యపూర్వకంగానే వాయిదా వేశారని అన్నారు.

నిర్మల్ జిల్లా ఖానాపూర్లోనూ మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు వాయిదా పడ్డాయి. రెండో రోజు కోరం లేకపోవడంతో అధికారులు వాయిదా వేశారు.

ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికను ఎస్ఈసీ వాయిదా వేసింది. ఎన్నికపై హైకోర్టు నుంచి స్టే రావడంతో అధికారులు వాయిదా వేశారు. 19 వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరి అపహరణకు గురయ్యాడని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కౌన్సిలర్ యాదగిరి కుమారుడు కిడ్నాప్‌పై హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. ఎల్లుండిలోపు యాదగిరిని తమ ఎదుట హాజరుపర్చాలని హైకోర్టు ఆదేశించింది. అనూహ్యంగా ఉదయం బీఆర్ఎస్ క్యాంపులో కౌన్సిల్ ఎన్నికకు యాదగిరి హాజరయ్యారు. ఛైర్మన్ ఎన్నిక పూర్తయిన తర్వాత అధికారులకు కోర్టు ఆదేశాలు అందాయి. స్టే కారణంగా బీఆర్ఎస్ ఛైర్మన్ అభ్యర్థికి ధ్రువీకరణపత్రం ఇవ్వలేదు. మున్సిపాలిటీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేశాయి.

**పెద్దపల్లి మున్సిపల్ చైర్మెన్‌పీఠం కాంగ్రెస్ కైవసం :** పెద్దపల్లి మున్సిపల్ చైర్మెన్ పీఠం కాంగ్రెస్ కైవసం అయింది. ఛైర్మన్ గా నూగిళ్ల మల్లయ్య(కాంగ్రెస్), వైస్ చైర్ పర్సన్ గా మాస్కాన్ నాజ్ (కాంగ్రెస్) ఎన్నికయ్యారు. ఈ మున్సిపల్ లో మొత్తం 36 మంది కౌన్సిలర్లకు గాను కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన 28 మంది సభ్యులు మద్దతు లభించింది. ఈ ఎన్నికల్లో గెలిచిన కౌన్సిలర్లతో రెవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా ఎల్లంపేట మున్సిపాలిటీలో ఉత్కంఠకు తెర పడింది. ఎల్లంపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా లావుడ్య శ్రీదేవి (బీఆర్ఎస్) ఎన్నికయ్యారు. ఎల్లంపేటలో ఎక్స్అఫీషియో ఓటును ఎమ్మెల్యే మల్లారెడ్డి వేయడం గమనార్హం.

**బీజేపీని దెబ్బతీసేందుకు అనైతిక పొత్తులు : ఎంపీ ధర్మపురి అరవింద్**

నిజామాబాద్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటయ్యాయి. త్వరలోనే ఈ ఫలితాన్ని తిరగరాస్తాం అని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. నిజామాబాద్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఒక్కటయ్యాయని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మండిపడ్డారు. బీజేపీని దెబ్బతీసేందుకు సిద్ధాంతాలను పక్కనబెట్టి ఈ మూడు పార్టీలు అనైతిక పొత్తు పెట్టుకున్నాయని ఆయన ధ్వజమెత్తారు. సోమవారం నగర మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్ పార్టీ తీరును, రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా-ఈ కారు రేసు వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న కల్వకుంట్ల కుటుంబాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారని అరవింద్ ప్రశ్నించారు. ఒకవైపు విమర్శలు చేస్తూనే, మరోవైపు బీఆర్ఎస్ అభ్యర్థులను కాంగ్రెస్ వాహనాల్లో ఎక్కించుకుని తీసుకురావడం వెనుక ఉన్న మర్మమేమిటని ఆయన నిలదీశారు. ఎంఐఎం పార్టీ కాంగ్రెస్‌కు ఎందుకు మద్దతు ఇచ్చిందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈ ఎన్నిక ప్రక్రియలో కొందరు పోలీసు అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించారని ఎంపీ ఆరోపించారు. "కొందరు పోలీసులు రాజకీయ రంగు పూసుకుని మరీ పనిచేశారనీ విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థిని కాంగ్రెస్ వ్యానులో కూర్చోబెట్టి తీసుకురావడంలో పోలీసుల హస్తం స్పష్టంగా కనిపిస్తోంది" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని విమర్శించారు. స్వల్ప తేడాతో విజయం.. ఇది శాశ్వతం కాదు బీజేపీ అభ్యర్థి స్రవంతి రెడ్డిపై కాంగ్రెస్ అభ్యర్థి కేవలం మూడు ఓట్ల స్వల్ప తేడాతో విజయం సాధించారనీ పేర్కొన్నారు. అలాగే ఎంఐఎం అభ్యర్థి, బీజేపీ అభ్యర్థి బంటు రాముపై గెలవడం వెనుక కాంగ్రెస్ వ్యూహం ఉందని విమర్శించారు. ఈ ఎన్నిక ఫలితం ముగిసిపోయిన అధ్యాయం కాదు. ఈ బాడీ గడువు ముగియక ముందే, ఈ ఫలితాన్ని రివర్స్ చేసి చూపిస్తాం. ప్రజాక్షేత్రంలో అక్రమ పొత్తులను ఎండగడతాం" అని అరవింద్ హెచ్చరించారు. గెలిచిన మేయర్, డిప్యూటీ మేయర్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# మద్దిమడుగులో సేవాలాల్ మహారాజ్ విగ్రహ స్థాపన స్థలం పరిశీలన

● 20 ఎకరాల స్థలాన్ని పరిశీలించిన అధికారులు, గిరిజన ప్రజా ప్రతినిధులు ● విగ్రహం ఏర్పాటు చేయాలని సంకల్పం సీఎం రేవంత్‌కు బలంగా ఉంది ● ఇది గిరిజనుల అదృష్టం కూడా : ఎంపీ బలరాం నాయక్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం సీఎం ముఖ్య కార్యదర్శి కే .యస్ శ్రీనివాస్ రాజ్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ, ఇతర గిరిజన నాయకులు అధికారులు కలిసి నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని పదర మండలం మద్దిమడుగు గ్రామంలో సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ స్థాపనకు ప్రతిపాదించిన 20 ఎకరాల స్థలాన్ని వారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సీఎం ముఖ్య కార్యదర్శి శ్రీనివాస్ రాజ్ మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని దేశంలోనే అతిపెద్దదిగా నిర్మించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని తెలిపారు. క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి, స్థానిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు పేర్కొన్నారు. లంబాడీల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా విగ్రహ నిర్మాణానికి సంబంధించి పది నెలల్లో పక్కా ప్రణాళికలు రూపొందించి, త్వరలో అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. ప్రతిపాదిత స్థలం నల్లమల్ల అటవీ ప్రాంత పరిధిలో ఉండటంతో భౌగోళిక పరిస్థితులు, భద్రతా అంశాలు, రవాణా సౌకర్యాలు మరియు ప్రజలకు సులభ వసతులు ఉండేలా వంటి అంశాలను అధికారులు సమగ్రంగా చర్చించి ప్రణాళికలు రూపొందించి ముఖ్యమంత్రికి సమర్పించనున్నట్లు తెలిపారు. స్థానిక అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన మౌలిక వసతులపై చర్చించారు. బంజారా సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శకుడిగా గుర్తింపు పొందిన సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ నిర్మాణం ద్వారా సమాజానికి, దేశానికి గౌరవ సూచకంగా ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. స్థానిక గిరిజన నాయకులతో చర్చించి అందుకు అనుగుణంగా విగ్రహ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ...., సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం దేశానికి ఒక దిక్సూచిగా నిలుస్తుందని నల్లమల్ల ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి సంకల్పించడం ఎమ్మెల్యేగా నా అదృష్టంగా భావిస్తున్నానని, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మద్దిమడుగు ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే తెలిపారు. దేశంలోనే నల్లమల్ల ప్రాంతం సుస్థిరంగా నిలిచిపోయేలా ముఖ్యమంత్రి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కృష్ణా నదిపై వంతెనను నిర్మిస్తే ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు రవాణ సౌకర్యంతో పాటు మద్దిమడుగు పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ..... సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పం ముఖ్యమంత్రికి బలంగా ఉండడం గిరిజనుల అదృష్టంగా భావిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. సమ్మక్క సారక్క జాతరలో ఏ విధమైన అభివృద్ధి చెందిందో మద్దిమడుగు అదే తరహాలో అభివృద్ధి చెందాలని సంకల్పంతో ముఖ్యమంత్రి ఉన్నారని, మైదాన ప్రాంతంలో నివసించే గిరిజనులను అభివృద్ధి పరచాలని ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఉందని అదే స్థాయిలో ముఖ్యమంత్రి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్లో సంత్ సేవాలాల్ విగ్రహాలకు ఆదర్శంగా తీసుకొని నల్లమల్లలో అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసే విగ్రహాన్ని దేశస్థాయి ప్రతిష్టను ప్రతిబింబించేలా ఉంటుందని ఎంపీ ఈ సందర్భంగా



తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ... గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గిరిజన ల అదృష్టంగా భావిస్తున్నామని, గిరిజన ప్రాంతాల అభివృద్ధి ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు అదేవిధంగా గిరిజన ప్రాంతాలను అభివృద్ధి పరుస్తూ వారి ఆర్థిక స్థితిగతులను పెంచే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆలోచనలు ముందుకు తీసుకుపోయే విధంగా జిల్లా యంత్రాంగం అన్ని వసతులతో పాటు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

విగ్రహ ఏర్పాట్లకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ విగ్రహ ఏర్పాట్లు రానున్న సంవత్సర కాలంలో పూర్తిచేసేలా నిరంతరం జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఎన్ సి మోహన్ నాయక్ , ఆలిండియా బంజారాల నాయకుడు రామ్ నాయక్, ఇతర గిరిజన నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఉద్యమ ఫలితం... మున్సిపల్ ఎన్నికల్లో 61% బీసీలే

● బీసీ రిజర్వేషన్ ఉద్యమానికి ప్రజల మద్దతు -- స్థానిక సంస్థల్లో బీసీల సత్తా ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపల్ మరియు కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలు ఘన విజయం సాధించడం తెలంగాణలో కొనసాగుతున్న 42 శాతం రిజర్వేషన్ ఉద్యమానికి స్పష్టమైన ఫలితమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

రాష్ట్రంలో మొత్తం 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు జరగ్గా, ఎన్నికలు పూర్తయిన 105 మున్సిపాలిటీల్లో 64 మంది బీసీలు ఛైర్‌పర్సన్లుగా ఎన్నికై 60.95 శాతం పదవులను కైవసం చేసుకున్నారని తెలిపారు. వైస్ ఛైర్‌పర్సన్లలోనూ 41 శాతం బీసీలే ఎన్నిక కావడం గమనార్హమన్నారు.

ఏడు కార్పొరేషన్లలో నాలుగు చోట్ల బీసీలు మేయర్ పదవులు దక్కించుకోవడం ద్వారా మొత్తం 57.14 శాతం మేయర్ పదవులను సాధించారని వివరించారు. బీసీ రిజర్వేషన్ కింద 35 స్థానాలు గెలుచుకోవడంతో పాటు, జనరల్ కోటాలోనూ ఒక మేయర్, 27 మంది మున్సిపల్ ఛైర్‌పర్సన్లు బీసీ వర్గాలకు చెందడం ఈ ఎన్నికల ప్రత్యేకత అని పేర్కొన్నారు.

సాధారణంగా జనరల్ స్థానాల్లో ఓసీ వర్గాల ఆధిపత్యం ఉండే పరిస్థితిని ఈసారి బీసీలు మార్చారని గుజ్జ సత్యం అన్నారు. సిరిసిల్ల, పోచంపల్లి వంటి చేనేత ప్రాంతాలు, నల్గొండ, వనపర్తి వంటి రాజకీయ చైతన్యం ఉన్న జిల్లాల్లో సామాజిక సమీకరణాల ఆధారంగా బీసీలకు అవకాశాలు పెరిగినట్టు తెలిపారు. గౌడ, పద్మశాలి, మున్నూరు కాపు, ముదిరాజ్ వర్గాలకు చెందిన నేతలు జనరల్ స్థానాల్లో గెలుపొందడం సామాజిక న్యాయానికి సంకేతమన్నారు.

ఉమ్మడి రంగారెడ్డి, ఖమ్మం, వరంగల్ జిల్లాలను మినహాయించి మిగతా అన్ని ప్రాంతాల్లో 55 శాతం పైగా వార్డుల్లో బీసీలే విజయం సాధించడం ఉద్యమ బలం ఎంత పెరిగిందో చూపుతోందన్నారు.

గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణలో కొనసాగుతున్న 42 శాతం బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి ఆర్ కృష్ణయ్య నాయకత్వం వహిస్తున్నారని, ఆయన ఆధ్వర్యంలో సాగుతున్న పోరాటం ఫలితమే ఈ విజయమని గుజ్జ సత్యం స్పష్టం చేశారు. పంచాయతీ స్థాయి నుంచి పట్టణ స్థాయికి బీసీల నాయకత్వం విస్తరించిందని, ఇది రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు. "బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే. స్థానిక సంస్థల్లో వచ్చిన ఈ ఫలితాలు ప్రభుత్వానికి స్పష్టమైన సంకేతం. జనాభా దామాషా న్యాయం సాధించే వరకు మా ఉద్యమం ఆగదు" అని గుజ్జ సత్యం హెచ్చరించారు.






ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న పత్రికలకూ

# అక్రెడిటేషన్లు ఇవ్వాలి

మంత్రి పొంగులేటిని కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న,మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర సమాచార, పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. మంగళవారం ఆయన పలువురు ఫెడరేషన్ నాయకులు సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. మామిడి సోమయ్య మంత్రితో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో గత పదేండ్లు చిన్న, మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగిందని,ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వంలో న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మీడియా సంస్థలకు ఈ సారి 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తున్నారని, ఎంపానల్ కాని ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అమిగతా పత్రికలకు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఇవ్వడం లేదని, ఎంపానల్మెంట్ అనేది కేవలం ప్రభుత్వ అడ్వర్టయిజ్మెంట్లకే అని ఆయన మంత్రికి వివరించారు.

ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయాలని,అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని మామిడి సోమయ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలన్నారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, నాయకులు హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, కో- కన్వీనర్లు శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మం, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్వాయి జానయ్య, హరి ప్రసాద్ తదితరులున్నారు.

## సీఎం కప్ ప్రారంభ కార్యక్రమానికి రావాలని సీఎంకు ఆహ్వానం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఫిబ్రవరి 20న గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభంకానున్న సీఎం కప్-2026 కార్యక్రమానికి హాజరుకావాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డిని రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివాసేనరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనిబాలాదేవి లు ఆహ్వానించారు. తెలంగాణలోని పల్లె నుంచి పట్నం వరకు విద్యార్థులు, యువతీ,యువకుల్లో దాగి క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్‌ను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మొత్తం 44 రకాల క్రీడలను సీఎం కప్‌లో భాగంగా పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల పోటీతత్వంతో శారీరక దృఢత్వం మెరుగుపడుతుందని మంత్రి వాకిటి శ్రీహరి అభిప్రాయపడ్డారు. సీఎం కప్‌ను పాఠశాల విద్యనుంచి యూనివర్శిటీ స్థాయి విద్యార్థుల వరకు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి కోరారు.

జెఇఇ మెయిన్ పరీక్షలో మెరిసిన

# బీసీ ఇంటర్ విద్యార్థులు

● పరీక్ష కు హాజరైన 318 మంది విద్యార్థులు ● 90పర్సెంటైల్ పైగా సాధించిన 5గురు విద్యార్థులు ● 80 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించిన 28 మంది విద్యార్థులు ● మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రిన్సిపల్ కార్యదర్శి శ్రీధర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దేశవ్యాప్తంగా మొదటి విడతలో జరిగిన జెఈఈ మెయిన్ ప్రవేశ పరీక్షలో బీసీ గురుకుల ఇంటర్ విద్యార్థులు 318 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో ఐదుగురు విద్యార్థులు 90 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించారు. మరో 28మంది విద్యార్థులు 80 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించారు. బాలికల విభాగంలో ఏ. నిత్య (92.19) , సిహెచ్ గాయత్రి ( 91.50), ఎం. సహస్ర ( 87.69), పి. చరిత(86.20), ఎం. స్నేహ(85.09) పర్సంటైల్ సాధించారు. బాలుర విభాగంలో ఎం. నరేందర్(91.58), ఆర్ . కౌశిక్ (91.25), బి.మల్లేష్( 90.50), బి.హరీష్ (89.19), డి.రోహన్(88.05) పర్సంటైల్ సాధించారు. గతంలో రెండు సీఓఈ లలో విద్యార్థులకు పోటీ పరీక్షలకు కోచింగ్ ఇస్తుండగా తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పది సీఓఈ లను ఏర్పాటు చేయడమే కాకుండా లాంగ్ టర్మ్ కోచింగ్ కూడా ఇస్తున్నదని ఈ అవకాశాన్ని వినియోగించుకుని విద్యార్థులు అధిక సంఖ్యలో పోటీ పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించారని, రానున్న రోజుల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఆకాంక్షించారు. అత్యుత్తమ ప్రతిభను చూపిన విద్యార్థినీ, విద్యార్థులను, బోధనా సిబ్బందిని మంత్రి, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఈ. శ్రీధర్, ఎంజెపి సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు అభినందించారు.

# త్వరలో హైదరాబాద్‌లో జోన్‌ల వారీగా పర్యటిస్తా

● హైదరాబాద్ పరిశుభ్రతకు పెద్ద పీట వేయండి ● విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించేది లేదు
● ప్రకటనల ఆదాయం పెంపుపై కసరత్తు చేయండి ● మల్టీలెవల్ పార్కింగ్... స్కైవాక్ మార్కెట్లపై అధ్యయనం ప్రధానం
● నూతన మేయర్లు.. డిప్యూటీ మేయర్లు.. చైర్మన్లు... డిప్యూటీ చైర్మన్లతో త్వరలో సమావేశం
● పురపాలక శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ లోని మూడు నగర పాలక సంస్థల పరిధిలో పరిశుభ్రతకు పెద్ద పీట వేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తాను ప్రత్యక్ష పరిశీలనకు వస్తానని... ఎక్కడైనా చెత్త కనపడితే సహించమని అధికారులను సీఎం హెచ్చరించారు. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి నగర పాలక సంస్థల కమిషనర్లు తెల్లవారుజామున ఆరు గంటలకే క్షేత్ర పర్యటనలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రాష్ట్ర సచివాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ప్రకటనల ఆదాయం పెంపుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఆదాయం పెంపునకు తీసుకోవాల్సిన పలు అంశాలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. నగరంలో కూడళ్లు, ఇతర ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలక్ట్రిక్, ఇతర కేబుళ్లు, సీసీ కెమెరాలు, ప్రకటనల బోర్డులు వాటిపై ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రైవేటు భూముల్లోనూ మల్టీలెవల్ పార్కింగ్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. నెక్లెస్ రోడ్డు పక్కన పలు ప్రాంతాల్లో మల్టీ లెవల్ పార్కింగ్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. ప్రకటనలకు సంబంధించి పెద్ద మొత్తంలో వివిధ రకాల బోర్డులు కనిపిస్తున్నా ఆశించిన ఆదాయం రాకపోవడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. ముంబయి, అహ్మదాబాద్, బెంగళూర్‌లోని ప్రకటనల ఆదాయంతో నగరంలో వస్తున్న ఆదాయాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేలా వ్యవహరిస్తున్న ప్రకటనదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రకటనలకు 10 శాతం బోర్డులు కేటాయించాలని సీఎం సూచించారు. ఈ సందర్భంగా మీసేవ, ఇతర సమాచారాల్లో ఆదాయ సముపార్జనకు అంశంపై అధికారులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. మూడు నగర పాలక సంస్థలతో పాటు రాష్ట్రంలోని అన్ని నగరాలు, పట్టణాల్లో వీధి దీపాల నిర్వహణ విషయంలో యూనికోడ్ సిస్టమ్ అనుసరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మూడు నగర పాలక సంస్థల పరిధిలోని పార్కుల వివరాలు సేకరించాలని.. వాటి అభివృద్ధిపైన ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం సూచించారు.

రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు.. చైర్మన్లు, డిప్యూటీ చైర్మన్లతో త్వరలోనే ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నగరాలు, పట్టణాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు.. ఇతర అంశాలను వివరించాలని సూచించారు. తాను సమావేశానికి హాజరై నూతనంగా ఎన్నికైన వారితో మాట్లాడతానని సీఎం తెలిపారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు , సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనర్లు ఆర్.వి.కర్ణన్, సృజన, వినయకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



డాటా సెంటర్లకు వివిధ రాష్ట్రాలు ఇస్తున్న రాయితీలపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో డాటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకు వచ్చిన సంస్థలు... వారికి అవసరమైన భూమి, ఇతర వసతులపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. డాటా సెంటర్లకు భూ కేటాయింపులో హేతుబద్ధత ఉండాలని సీఎం సూచించారు. వివిధ ప్రాంతాల్లో డాటా సెంటర్లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు సాగుతున్న భూ సేకరణపైనా అధికారులను సీఎం ఆరా తీశారు. భూ పరిహారం నిర్ణయం విషయంలో ఉదారంగా ఉండాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. రైతులను పిలిచి మాట్లాడి వారు సంతృప్తి చెందేలా పరిహారం నిర్ణయించాలన్నారు. రూ.వేల కోట్లతో పెట్టుబడులు పెట్టే సంస్థలు భూమిపై పెట్టే పెట్టుబడి చాలా స్వల్పమన్నారు. కంపెనీలకు సకాలంలో భూమి, ఇతర వసతులు అందుబాటులో ఉంచితే త్వరగా పనులు పూర్తి చేసుకుంటారని సీఎం అభిప్రాయపడ్డారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రటరి అజిత్ రెడ్డి, ఐటీ శాఖ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక తదితరులు పాల్గొన్నారు.

నేడు హైదరాబాద్‌కు చేరుకోనున్న

# 3వ ధమ్మ యాత్ర

స్వాగతం పలకనున్న మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్,: లోక కల్యాణం, ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ థాయిలాండ్, భారతదేశానికి చెందిన బౌద్ధ భిక్షువులు చేపట్టిన చారిత్రాత్మక '3వ ధమ్మ పాదయాత్ర' ఈ రోజు మధ్యాహ్నం 1:00 గంటలకు నగరంలోని బుద్ధిజం కాప్స్ పక్కన గల డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకోనుంది. ఈ పవిత్ర ధమ్మ యాత్రకు పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ రోజు మధ్యాహ్నం ఒంటి గంటకు స్వాగతం పలకనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ప్రముఖులు పాల్గొంటారు. గౌతమ బుద్ధుడు బోధించిన శాంతి, కరుణ సందేశాలను చాటిచెప్పే లక్ష్యంతో సాగుతున్న ఈ పాదయాత్ర కర్ణాటకలోని సిద్ధార్థ బుద్ధ విహార్ నుంచి ప్రారంభమైంది. సుమారు 400 కిలోమీటర్లకు పైగా కాలినడకన సాగే ఈ యాత్ర మార్చి 1న నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం చేరుకోనుంది. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం, భిక్షువులు హుస్సేన్ సాగర్ లోని చారిత్రాత్మక బుద్ధ విగ్రహాన్ని దర్శించు కుంటారు. థాయ్‌లాండ్‌కు చెందిన ప్రా సోంగ్‌శాక్ కోవిదో నేతృత్వంలో, గగన్ మాలిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ యాత్ర నిర్వహిస్తున్నారు. ఈ రోజు సాయంత్రం పాదయాత్ర మహాబోధి బుద్ధ విహార్‌కు చేరుకోనుంది, భిక్షువులు ఫిబ్రవరి 19 వరకు అక్కడే విశ్రాంతి తీసుకుంటారు.

అనంతరం ఉప్పల్, ఇబ్రహీంపట్నం, కొండమల్లేపల్లి మీదుగా ప్రయాణించి మార్చి 1న బుద్ధవనం వద్దకు యాత్ర చేరుకోనుంది. ఈ పాదయాత్ర ప్రపంచ శాంతికి ప్రోత్సహించే ఒక గొప్ప ఆధ్యాత్మిక-సాంస్కృతిక ఘట్టమని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య పేర్కొన్నారు.

# భారత్ ఫ్యూచర్ సిటీలో 'హెల్త్ సిటీ'

● అంతర్జాతీయ ప్రమాణాలతో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా అభివృద్ధి
● కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్‌తో మారుమూల ప్రాంతాలకు వైద్యం ● రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అంతర్జాతీయ ప్రమాణాలతో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచేలా భారత్ ఫ్యూచర్ లో సిటీలో ప్రత్యేకంగా 'హెల్త్ సిటీ'ని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, బ్లాక్ చెయిన్ లాంటి కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ సాయంతో మారుమూల ప్రాంతాలకూ వైద్య సౌకర్యాలను చేర్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని వివరించారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సోమవారం టీ హబ్ లో 'టచ్ ఏ లైఫ్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో నిర్వహించిన 'టీఏఎల్ హాస్పిటల్స్ హెల్త్ ఫెస్ట్ 2026' ఫైర్ సైడ్ చాట్‌లో పాల్గొని మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి పౌరుడికి హెల్త్ ప్రొఫైలింగ్ ను అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. మహిళలందరికీ ముందస్తు క్యాన్సర్ నిర్ధారిత పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రుల రూపురేఖలను మార్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. అక్కడికొచ్చే రోగులకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందేలా టెక్నాలజీ వినియోగానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. గ్లోబల్ మెడికల్ టూరిజం హబ్ గా తెలంగాణను మార్చాలనే సంకల్పంతో ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. హెల్త్ కేర్ రంగంతో పాటు ఇతర రంగాల్లోనూ ఆర్అండ్ డీకి పెద్దపీట వేసేందుకు దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత 'తెలంగాణ డిజిటల్ ఎక్స్ఛేంజ్' ను ప్రారంభించామన్నారు. నేటి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పరిశ్రమలకు అవసరమైన 'రెడీ టూ వర్క్ ఫోర్స్'ను తయారు చేసే బృహత్తర బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుందన్నారు. మరో మూడు నుంచి నాలుగు నెలల్లో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్ ను లాంఛనంగా ప్రారంభిస్తామన్నారు. హైదరాబాద్ కు ధీటుగా రాష్ట్రంలోని టైర్ 2, టైర్ 3 నగరాలను కూడా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. ఈ ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. వరంగల్, ఆదిలాబాద్ లో కొత్త విమానాశ్రయాల అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. హెల్త్ కేర్ రంగంలో టెక్నాలజీ మిళితం చేసి నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టే ఆవిష్కర్తలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తోందని,




తమతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని వారిని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. కార్యక్రమంలో నిర్వాహకులు సాయి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# 23న తెలంగాణ కేబినెట్ భేటీ

● అసెంబ్లీ బడ్జెట్, స్థానిక ఎన్నికలపై కీలక చర్చలు ● అంతకు ముందే 19న ఢిల్లీలో భారీస్థాయి సమావేశం ● ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్ వేదికగా భేటీకి వెళ్లనున్న సీఎం , మంత్రులు ● కాంగ్రెస్ అధిష్టానం దృష్టికి మున్సిపల్ ఎన్నికల ఫలితాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఈ నెల 23న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం భేటీ కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మధ్యాహ్నం 3 గంటలకు మంత్రిమండలి సమావేశమై కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనుంది. ముఖ్యంగా తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణపై మంత్రులు చర్చించనున్నారు. అలాగే జీహెచ్ఎంసీ ,ఎంపీటీసీ ,జడ్పీటీసీ ఎన్నికలపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మరోవైపు కేబినెట్ భేటీకి ముందు తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. ఈ నెల 19వ తేదీన ఉదయం 10 గంటలకు దేశ రాజధాని ఢిల్లీలో భారీస్థాయి సమావేశం జరగనుంది. ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్ వేదికగా ఈ భేటీ నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర కేబినెట్ మొత్తం హస్తిన బాట పట్టనుంది. ఈ నేపథ్యంలో అధిష్టానం వద్ద ఏం భేటీ జరగబోతోంది? కేబినెట్ లో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారు అనేది ఆసక్తిగా మారింది.

**అధిష్టానం దృష్టికి మున్సిపల్ ఎన్నికల ఫలితాలు :** పురపాలిక, నగరపాలిక ఎన్నికల్లో హస్తం జెండా రెపరెపలాడుతోంది. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులు.. మెజార్టీ స్థానాలను దక్కించుకున్నారు. దీంతో అత్యధిక మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ పాగా వేసింది. అటు కార్పొరేషన్లలో కూడా హస్తం హవా కొనసాగింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఏ పార్టీ ఎన్ని వార్డుల్లో విజయం సాధించింది. ఎన్ని మున్సిపాలిటీలు ఎవరి ఖాతాల్లో పడ్డాయి. ఎన్ని హంగ్ ఏర్పడ్డాయి. వాటిపైనా చర్చిస్తారు. ముఖ్యంగా తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలిచి.. మున్సిపాలిటీలు,



కార్పొరేషన్లను కైవసం చేసుకుంది. మొత్తం 116 పురపాలికలు, 7 నగరపాలికలకు ఈనెల 11వ తేదీన ఎన్నికలు జరిగిన అంశం, వెలువడ్డ ఫలితాలు అధిష్టానానికి వివరించనున్నారు. కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా మున్సిపాలిటీల్లో హస్తం పార్టీ జెండాను ఎగురవేయగా.. ఆ తర్వాత స్థానంలో చాలా మటుకు హంగ్ ఏర్పడటం గమనార్హం. చాలా పురపాలికల్లో మెజార్టీ మార్కును ఏ పార్టీ అందుకోకపోవడంతో హంగ్ ఏర్పడింది. ఇలాంటి చొట్ల ఇక పార్టీని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణతో వెళ్లనున్నారు.

# ప్రారంభం కానున్న రంజాన్ మాసం..

చారిత్రక మక్కా మసీదును సందర్శించిన సజ్జనార్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ మంగళవారం చార్మినార్ వద్ద ఉన్న చారిత్రక మక్కా మసీదును సందర్శించారు. చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీతో కలిసి ఆయన మసీదు ప్రాంగణం, పరిసర ప్రాంతాలను పరిశీలించి, అక్కడ చేపట్టిన భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రంజాన్ మాసంలో ప్రార్థనల కోసం విచ్చేసే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

**ముస్లిం మత పెద్దలతో భేటీ..**

అంతకుముందు, పురానీ హవేలీలోని కొత్వాల్ హౌస్‌లో ముస్లిం మత పెద్దలతో ఆయన భేటీ అయ్యారు. నెల రోజుల పాటు కొనసాగే రంజాన్ వేడుకల భద్రతా ఏర్పాట్లపై వారితో సుదీర్ఘంగా చర్చించి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో అదనపు సీపీ



తఫ్సీర్ ఇక్బాల్, జాయింట్ సీపీ ఎస్ఏం విజయ్ కుమార్, చార్మినార్ జోన్ డీసీపీ ఖరే కిరణ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్‌ను వేధిస్తే ఊరుకోను

● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక
● బాల్క సుమన్‌పై కాంగ్రెస్ నేతల రాళ్ల దాడికి ఖండన

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో పాటు, పార్టీ నాయకులపై కాంగ్రెస్ నేతల రాళ్ల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకున్నా, కౌన్సిలర్లు చైర్మన్ ఎన్నికల్లో పాల్గొనకుండా అడ్డుకొని వాయిదా వేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. కొందరు పోలీసులు అధికారపార్టీకి తొత్తులుగా మారి, అన్యాయాన్ని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపైనే లాఠీఛార్జ్‌కి దిగడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే చెప్పారు. న్యాయం కోసం నిరసనకు దిగిన ఎమ్మెల్యే కోవ లక్ష్మీ, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పైనే కేసులు బనాయిస్తామని బెదిరించడాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించమని అన్నారు. అటు జనగామలోనూ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ చేయి ఎత్తిన దళిత మహిళా కౌన్సిలర్ పట్ల కాంగ్రెస్ కౌన్సిలర్లు అసభ్యంగా ప్రవర్తించడం చాలా దారుణం. పంచాయతీ ఎన్నికల నాటి నుంచి మున్సిపల్ ఎలక్షన్స్ దాకా ముఖ్యమంత్రి రేవంత్ డైరెక్షన్‌లో అడుగడుగునా అరాచక పర్వాన్ని సాగిస్తున్న అధికార



కాంగ్రెస్ పార్టీకి ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
మాదాపూర్ సర్కిల్ - 50
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.01/EOI/CMC/MPR-50/EE/2025-26, తేది: 16-02-2026
పని పేరు: కన్సల్టెన్సీ సేవలను నిమగ్నం చేయడం
1) సుభాష్ చంద్రబోస్ నగర్‌లో ఆఫీస్ రూమ్, వెయిటింగ్ హాల్, ప్రార్థన ప్రాంతం, కర్బ్ వాల్స్, టాయిలెట్ బ్లాక్స్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్ మొదలైన వాటిని అందించడం ద్వారా స్మశానవాటిక అభివృద్ధి మరియు ఆదిత్యనగర్, మాదాపూర్, వార్డ్ నెం.107, చందానగర్ సర్కిల్-21, SLPZ, GHMCలో ప్రార్థన బ్లాక్, హమామ్ బ్లాక్, టాయిలెట్ బ్లాక్, కర్బ్ వాల్స్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్ మొదలైన వాటిని అందించడం ద్వారా ముస్లిం స్మశానవాటిక అభివృద్ధి.
2. బర్నింగ్ యూనిట్, పూజా మండపం, దింపుడు కల్లం, కర్బ్ వాల్స్, సీటింగ్ గ్యాలరీలు, బూడిద నిల్వ గది, కలప నిల్వ గది, టాయిలెట్ బ్లాక్స్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్ మొదలైన వాటిని అందించడం ద్వారా SC స్మశానవాటిక అభివృద్ధి, శిల్పా కొండలలో, కృష్ణ నగర్, మాదాపూర్, వార్డు నెం.107, చందానగర్ సర్కిల్-21, SLPZ, GHMCలో బర్నింగ్ యూనిట్, దింపుడు కల్లం, కర్బ్ వాల్స్, టాయిలెట్ బ్లాక్స్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్ మొదలైన వాటిని అందించడం ద్వారా హిందూ స్మశానవాటిక అభివృద్ధి. EOI వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 18-02-2026 మ॥ 2.00 గం॥లకు. ప్రిబిడ్ మీటింగ్ తేది: 21-02-2026 మ॥ 2.00 గం॥లకు. టెక్నికల్ బిడ్ తెరచు తేది మరియు సమయం: 21-02-2026 మ॥ 2.5 గం॥లకు. ఫైనాన్షియల్ బిడ్ తెరచు తేది మరియు సమయం: 21-02-2026 మ॥ 2.30 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ - 50, GHMC, హార్డ్ కాపీ మరియు మరిన్ని వివరాల కోసం దయచేసి క్రింద సంతకం చేసిన వారిని సందర్శించండి. మెయిల్ ఐడి: ee50.ghmc@gmail.com. సెల్ నెం. 8712034423.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మాదాపూర్ సర్కిల్-50, GHMC
DIPR.RO.No.15419-PP/CL/Advt/1/2025-26 , Dt: 17-02-2026

MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన
**Regd. Office:** Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427.
దిగువ శాఖల నుండి up to 31-03-2025 & All other 6 months tenure gold loans up to 30-06-2025 and EMI gold loans due up to 31.12.2025.Also those gold loans where interest is due and not paid up to 31.12.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై ఋణం తీసుకున్నవారందరికి ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 06.03.2026 ఉ . 10. 00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.
**Auction Date: 06.03.2026 - MEDAK DISTRICT - CHEGUNTA:** 4021000563, 4021000723, 4021000747, 4021000837, 4021000989, 4021001016, 4021001148, 4021001151, 4021001227. **MEDAK:** 1859000113, 1859000152, 1859000206, 1859000461, 1859000502, 1859000654, 1859000757, 1859000765, 1859000777, 1859000779, 1859000843, 1859000844, 1859000849, 1859000860, 1859000869, 1859000892, 1859000907, 185900656, 185901414, 185901669, 185902085. **RAMAYANPET:** 3261002833, 3261002849, 3261002855, 3261003089, 3261003254, 3261003333, 3261003476, 3261003499, 3261003500, 3261003503, 3261003521, 3261003575, 3261003883, 326100647. **TUPRAN:** 4250000619, 4250000852, 4250001200, 4250001217, 4250001266, 4250001405. **Auction Date: 06.03.2026 - VIKARABAD DISTRICT - PARGI:** 2588000370, 2588000430, 2588000665, 2588001015, 2588001150, 2588001175, 2588001184, 2588001208, 2588001215, 2588001231, 2588001268, 2588001285, 2588001361, 2588001406, 2588001416, 2588001441, 2588001529, 2588001567, 2588001628, 2588001654, 2588001895. **TANDUR:** 3961000923, 3961001039, 3961001156, 3961001414, 3961001536, 3961001555, 3961001561, 3961001581, 3961001613, 3961001647, 3961001899.
**వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 17.03.2026 ఉ. 10.00 గం.లకు MEDAK DISTRICT - CHEGUNTA:** FIRST FLOOR, DURGAM SRINIVAS RAO BUILDING , 31533, MAIN ROAD, ABOVEMRF SHOWROOM , CHEGUNTA, TELANGANA , 502255, **VIKARABAD DISTRICT - PARGI:** FIRST FLOOR, MUTHOOTFINCORP LTD , DOOR NO:7 ABOVE HERO SHPWROOM OPP:VIGNAN JR COLLAGE, BIJAPUR HIGHWAY ROAD PARGI VIKARABAD DIST TS, TOWN, TELANGANA , 501501 .. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డ్ ,పాన్ కార్డుని చూపించాలి. వేలం పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి
MUTHOOT FINCORP LTD

MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన
**Regd. Office:** Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427.
దిగువ శాఖల నుండి up to 31-03-2025 & All other 6 months tenure gold loans up to 30-06-2025 and EMI gold loans due up to 31.12.2025.Also those gold loans where interest is due and not paid up to 31.12.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై ఋణం తీసుకున్నవారందరికి ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 06.03.2026 ఉ . 10. 00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.
**MEDCHEL DISTRICT - A S RAO NAGAR:** 0775001618, 0775001918, 0775002257, 0775002281. **ALWAL:** 1631001737, 1631002011, 1631002151, 1631002152, 1631002288, 1631002335, 1631002366, 1631002381, 1631002438, 1631002480, 1631002492, 1631002518, 1631002541, 1631002556, 1631002605, 1631002861. **ANANDBAGH:** 2040001112, 2040001384, 2040001417, 2040001611. **BALANAGAR:** 0515000386, 0515000461, 0515000466, 0515000467, 0515000489, 0515000492, 0515000516, 0515000582, 0515000604, 0515000653, 0515000668, 0515000719, 0515000820, 0515000841, 0515000855, 051500761. **BHAVANI NAGAR-KAPRA:** 1186000534, 1186000551, 1186001547, 1186001762, 1186001807, 1186001909, 1186001910, 1186001920, 1186001940, 1186001962, 1186001994, 1186001997, 1186002007, 1186002008, 1186002026, 1186002095. **BODUPPAL-ANDHRAPRADESH:** 1935000700, 1935001107, 1935001596, 1935001698, 1935001765, 1935001924, 1935002020, 1935002023, 1935002170, 1935002671. **BOWNPALLY-CHINNA THOKATTA:** 2885001701, 2885002113, 2885002315, 2885002431. **CHINTAL:** 1227000456, 1227000460, 1227000482, 122700115, 1227003234, 1227003581, 1227003638, 1227003777, 1227003796, 1227003920, 1227003921, 1227004004, 1227004015, 1227004017, 1227004047, 1227004054, 1227004074, 1227004090, 1227004173, 1227004199, 1227004206, 1227004236, 1227004274, 1227004337, 1227004348, 1227004405, 1227004479, 1227004480. **DIAMOND POINT(SECUNDERABAD):** 0771000704, 0771000828, 0771000841, 0771000970, 0771000997, 0771001128, 0771001279. **GAJULARAMARAM:** 4340000251, 4340000271, 4340001508, 4340001634, 4340001712. **GHATKESAR:** 2721000908, 2721001001, 2721001364, 2721001826. **GUNDLAPOCHAMPALLY:** 4341001343, 4341001791, 4341001858, 4341001994, 4341001995. **HYDERABAD-ANAND NAGAR:** 3657002543, 3657003167, 3657003256, 3657003262, 3657003292, 3657003365, 3657003370, 3657003376, 3657003382, 3657003384, 3657003395, 3657003433, 3657003473, 3657003507, 3657003534, 3657003654, 3657004015. **HYDERABAD-DOVETON ROAD:** 3534000188, 3534000258, 3534000369, 3534000417, 3534000420, 3534000520, 3534000567, 3534000620, 3534000667, 3534000671, 3534000693, 3534000728, 3534000741, 3534000765, 3534000766, 3534000821, 3534001007, 353402050, 353402118. **HYDERABAD-NEHRU NAGAR:** 353200357, 3532004131, 3532004883, 3532005286, 3532005287, 3532005351, 3532005630, 3532005701, 3532006277, 353200641, 3532006439. **HYDERABAD-PADMA NAGAR:** 3556001082, 3556001428, 3556001437, 3556001443, 3556001509, 3556001544, 3556001557, 3556001580, 3556001582, 3556001583, 3556001587, 3556001641, 3556001650, 3556001692, 3556001817, 355600510, 355600745, 355600746, 355600799, 355600800. **JAGATHGIRIGUTTA:** 2471002307, 2471002804, 2471003015, 2471003173. **KPHB PHASE VI:** 4433001492, 4433001948, 4433002232, 4433002312, 4433002325, 4433002397, 4433002516, 4433002638, 4433002705, 4433002733, 4433002764, 4433002853, 4433002859, 4433002973, 4433003134, 4433003244, 4433003425, 4433003583. **KUKATPALLY:** 0640001722, 0640001738, 0640001795, 0640005423, 0640005513, 0640005569, 0640005605, 0640005726, 0640005822, 0640005940, 0640005956, 0640006008, 0640006014, 0640006038, 0640006125, 0640006281, 0640006298, 0640006719, 064001550. **KUKATPALLY BUS STAND:** 1442002754, 1442002850, 1442003064, 1442003304, 1442003808, 1442003823, 1442003850, 1442003852, 1442003864, 1442003953, 1442004006, 1442004008, 1442004009, 1442004355, 1442004525. **KUKATPALLY-BHAGYANAGAR:** 3238002632, 3238003089, 3238003235, 3238003545, 3238003553, 3238003556, 3238003608, 3238003625, 3238003649, 3238003678, 3238003772, 3238003923, 3238003933, 3238003994, 3238004187, 3238004194, 3238004344, 3238004519, 3238004577. **KUKATPALLY-PRAGATHI NAGAR:** 3531002906, 3531003122, 3531003355, 3531003465, 3531003518, 3531003547, 3531003887, 3531004027, 3531004034, 3531004049, 3531004165, 3531004219, 3531004220, 3531004346, 3531004389, 3531004390, 3531004610, 3531004614, 3531004628, 3531005004. **KUKATPALLY-WESTERN HILLS:** 3500003002, 3500003009, 3500003565. **KUSHAIGUDA:** 2267001506, 2267001553, 2267001573, 2267002002, 2267002404, 2267002485, 2267002523. **MALKAJGIRI:** 0861000085, 0861000311, 0861000341, 0861000629, 0861000678, 0861000687, 0861000806, 0861000832, 0861001090. **MALKAJGIRI-VRINDAVAN COLONY:** 3340001465. **MALLAPUR-MEERPET VILLAGE:** 1479000633, 1479001038, 1479001057, 1479001347, 1479001446, 1479001463, 1479001464, 1479001465, 1479001466, 1479001538, 1479001891. **MEDCHAL:** 1203002220, 1203002385, 1203002673, GL/MDHL/36. **MEDIPALLY-VINAYAK NAGAR COLONY:** 4181000715, 4181000728, 4181000844, 4181001365, 4181001378, 4181001403, 4181001432, 4181001781. **MIRJALGUDA-MALKAJGIRI:** 3062000742, 3062001331, 3062001345, 3062001378, 3062001500, 3062001525, 3062001526, 3062001592, 3062001602, 3062001709, 3062001710, 3062001721, 3062001953, 3062001985, 3062002134. **MOULALI-HOUSING BOARD COLONY:** 2081000397, 2081000642, 2081000692, 2081001059, 2081001102. **NACHARAM:** 0721001479, 0721001515, 0721001657, 0721001786, 0721001839, 0721001854, 0721001869, 0721001872, 0721001921, 0721001922, 0721001923, 0721002232. **NAGARAM-ANDHRA PRADESH:** 3469002724, 3469003061, 3469003612, 3469003787, 3469003832, 3469003865, 3469003869, 3469004259. **NIZAMPET ROAD:** 1217000075, 1217004485, 1217004509, 1217004559, 1217004879, 1217004883, 1217005389. **OLD BOWENPALLY:** 0795002709, 0795003475, 0795003507, 0795003683, 0795003730, 0795003808, 0795003826, 0795003900, 0795004182, 0795004589. **PEERZADIGUDA:** 4422000660, 4422000940, 4422001261, 4422001281, 4422001292. **RAMANTHAPUR:** 0711001185, 0711001349, 0711001419, 0711001441, 0711001442, 0711001470, 0711001473, 0711001488, 0711001521, 0711001604, 0711002015. **RAMANTHAPUR-PRAGATHI NAGAR:** 3188001325, 3188001780, 3188001923, 3188001957, 3188002017, 3188002053, 3188002054, 3188002226, 3188002369, 3188002389, 3188002400, 3188002473, 3188002532, 3188002796. **RANGA REDDY-KPHB MAIN ROAD:** 3173003825, 3173003988, 3173004266, 3173004361, 3173004461, 3173004480, 3173004581, 3173004605, 317300468. **SUCHITRA:** 1233000211, 1233003407, 1233003580, 1233003674, 1233003678, 1233003679, 1233003680, 1233003714, 1233003724, 1233003745, 1233004051, 1233004089, 1233004119. **SURARAM-ANDHRA PRADESH:** 2944002952, 2944003829, 2944003846, 2944004131, 2944004133, 2944004155, 2944004225, 2944004266, 2944004284, 2944004297, 2944004316, 2944004361, 2944004412, 2944004473, 2944004497, 2944004498, 2944004513, 2944004554, 2944004567, 2944004595, 2944004612, 2944004623, 2944004884, 2944004976, 2944005078, 2944005169, 2944005202, 2944005433, GL/MBGL/SRRM/24. **THIRUMALGHERY:** 0812000629, 0812000633, 0812000669, 0812000685, 0812000697, 0812000704, 0812000707, 0812000708, 0812000715, 0812000722, 0812000733, 0812000797. **UPPAL-PRASHANTH NAGAR:** 3339001291, 3339001321, 3339001760, 3339001781, 3339001794, 3339001860, 3339001898, 3339002041, 3339002046, 3339002068, 3339002069, 3339002204, 3339002228, 333901592, 333901593, 333901676, 333902187, 333902263. **WEST MARREDPALLY:** 0776000893, 0776000917, 0776001010, 0776001282. **YAPRAL:** 3047002698, 3047003126, 3047003127, 3047003372, 3047003374, 3047003376, 3047003401, 3047003410, 3047003420, 3047003464, 3047003484, 3047003558. **YELLAREDDYGUDA-HANUMAN NAGAR:** 2947002817, 2947003041, 2947003168, 2947003184, 2947003560.
**వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 17.03.2026 ఉ. 10.00 గం.లకు MEDCHEL DISTRICT - THIRUMALGHERY:** FIRST FLOOR, No. 1-31-860, BESIDE DMART, DAIRY FORM ROAD, KRISHNA ENCLAVE, KANAJIGUDA, THIRUMALGHERY, HYDERABAD - 500015 .. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డ్ ,పాన్ కార్డుని చూపించాలి. వేలం పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి
MUTHOOT FINCORP LTD

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## బలపడుతున్న 'భారత్-ఐరోపా' బంధం!

భారత్, ఫ్రాన్స్ దేశాల మధ్య కుదిరిన రాఫెల్ యుద్ధ విమానాల ఒప్పందం కేవలం ఒక రక్షణ కొనుగోలు మాత్రమే కాకుండా, ఇరు దేశాల మధ్య ఉన్న దశాబ్దాల నాటి వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఒక నిలువుటద్దంగా నిలుస్తోంది. భారత వైమానిక దళానికి అత్యంత శక్తివంతమైన 36 రాఫెల్ విమానాలను అందించడం ద్వారా, ఫ్రాన్స్ మన దేశ రక్షణ సామర్థ్యాన్ని అంతర్జాతీయ స్థాయికి చేర్చింది. ఈ ఒప్పందంలోని ఆఫ్-సెట్ నిబంధనల ప్రకారం, ఫ్రాన్స్ మన దేశంలోని రక్షణ పరిశ్రమల్లో భారీగా పెట్టుబడులు పెట్టడం, కీలక సాంకేతికతను బదిలీ చేయడం ద్వారా మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి గొప్ప ఊతాన్ని ఇచ్చింది. ఫ్రాన్స్ ఎప్పుడూ భారత్ యొక్క అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోకుండా, క్లిష్ట సమయాల్లో అండగా నిలుస్తూ ఒక నమ్మకమైన మిత్రదేశంగా తన ఉనికిని చాటుకుంటోంది. ఫ్రాన్స్‌తో పాటు అనేక ఇతర యూరోపియన్ దేశాలు కూడా ప్రస్తుతం భారత్‌ను ఒక శక్తివంతమైన ఆర్థిక, రక్షణ భాగస్వామిగా గుర్తిస్తూ అనేక కీలక ఒప్పందాలను కుదుర్చుకుంటున్నాయి. జర్మనీ తన అత్యాధునిక సబ్ మెరైన్ (జలాంతర్గామి) సాంకేతికతను భారత్‌కు అందించడానికి ఆసక్తి చూపుతుండగా, బ్రిటన్ యుద్ధ విమానాల ఇంజిన్ తయారీలో సంయుక్త పరిశోధనలకు సిద్ధమవుతోంది. స్పెయిన్ దేశానికి చెందిన ఎయిర్ బస్ సంస్థతో కలిసి భారత్ ఇప్పటికే సి-295 రవాణా విమానాల తయారీని దేశీయంగా ప్రారంభించడం ఒక చారిత్రక పరిణామం. ఈ ఒప్పందాలన్నీ కేవలం వస్తువుల కొనుగోలుకు పరిమితం కాకుండా, ఐరోపా దేశాల నైపుణ్యాన్ని భారతీయ శ్రమశక్తితో అనుసంధానిస్తూ సరికొత్త పారిశ్రామిక విప్లవానికి దారితీస్తున్నాయి.

యూరోపియన్ యూనియన్ దేశాలు భారత్‌ను తమ ఇండో-పసిఫిక్ వ్యూహంలో ఒక ప్రధాన స్తంభంగా భావిస్తున్నాయి, చైనా యొక్క ఏకపక్ష ధోరణిని అడ్డుకోవడానికి భారత్ వంటి ప్రజాస్వామ్య దేశంతో బలమైన సంబంధాలు అవసరమని అవి గుర్తిస్తున్నాయి. నార్వే, డెన్మార్క్ వంటి నార్డిక్ దేశాలు గ్రీన్ ఎనర్జీ, సముద్రపు వనరుల వినియోగం వంటి రంగాల్లో భారత్‌తో కలిసి పనిచేస్తున్నాయి. ఇటలీ కూడా రక్షణ, అంతరిక్ష రంగాల్లో తన సహకారాన్ని పెంచుకుంటూ, ద్వైపాక్షిక సంబంధాలను కొత్త ఎత్తుకు తీసుకెళ్తోంది. ఈ పరిణామాలన్నీ ఐరోపా ఖండం భారత్ వైపు చూస్తున్న తీరులో వచ్చిన గొప్ప మార్పును సూచిస్తున్నాయి.

అమెరికా, కెనడాల వంటి దేశాలతో రక్షణ ఒప్పందాల విషయంలో భారత్ తరచుగా కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో, ఫ్రాన్స్ ఒక అత్యంత నమ్మకమైన, నిలకడైన మిత్రదేశంగా ఆవిర్భవించింది. గతంలో భారత్ అణ్వాయుధ పరీక్షలు చేసినప్పుడు అమెరికా వంటి దేశాలు మనపై కఠినమైన ఆంక్షలు విధించి, రక్షణ పరికరాల సరఫరాను నిలిపివేసి ఇబ్బందులకు గురిచేశాయి. అమెరికా రక్షణ ఒప్పందాల్లో ఎప్పుడూ కండిషన్స్ అప్లై అనే నిబంధనలు ఎక్కువగా ఉంటాయి, అంటే యుద్ధ సమయాల్లో లేదా దౌత్యపరమైన విభేదాలు వచ్చినప్పుడు వారు విడిభాగాల సరఫరాను ఆపేసే ప్రమాదం ఉంటుంది. కానీ ఫ్రాన్స్ అటువంటి క్లిష్ట సమయాల్లో కూడా భారత్ వెన్నంటే నిలిచింది, మన దేశ అంతర్గత నిర్ణయాలను గౌరవిస్తూ ఎప్పుడూ ఆంక్షల పేరుతో బెదిరింపులకు దిగలేదు.

కెనడాతో ఇటీవల నెలకొన్న దౌత్యపరమైన ఉద్రిక్తతలు, ఖలిస్తానీ ఉగ్రవాదం వంటి అంశాల్లో ఆ దేశ వైఖరి భారత్ రక్షణ, భద్రత ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్నాయి. అమెరికా కూడా కొన్నిసార్లు సాంకేతిక బదిలీ విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తూ, కేవలం వస్తువులను అమ్మడానికే ప్రాధాన్యత ఇస్తుంది తప్ప సంపూర్ణ నైపుణ్యాన్ని పంచుకోవడానికి వెనుకాడుతుంది. దీనికి విరుద్ధంగా, ఫ్రాన్స్ తన అత్యంత సున్నితమైన రాఫెల్ జెట్ సాంకేతికతను, స్కార్పిన్ క్లాస్ జలాంతర్గాముల నిర్మాణ రహస్యాలను భారత్‌తో పంచుకోవడమే కాకుండా, మన దేశంలోనే వాటి తయారీకి పూర్తి సహకారం అందిస్తోంది. ఫ్రాన్స్ అనుసరిస్తున్న ఈ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తివిధానం వల్ల భారత్ ఏ దేశంపై ఆధారపడకుండా తన స్వంత రక్షణ వ్యవస్థను బలోపేతం చేసుకోగలుగుతోంది.

మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వంటి అంతర్జాతీయ సంక్షోభాల సమయంలో అమెరికా భారత్‌పై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేసినా, ఫ్రాన్స్ మాత్రం భారత్ తీసుకున్న తటస్థ నిర్ణయాలను సమర్థించింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కావాలని గట్టిగా వినిపించే దేశాల్లో ఫ్రాన్స్ ముందుంటుంది. రక్షణ ఒప్పందాల్లో రాజకీయ జోక్యం లేకుండా, కేవలం వ్యూహాత్మక ప్రయోజనాలే పరమావధిగా ఫ్రాన్స్ వ్యవహరించడం వల్ల, అమెరికా లేదా కెనడాల కంటే ఫ్రాన్స్ మనకు అత్యంత విశ్వసనీయమైన భాగస్వామిగా మారింది. ఈ నమ్మకమే రాబోయే రోజుల్లో మరిన్ని యుద్ధ విమానాలు, జెట్ ఇంజిన్ల తయారీలో ఫ్రాన్స్‌ను భారత్‌కు ప్రధాన నేస్తంగా నిలబెట్టబోతోంది.

గతంలో కేవలం అమెరికా లేదా రష్యా వైపు మాత్రమే చూసిన భారత్, ఇప్పుడు ఐరోపా దేశాలతో తన సంబంధాలను సరికొత్త స్థాయికి తీసుకెళ్తోంది. ఫ్రాన్స్ చూపిన బాటలో జర్మనీ, బ్రిటన్, ఇటలీ, స్పెయిన్ వంటి దేశాలు కూడా భారత్‌ను ఒక నమ్మకమైన రక్షణ, ఆర్థిక భాగస్వామిగా గుర్తించి పోటీ పడి ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయి. ముఖ్యంగా రక్షణ రంగంలో రష్యాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని భారత్ భావిస్తున్న తరుణంలో, ఐరోపా దేశాలు తమ అత్యాధునిక సాంకేతికతను భారత్‌కు అందించడానికి ముందుకు రావడం మన దేశానికి వ్యూహాత్మక బలాన్ని ఇస్తోంది. ఈ దేశాలన్నీ చైనా ప్రాబల్యాన్ని అడ్డుకోవడానికి ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ ఒక బలమైన శక్తిగా ఉండాలని కోరుకుంటున్నాయి.

జర్మనీ వంటి దేశాలు గతంలో రక్షణ పరికరాల ఎగుమతులపై కఠినంగా ఉండేవి, కానీ ఇప్పుడు మన దేశంతో కలిసి అత్యాధునిక జలాంతర్గాములను నిర్మించడానికి సిద్ధమయ్యాయి. బ్రిటన్ కూడా జెట్ ఇంజిన్ సాంకేతికతలో భారత్‌తో భాగస్వామ్యం కోరుకుంటోంది, ఇది మన స్వదేశీ యుద్ధ విమానాల తయారీకి ఎంతో కీలకం. స్పెయిన్ దేశానికి చెందిన ఎయిర్ బస్ సంస్థతో కలిసి గుజరాత్‌లో రవాణా విమానాలను తయారు చేయడం ద్వారా భారత్ ఐరోపా రక్షణ సరఫరా గొలుసులో ఒక ప్రధాన కేంద్రంగా మారుతోంది. ఈ ఒప్పందాల వల్ల కేవలం ఆయుధాలు రావడమే కాకుండా, వేల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు, ప్రపంచ స్థాయి పరిశోధనలు మన దేశంలోనే సాధ్యమవుతున్నాయి.

కేవలం రక్షణ రంగమే కాకుండా, ఐరోపా దేశాల సహకారం వల్ల భారత్‌కు ఇతర రంగాలలో కూడా అపారమైన ప్రయోజనాలు కలుగుతున్నాయి. నార్వే, డెన్మార్క్ వంటి నార్డిక్ దేశాలు గ్రీన్ ఎనర్జీ, విండ్ పవర్, సముద్రపు వనరుల వినియోగంలో మనకు సాంకేతిక సాయం అందిస్తున్నాయి. ఐరోపా సమాజం భారత్‌తో ముక్తా వ్యాపార ఒప్పందం కుదుర్చుకోవడానికి చర్చలు జరుపుతోంది, ఇది పూర్తయితే భారతీయ వస్తువులకు ఐరోపా మార్కెట్లలో భారీ డిమాండ్ పెరుగుతుంది. సెమీకండక్టర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి భవిష్యత్తు సాంకేతికతలలో ఐరోపా నైపుణ్యం భారత్‌ను డిజిటల్ సూపర్ పవర్‌గా మార్చడంలో సహాయపడుతుంది.

అమెరికా కొన్నిసార్లు ఆంక్షలు లేదా కఠిన నిబంధనలతో ఇబ్బంది పెడుతున్న సమయంలో, ఐరోపా దేశాలు భారత్‌కు సమాన హోదా కలిగిన భాగస్వామిగా గౌరవం ఇస్తున్నాయి. ఈ దేశాల నుండి అందుతున్న పెట్టుబడులు, సాంకేతికత వల్ల భారత్ తన సరిహద్దులను మరింత సురక్షితం చేసుకోవడమే కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మూడవ అతిపెద్ద శక్తిగా ఎదగడానికి మార్గం సుగమం అవుతోంది. భారత్, ఐరోపా మధ్య పెరుగుతున్న ఈ స్నేహం రాబోయే దశాబ్దాలలో ప్రపంచ రాజకీయ గమనాన్ని మార్చబోతోంది.

# మోడీ-ట్రంప్ మధ్య ఇజ్రాయిల్ దౌత్యం ?

■ 25 నుంచి ప్రధాని మోడీ ఇజ్రెయిల్ పర్యటన ■ ప్రపంచ రాజకీయ యవనికపై ఒక కీలక మలుపు ఖాయం ■ మేక్ ఇన్ ఇండియా -మేక్ విత్ ఇజ్రాయెల్ నినాదాలతో కొత్త పుంతలు ■ రక్షణ, సాంకేతిక , వ్యవసాయ రంగాలలో ఇజ్రాయెల్ అద్భుతమైన ప్రగతి ■ దానిని అనుపసరిస్తే భారతీయ రైతుల జీవితాల్లో మార్పు లు షురూ

**తేజస్విని**
**హైదరాబాద్**

భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫిబ్రవరి 25, 26 తేదీలలో ఇజ్రాయెల్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక సంబంధాలను మరింత బలోపేతం చేయడమే కాకుండా, ప్రపంచ రాజకీయ యవనికపై ఒక కీలక మలుపుగా మారనుంది. 2017లో మోదీ మొదటిసారి ఇజ్రాయెల్‌ను సందర్శించినప్పుడు ఏర్పడిన స్నేహం, ఇప్పుడు మేక్ ఇన్ ఇండియా మరియు మేక్ విత్ ఇజ్రాయెల్ అనే నినాదాలతో కొత్త పుంతలు తొక్కుతోంది. ఈ పర్యటనలో ఆయన ఇజ్రాయెల్ పార్లమెంటు (నెస్సెట్) ను ఉద్దేశించి ప్రసంగించనున్నారు, ఇది ఇరు దేశాల మధ్య ఉన్న అచంచలమైన నమ్మకానికి నిదర్శనం.

భారత్, అమెరికా, ఇజ్రాయెల్ దేశాల మధ్య సంబంధాలను అనుసంధానించడంలో ఈ పర్యటన కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా మధ్యప్రాచ్యంలో శాంతిని నెలకొల్పడానికి మరియు చైనా ప్రాబల్యాన్ని తగ్గించడానికి భారత్, ఇజ్రాయెల్ ద్వయం అమెరికాకు బలమైన భాగస్వాములుగా నిలుస్తున్నాయి. రక్షణ, సాంకేతిక మరియు వ్యవసాయ రంగాలలో ఇజ్రాయెల్ సాధించిన అద్భుతమైన ప్రగతిని భారతీయ అవసరాలకు అనుగుణంగా మార్చుకోవడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశం.

**భారత్-ఇజ్రాయెల్: ద్వైపాక్షిక - దౌత్య సంబంధాలు**

భారత్, అమెరికా మధ్య సంబంధాలను మెరుగుపరచడంలో ఇజ్రాయెల్ ఒక దౌత్య వారధిగా పనిచేస్తోంది. ఐ2యు2 (భారత్, ఇజ్రాయెల్, యునైటెడ్ స్టేట్స్, యూఏఈ) కూటమి ద్వారా పశ్చిమ ఆసియాలో కొత్త ఆర్థిక కారిడార్‌ను నిర్మించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ పర్యటన ద్వారా అగ్రరాజ్యం అమెరి కాతో భారత్ జరిపే చర్చల్లో ఇజ్రాయెల్ మద్దతు మరింత లభించనుంది.

**రక్షణ రంగం :** ఇజ్రాయెల్ భారత్‌కు అత్యంత నమ్మకమైన రక్షణ భాగస్వామి. కేవలం ఆయుధాలను అమ్మడమే కాకుండా, అత్యాధునిక సాంకేతికతను భారత్‌తో పంచుకోవడానికి ఇజ్రాయెల్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది.

**డ్రోన్ సాంకేతికత:** సరిహద్దు రక్షణలో కీలకమైన హెరాన్ డ్రోన్లు, ఇతర నిఘా పరికరాల తయారీలో భారత్‌కు ఇజ్రాయెల్ సహకరిస్తోంది.

**క్షిపణి వ్యవస్థలు**: బరాక్-8 వంటి క్షిపణి రక్షణ వ్యవస్థలు ఇరు దేశాల ఉమ్మడి కృషికి ఫలితం.

**మేక్ ఇన్ ఇండియా:** ఆయుధాల తయారీని భారత్‌లోనే చేపట్టేలా కొత్త ఒప్పందాలు ఈ పర్యటనలో కుదిరే అవకాశం ఉంది.

**వ్యవసాయ రంగం :** తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి సాధించడంలో ఇజ్రాయెల్ ప్రపంచానికే ఆదర్శం. ఈ పర్యటనతో భారతీయ రైతుల జీవితాల్లో మార్పు రానుంది.

**మైక్రో ఇరిగేషన్:** డ్రిప్ ఇరిగేషన్ (బిందు సేద్యం) ద్వారా నీటి వృథాను అరికట్టడంలో ఇజ్రాయెల్ సాంకేతికత భారత్‌కు వరం.

**సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్:** ఇప్పటికే భారత్‌లో 43 కి పైగా ఇండో-ఇజ్రాయెల్ వ్యవసాయ కేంద్రాలు ఉన్నాయి. వీటిని మరింత విస్తరించి, ఉద్యానవన పంటలలో విప్లవం తీసుకురానున్నారు.

**బ్లూ ఎకానమీ:** సముద్ర ఆహారం, చేపల పెంపకంలో అధునాతన పద్ధతులపై ఇరు దేశాలు మంత్రుల స్థాయి ఒప్పందాలను ఇప్పటికే కుదుర్చుకున్నాయి.

**సాంకేతికత - నీటి నిర్వహణ :**

ఇజ్రాయెల్ ఒక స్టార్టప్ నేషన్. సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాలలో ఇజ్రాయెల్ సహకారం భారతీయ ఐటీ రంగానికి ఊతాన్నిస్తుంది.

**సైబర్ సెక్యూరిటీ:** డిజిటల్ దాడుల నుండి భారత బ్యాంకింగ్, రక్షణ వ్యవస్థలను కాపాడుకోవడానికి ఇజ్రాయెల్ సలహాలు కీలకమవుతాయి.

నీటి శుద్ధి: సముద్రపు నీటిని తాగునీరుగా మార్చే డీశాలినేషన్ ప్రక్రియలో ఇజ్రాయెల్ నైపుణ్యం భారత్‌లోని నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలకు ఎంతో ఉపయోగపడుతుంది.

స్పేస్ టెక్నాలజీ (అంతరిక్ష రంగం): ఇస్రో , ఇజ్రాయెల్ స్పేస్ ఏజెన్సీ మధ్య ఉపగ్రహ ప్రయోగాలలో లోతైన సహకారం ఉంది. ముఖ్యంగా నిఘా ఉపగ్రహాలు (రీసాట్ -2 వంటివి) ఇజ్రాయెల్ సహకారంతోనే రూపొందాయి, ఇవి సరిహద్దుల్లో ఉగ్రవాదుల కదలికలను కనిపెట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

**సెమీకండక్టర్లు మరియు చిప్ తయారీ:** 2026 నాటికి భారత్ తన స్వంత సెమీకండక్టర్ హబ్‌గా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇజ్రాయెల్ కంపెనీలు తమ చిప్ డిజైన్ నైపుణ్యాన్ని భారత్‌కు అందించడం ద్వారా డిజిటల్ ఇండియాకు ప్రాణం పోస్తున్నాయి.

**సైబర్ సెక్యూరిటీ:** నేటి కాలంలో యుద్ధం కేవలం సరిహద్దుల్లోనే కాదు, ఇంటర్నెట్‌లో కూడా జరుగుతోంది. భారత బ్యాంకింగ్ వ్యవస్థలు, విద్యుత్ గ్రిడ్‌లపై జరిగే సైబర్ దాడులను తిప్పికొట్టడంలో ఇజ్రాయెల్ అందించే శిక్షణ, సాఫ్ట్‌వేర్ భారత్‌కు కొండంత అండ.

**నాలెడ్జ్ కారిడార్స్:** ఐఐటీ , ఐఐఎస్సీ వంటి భారతీయ సంస్థలు ఇజ్రాయెల్ విశ్వవిద్యాలయాలతో కలిసి పరిశోధనలు చేస్తున్నాయి. ఇది భారతీయ యువతకు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తోంది.

**ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరోప్ ఎకనామిక్ కారిడార్ బీ** ఈ పర్యటనలో అత్యంత కీలకమైన అంశం ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరోప్ ఎకనామిక్ కారిడార్ . అమెరికా మద్దతుతో రూపొందుతున్న ఈ ప్రాజెక్టులో ఇజ్రా యెల్ ఒక ప్రధాన కేంద్రం.

**హైఫా పోర్ట్ :** అదానీ గ్రూప్ ఇజ్రాయెల్‌లోని హైఫా ఓడరేవును దక్కించుకోవడం వల్ల భారత్‌కు ఐరోపా మార్కెట్లకు నేరుగా ప్రవేశం లభిస్తుంది. ఇది చైనా యొక్క బెల్ట్ అండ్ రోడ్ కు గట్టి పోటీనిస్తుంది.





**ఒప్పందాల ప్రభావం:** ఇజ్రాయెల్ మరియు అరబ్ దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడటం వల్ల, భారత్ ఈ రెండు వైపులా తన వ్యాపారాన్ని విస్తరించు కునే అవకాశం లభించింది. దీనికి అమెరికా దౌత్యపరమైన అండగా నిలుస్తోంది.

**ఎనర్జీ సెక్యూరిటీ - క్లీన్ టెక్ :** శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి ఇజ్రాయెల్ సాంకేతికత భారత్‌కు దిక్సూచిగా మారుతోంది.

**గ్రీన్ హైడ్రోజన్:** భవిష్యత్తు ఇంధనమైన గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో ఇజ్రాయెల్ అద్భుతమైన పరిశోధనలు చేసింది. భారత ప్రభుత్వ నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ విజయవంతం కావడానికి ఇజ్రాయెల్ సంస్థలతో కీలక ఒప్పందాలు కుదరనున్నాయి.

**సోలార్ ఎనర్జీ:** ఇరు దేశాలు కలిసి ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా సౌర శక్తిని ప్రోత్సహిస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా నిధుల సహాయంతో భారత్‌లో తయారయ్యే సోలార్ ప్యానెల్స్‌కు ఇజ్రాయెల్ తన ఇంధన సామర్థ్య సాంకేతికతను జోడిస్తోంది.

**సైన్స్ - ఇన్నోవేషన్ :** భారతీయ స్టార్టప్ వ్యవస్థకు ఇజ్రాయెల్ యొక్క ఇన్నోవేషన్ కల్చర్ ఒక గొప్ప ప్రేరణ. అహ్మదాబాద్‌లోని ఐ-క్రియేట్ సంస్థ ఇజ్రాయెల్ స్టార్టప్ హబ్‌లతో కలిసి పని చేస్తోంది. దీనివల్ల భారతీయ యువతకు అంతర్జాతీయ మార్కెట్లలో పెట్టుబడులు, సాంకేతికత సులభంగా అందుతున్నాయి.

**క్వాంటం కంప్యూటింగ్:** భవిష్యత్తులో డేటా భద్రత కోసం అత్యంత కీలకమైన క్వాంటం కంప్యూటింగ్‌లో భారత్, ఇజ్రాయెల్ సంయుక్తంగా పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నాయి. దీనికి అమెరికా సాంకేతిక పర్యవేక్షణ కూడా తోడవుతోంది.

**వ్యూహాత్మక భద్రత - ఉగ్రవాద వ్యతిరేక పోరాటం:** ఉగ్రవాదంపై పోరాటంలో భారత్, అమెరికా, ఇజ్రాయెల్ దేశాల లక్ష్యం ఒక్కటే.

**ఇంటెలిజెన్స్ షేరింగ్:** రియల్ టైమ్‌ఇంటెలిజెన్స్ షేరింగ్‌ద్వారా సరిహద్దు దాటి వచ్చే ముప్పులను అరికట్టడంలో ఇజ్రాయెల్ భారత్‌కు సహాయం చేస్తోంది.

**నగర భద్రత :** భారతీయ నగరాలను స్మార్ట్ సిటీస్‌గా మార్చడంలో భాగంగా, ఇజ్రాయెల్ యొక్క నిఘా కెమెరాలు, సెన్సార్ టెక్నాలజీలను వినియోగిస్తున్నారు.

అమెరికా-భారత్ సంబంధాలకు ఇజ్రాయెల్ ఎలా వారధి?

భారత్ మరియు అమెరికా మధ్య సంబంధాలను మరింత దృఢం చేయడంలో ఇజ్రాయెల్ ముఖ్యపాత్ర పోషిస్తుంది. దీనికి ప్రధాన కారణాలు:

**ఐ2యు2 కూటమి :** భారత్, ఇజ్రాయెల్, అమెరికా, యూఏఈ కలిపి ఏర్పడిన ఈ కూటమిని పశ్చిమ ఆసియా క్వాడ్ అని పిలుస్తారు. ఈ దేశాలన్నీ కలిసి ఆహార భద్రత, స్వచ్ఛ ఇంధనంపై పెట్టుబడులు పెడుతున్నాయి. ఉదాహరణకు, గుజరాత్‌లో హైబ్రిడ్ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టును అమెరికా నిధులు, ఇజ్రాయెల్ సాంకేతికతతో భారత్ నిర్మిస్తోంది.

**టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ (సాంకేతిక బదిలీ) :** అమెరికా తన అత్యంత సున్నితమైన సాంకేతికతను నేరుగా అన్ని దేశాలకు ఇవ్వదు. కానీ ఇజ్రాయెల్ ఆ సాంకేతికతను అభివృద్ధి చేసి, దాన్ని భారత్‌తో పంచుకుంటుంది. తద్వారా భారత్‌కు అమెరికన్ స్థాయి టెక్నాలజీ సులభంగా అందుతోంది.

**ఇండో-పసిఫిక్ మరియు మిడిల్ ఈస్ట్ సమన్వయం :** అమెరికాకు ఇటు పసిఫిక్ సముద్రంలో భారత్, అటు మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్ అత్యంత సన్నిహిత మిత్రులు. చైనా ప్రాబల్యాన్ని తగ్గించడానికి ఈ మూడు దేశాల కలయిక అవసరమని అమెరికా భావిస్తోంది. ఇజ్రాయెల్‌తో భారత్ జరిపే ప్రతి చర్చ, పరోక్షంగా అమెరికాతో భారత్ జరిపే దౌత్యానికి బలాన్ని ఇస్తుంది.

**రక్షణ పరిశ్రమల అనుసంధానం :** చాలా రక్షణ ప్రాజెక్టులలో అమెరికా నిధులు, ఇజ్రాయెల్ డిజైన్, భారత్ యొక్క తయారీ శక్తి కలిసి పనిచేస్తున్నాయి. ఇది భారత్‌ను ప్రపంచ స్థాయి రక్షణ ఉత్పత్తి కేంద్రంగామార్చేందుకు అమెరి కాకు ఒక మార్గాన్ని సుగమం చేస్తోంది. భారత్, ఇజ్రాయెల్ దేశాల మధ్య సంబంధం కేవలం వ్యాపార ఒప్పందాలకే పరిమితం కాకుండా, గత కొన్ని దశాబ్దాలుగా ఒక భావోద్వేగ,



వ్యూహాత్మక అనుబంధంగా బలపడుతూ వచ్చింది. 1992లో పూర్తిస్థాయి దౌత్య సంబంధాలు ప్రారంభమైనప్పటి నుండి ఈ ముప్పై ఏళ్లలో ఇరు దేశాల స్నేహం వెనక్కి తిరిగి చూసుకోలేదు. ముఖ్యం గా 1999 కార్గిల్ యుద్ధ సమయంలో భారత్ కష్టకాలంలో ఉన్నప్పుడు, ఇజ్రా యెల్ నిజమైన మిత్రుడిగా నిలిచి అత్యవసర ఆయుధాలు, లేజర్ గైడెడ్ బాం బులు, కీలకమైన నిఘా సమాచారాన్ని అందించి భారత విజయంలో కీలక పాత్ర పోషించింది. ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన పొరుగు దేశాల మధ్య ఉంటూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటున్న దేశాలుగా, భారత్, ఇజ్రా యెల్ ఒకరి భద్రతా సవాళ్లను మరొకరు లోతుగా అర్థం చేసుకోగలవు. 2014 తర్వాత ప్రధాని మోదీ నాయకత్వంలో ఈ బంధం ఒక కొత్త శిఖరానికి చేరింది, ఇజ్రాయెల్‌ను సందర్శించిన మొదటి భారత ప్రధానిగా ఆయన చరిత్ర సృష్టిం చారు. ప్రధాని మోదీ,బెంజమిన్ నెతన్యాహు మధ్య ఉన్న వ్యక్తిగత సాన్ని హిత్యం దౌత్యపరమైన చర్చలను మరింత వేగవంతం చేసి, వ్యూహాత్మక భాగ స్వామ్యాన్ని వ్యూహాత్మక స్నేహంగా మార్చింది. కేవలం రాజకీయాలకే పరిమి తం కాకుం డా, ఏటా వేల సంఖ్యలో ఇజ్రాయెల్ యువత భారత్‌కు పర్యాటకులు గా రావడం, ఇజ్రాయెల్‌లో సుమారు 85,000 మంది భారతీయ సంతతి వారు నివసిస్తుండటం వల్ల ఇరు దేశాల ప్రజల మధ్య సాంస్కృతిక వారధి ఏర్పడింది. అంతర్జాతీయ వేదికలపై అమెరికా మద్దతుతో ఈ రెండు దేశాలు ఒకరికొకరు అండగా నిలుస్తున్నాయి. అమెరికాలోని శక్తివంతమైన ఇజ్రాయెల్ లాబీ భారత్‌కు అనుకూలమైన నిర్ణయాలు తీసుకోవడంలో కీలక పాత్ర పోషిస్తోంది, అమెరికా కాంగ్రెస్‌లో భారత్‌కు మద్దతు లభించడంలో ఇజ్రాయెల్ దౌత్యవేత్తల సహకారం కూడా ఉంటుంది. ఉగ్రవాదంపై పోరాటంలో ఈ మూడు దేశాల లక్ష్యం ఒక్కటే కావడం వల్ల, రియల్ టైమ్ ఇంటెలిజెన్స్ షేరింగ్ ద్వారా సరిహద్దు దాటి వచ్చే ముప్పులను అరికట్టడంలో ఇజ్రాయెల్ భారత్‌కు నిరంతరం సహాయం చేస్తోంది. కోవిడ్-19 వంటి విపత్తు సమయాల్లో కూడా మందులు, వ్యాక్సిన్ పరిశోధనల్లో అద్భుతమైన సమన్వయాన్ని ప్రదర్శించి ఈ స్నేహం కేవలం లాభనష్టాల బేరం కాదని, ఒకే రకమైన విలువలు కలిగిన రెండు పురాతన నాగరికతల మధ్య ఏర్పడిన ఆధునిక బంధమని నిరూపించాయి. ప్రధాని మోదీ రాబోయే ఇజ్రాయెల్ పర్యటన కేవలం రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలకు మాత్రమే పరిమితం కాకుండా, మారుతున్న ప్రపంచ రాజకీయ క్రమంలో భారత్‌ను ఒక శక్తివంతమైన కేంద్రంగా నిలబెట్టబోతోంది. ఇజ్రాయెల్ యొక్క అజేయమైన సాంకేతికత, అమెరికా యొక్క వ్యూహాత్మక మద్దతు, భారత్ యొక్క అపారమైన మానవ వనరులు కలిసి నిర్మిస్తున్న ఈ ముక్కోణపు బంధం ఆసియా ఖండంలో కొత్త ఆర్థిక విప్లవానికి నాంది పలకనుంది. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి, వ్యవసాయంలో ఆధునికత, సైబర్ భద్రతలో పటిష్టత సాధించడం ద్వారా భారత్ తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడంలో ఈ స్నేహం ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది. భవిష్యత్తులో ఈ వ్యూహాత్మక త్రిభుజం కేవలం ప్రాంతీయ స్థిరత్వానికే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో, ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో ఒక నిర్ణయాత్మక శక్తిగా అవతరించబోతోంది.

# ఈ ఓటమి భారమెవ్వరిది...?

■ గులాబీ పార్టీలో అయోమయ పరిస్థితులు ■ క్షేత్రస్థాయిలో కార్యకర్తల బలం చెక్కు చెదరకపోయినా ప్రజల్ని ఆకట్టుకోలేని వ్యవహారం ■ గెలుపు క్రెడిట్ తీసుకొనే నాయకత్వం ఓటమి అంగీకరించదెందుకు? ■ మనకు 17 వచ్చినా కమలం పార్టీకి ఒక్కటీ రాలేదనటం దేనికి సంకేతం ■ తమ వైఫల్యాలను ప్రక్కపార్టీలకు అంటగట్టే ప్రయత్నం



**సయ్యద్ నిసార్ అహ్మద్**
**780 101 9343**

గెలుపు క్రెడిట్ తీసుకొనే నాయకత్వం ఓటమి బాధ్యతను కూడా తీసుకోవాలి. తాజాగా మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోరా ఓటమి పొందింది. ఈ ఓటమికి బాధ్యులెవ్వరూ అన్నది ఇపుడు రాజకీయ వర్గాల్లోనూ ఆ పార్టీలోనూ అంతర్గతంగా సాగుతున్న చర్చ. పదేళ్ల అప్రతిహత విజయం. తిరుగులేని అధికారం. తెలంగాణ అంటేనే గులాబీ జెండా అన్న రేంజ్ నుంచి, ఇప్పుడు ఉనికి కోసం పోరాడాల్సిన పరిస్థితి. ఉద్యమ బాట నుంచి అధికారం వైపు ఆ తరువాత జాతీయ రాజకీయాల కలల వరకు సాగిన గులాబీ ప్రయాణం ఒక్కసారిగా పాతాళానికి ఎందుకు పడిపోవటానికి కారణం ఎవరు...? ఈ పతనానికి బాధ్యులెవరు, కేసీఆర్ వ్యూహం తప్పిందా, కేటీఆర్ అతి విశ్వాసం కొంపముంచిందా లేక హరీష్ రావును పక్కన పెట్టడం శాపమైందా, గులాబీ పార్టీలో త్రిమూర్తుల వైఫల్యమే ఇప్పుడు పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఓటరు నాడిని పసిగట్టడంలో వరుసగా విఫలమవుతున్న గులాబీ దళం భవిష్యత్తుపై కార్యకర్తల్లో ఆందోళన కనిపిస్తోందని విశ్లేషిస్తున్నారు. తెలంగాణ ఇంటి పార్టీగా గుర్తింపు పొందిన బీఆర్ఎస్, సొంత గడ్డపైనే ఎందుకు పరాజయం పాలవుతోంది అన్నదే ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి సహజంగా గెలుపు అవకాశాలు ఉన్నప్పటికీ ఓట్ల శాతంలో భారీ వ్యత్యాసం గులాబీ పార్టీ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోందని అంటున్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తల బలం చెక్కు చెదరకపోయినా, పార్టీకి దూరమైన వర్గాలను తిరిగి ఆకట్టుకోవడంలో బీఆర్ఎస్ అధిష్టానంలో వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. తెలంగాణ అంటే కేసీఆర్ అన్నట్లు నినదించిన గులాబీ దళం మున్సిపల్ ఎన్నికల్లో ఓటమిని తేలిగ్గా తీసుకునే ప్రయత్నాలు చేయడమే ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత తాము 30కి పైగా స్థానాలు గెలుచుకుంటామని ఆశిస్తే, 17 వచ్చాయని, బీజేపీకి అసలు ఒక్కస్థానం కూడా దక్కలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఆయన ఇలా మాట్లాడటం చూసిన వారు మున్సిపల్ ఎన్నికల్లో అపజయాన్ని అంగీకరించేందుకు బీఆర్ఎస్ సిద్ధంగా లేదన్నది స్పష్టమవుతోంది. మొత్తం పోటీ చేసిన స్థానాలు కాకుండా, ఆశించిన స్థానాల్లో సగం గెలుచుకోవడం గొప్పగా బీఆర్ఎస్ భావిస్తోందా...?

వాస్తవానికి మున్సిపల్ ఎన్నికలే కాదు. 2023 ఎన్నికల్లో అధికారం కోల్పోయిన నుంచి నేటి వరకు ఏ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ తన ప్రభావం చూపలేకపోతోంది. దీనికి ప్రధాన కారణం ప్రతిపక్షంగా బీఆర్ఎస్ సరైన రీతిలో పనిచేయకపోవడమేనన్న విమర్శలున్నాయి. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్న భావనపైనే బీఆర్ఎస్ పార్టీ ఉండిపోవడం కూడా ఓ కారణం. ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యవహారశైలి కూడా పార్టీని దెబ్బతీస్తోందన్న వాదన వినిపిస్తోంది. ఎన్నికల అనంతరం ఫాం హౌసుకు వెళ్లిపోయిన కేసీఆర్ ఇప్పటికీ అక్కడి నుంచి బయటకు వచ్చే ప్రయత్నాలు చేయడం లేదు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలను దిశానిర్దేశం చేయాల్సిన కేసీఆర్ తన బాధ్యతలను పూర్తిగా కేటీఆర్, హరీశ్ రావుకు వదిలేశారు. దీనినే అస్త్రంగా మలుచుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు కేసీఆర్ ను దూరం చేయడంలో సక్సెస్ అయ్యారని చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. తెలంగాణ జాతిపితగా కేసీఆర్ ను బీఆర్ఎస్ అభివర్ణిస్తే, సీఎం రేవంత్ రెడ్డి బహిరంగంగా జాతిపిత వ్యాఖ్యలపై విరుచుకుపడ్డారు. దీనివల్ల కేసీఆర్ ను చులకన చేసే అస్త్రాలు బీఆర్ఎస్ స్వయంగా అందించిందనే వాదన కూడా ఉంది. సీఎం రేవంత్ రెడ్డి తనను లక్ష్యంగా చేసుకుని పనిచేస్తున్నా, కేసీఆర్ మౌనంగా ఉండటం, తానొస్తే చీరేస్తానంటూ హెచ్చరించి ఆ వెంటనే ఫాం హౌసుకే పరిమితమవ్వడం కూడా బీఆర్ఎస్ శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఇలా తండ్రికొడుకులు సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలను తిప్పికొట్టడంలో విఫలమవుతున్నారనే విమర్శ సొంతపార్టీలోనే వినిపిస్తోంది. అదేసమయంలో సొంత ఇంటిని చక్కబెట్టుకోవడం లో కూడా బీఆర్ఎస్ తడబాటు ప్రదర్శించడం కూడా ఆ పార్టీకి మైనస్ గా మారుతోంది. ప్రధానంగా కేటీఆర్ ను లక్ష్యంగా చేసుకుని కేసీఆర్ కూతురు కవిత చేస్తున్న వ్యాఖ్యలు సైతం పార్టీలో కలకలం రేపుతున్నాయి. దీనివల్ల క్షేత్రస్థాయిలో ప్రజలు కూడా కేసీఆర్ ఇంటి సమస్యను చక్కదిద్దుకోలేని పరిస్థితిలో ఉన్నారని, ఇక తమ సంగతి ఏం చూస్తారన్న భావనకు వచ్చేసినట్లు మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నేతల పనితీరుతో తేలిపోయింది. ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్న వర్గాలు కేసీఆర్ గైర్హాజరీ వల్ల బీజేపీ వైపు మొగ్గు చూపడం కూడా బీఆర్ఎస్ కు నష్టం చేకూర్చుతోంది. కేసీఆర్ స్థానంలో కేటీఆర్ ను ఊహించుకునేందుకు ప్రజలు ఇంకా సిద్ధపడటం లేదని, కేటీఆర్ సైతం అందరి ఆమోదం పొందడంలో తడబడుతున్నారని వాదన వినిపిస్తోంది. ఇదే సమయంలో హరీశ్ రావు సేవలకు పరిమితులు విధించడం వల్ల కూడా బీఆర్ఎస్ కు నష్టం చేస్తుందన్న బీఆర్ఎస్ లో బలపడుతోంది. తాజా ఎన్నికల్లో హరీశ్ రావు నాయకత్వంలో బీఆర్ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లాలో చెప్పుకోదగిన ఫలితాలు సాధించింది, కానీ ఆయనను ఇతర ప్రాంతాల్లో తిప్పే విషయంలో అధిష్టానం సరైన నిర్ణయం తీసుకోలేకపోతోందన్న విమర్శ బహిరంగంగానే వినిపిస్తోంది. మొత్తానికి బీఆర్ఎస్ అధిష్టానం ఆలోచనలో మార్పు వస్తే కానీ ఎన్నికల్లో ఫలితాలు మారే పరిస్థితి కనిపించడం లేదని ఆ పార్టీ శ్రేణులు అంతర్మథనం చెందుతున్నాయి.

## కృత్రిమ బురద

కృత్రిమ మేధ ని ఉపయోగించి తయారుచేసిన వీడియో,ఫోటో లేదా కంటెంట్ పై స్పష్టంగా లేబిల్ ఉంచాలని సామాజిక మాధ్యమాలను ఆదేశిస్తూ కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనల్ని ఈనెల నుండి అమలుపరచబోతుంది.ఆ మేరకు ఐటీ చట్టాన్ని సవరిస్తోంది. ఇది మంచి నిర్ణయం.కృత్రిమ మేధ అందుబాటు లోకి వచ్చింది లగాయతు సామాజిక మాధ్యమాల నిండా ఏ ఐ జెనెరేటెడ్ కంటెంట్ వెల్లువెత్తుతుంది. ఏది వాస్తవమో,ఏది నకిలీయో తెలుసుకోవడం ఆలోచనాపరులకు కూడా కష్టమైపోతుంది.ప్రముఖులు మాట్లాడినట్టు చూపించే వీడియోలద్వారా మరింత నకిలీ సమాచారం చలామణి అయిపోతోంది. వివాదాస్పద,రాజకీయ పక్షపాత సందేశాలు నేతల నోటినుండి వచ్చినట్టు చూపించడం,అవి వైరల్ అవుతూ సామాజిక గందరగోళానికి దారితియ్యడం రొటీన్ వ్యవహారమైపోయింది. ఇది ఒక ఎత్తు కాగా ఆర్థిక మోసాలకు, అమా యకుల్ని వంచించడానికి కూడా పెద్ద ఎత్తున ఈ కృత్రిమ మేధ అసాంఘిక శక్తులకు ఉపయోగపడడం, మామూలైంది.కనీసం ఏ ఐ ఆధారిత దృశ్య సందేశాలపై లేబుల్ బాగా కన బడినట్టు తగిలిస్తే కనీసం ఇది నిజం కాదు అన్న స్పృహ వీక్షకులకు తడు తుంది. ఇకవిషయానికి వస్తే చట్ట వ్యతిరేక,హానికర సందేశాల్ని సామాజిక మాధ్యమాలు వెనువెంటనే తొలగించే విషయమై ఉన్నాయి. ఏదైనా కోర్టుగానీ,అధికారిక సంస్థ గానీ ఫలానా సందేశం హానికరం గావున తొలగిం చాలి అనిసామాజిక మాధ్యమం దృష్టికి తెస్తే మూడు గంటల్లో ఆ ఆదే శాన్ని అమలు చెయ్యాలి అంతర్జాల యుగంలో ఒక వార్త ప్రయాణించే స్పీడ్,పరిధి చాలా ఎక్కువ. క్షణాల్లో ఖండాంతరాలు దాటిపోతుంది. అలా చూసినప్పుడు ఈ నిబంధన సమం జసం.కానీ హానికరం, చట్టవ్యతిరేకం అన్నవాటిని స్పష్టంగా నిర్వచించా లి.పారదర్శకంగా వ్యవహ రించాలి. లేదంటే ప్రభుత్వానికి నచ్చనివి,అసౌకర్యం కలిగించేవి అన్నీ ఈ లిస్టులో చేరే ప్రమాదం ఉంటుంది.రాజకీయ వ్యతిరేకుల అభిప్రాయాలు సెన్సార్ కి గురవుతాయి.అలా అధికార దుర్వినియోగం కాకుండా ఒక స్వతంత్ర పర్యవేక్షక సంస్థ వుంటే మంచిది. కృత్రిమ మేధ సాయంతో వెల్లువెత్తుతున్న కృత్రిమ బురదని కడిగి పారేసే లేదా నియంత్రించే వ్యవస్థ సామాజిక ఆరోగ్యానికి ఎంతో అవసరం.

**డా. డి.వి.జి.శంకరరావు,మాజీ ఎంపీ,**
**9440836931.**

# బిజినెస్

## లార్సెన్ & టూబ్రో -నభా పవర్ విక్రయ నిర్ణయం

టోరెంట్ పవర్ లిమిటెడ్ కు నభా పవర్ లిమిటెడ్‌ను విక్రయించేందుకు ఎల్ అండ్ టీ తన అనుబంధ సంస్థ ద్వారా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ నిర్ణయం సంస్థ అభివృద్ధి ప్రాజెక్టుల నుంచి నిష్క్రమిస్తూ ప్రధాన వ్యాపారాలపై దృష్టి కేంద్రీకరించాలన్న వ్యూహానికి అనుగుణంగా తీసుకున్న విలువ ఆధారిత చర్యగా నిలుస్తోంది. పంజాబ్‌లో ఉన్న 1400 మెగావాట్ సామర్థ్యంతో పనిచేస్తున్న ఈ విద్యుత్ కేంద్రం దీర్ఘకాలిక కొనుగోలు ఒప్పందం మరియు స్థిరమైన పనితీరు కారణంగా కొనుగోలు సంస్థకు ఆదాయ వృద్ధి, కార్యకలాపాల విస్తరణ మరియు పోర్ట్‌ఫోలియో బలోపేతానికి దోహదపడనుంది.

## బాలు ఫోర్జ్ బలమైన త్రైమాసిక వృద్ధి ఫలితాలు

ప్రిసిషన్ తయారీ రంగంలోని ప్రముఖ సంస్థ బాలు ఫోర్జ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు మూడో త్రైమాసికంలో ఆదాయం, కార్యకలాప లాభం మరియు పన్ను తర్వాత లాభంలో గణనీయమైన వృద్ధిని నమోదు చేసింది. స్థిరమైన డిమాండ్ మరియు సమర్థవంతమైన వ్యయ నిర్వహణ కారణంగా సంస్థ కార్యకలాపాల నుంచి వచ్చిన ఆదాయం గణనీయంగా పెరిగింది. ఆధునిక యంత్రాంగ సదుపాయాల ప్రారంభం ద్వారా క్లిష్ట భాగాల తయారీ సామర్థ్యం విస్తరించబడింది. అలాగే ప్రత్యేక రక్షణ ఉత్పత్తి శ్రేణి ప్రారంభం సంస్థకు వ్యూహాత్మక ప్రాధాన్యతను తీసుకువచ్చింది. అంతర్జాతీయ స్థాయి సరఫరా వ్యవస్థలో చోటు దక్కడం ద్వారా ప్రపంచ రక్షణ మార్కెట్లలో ప్రవేశానికి మార్గం సుగమమైంది. ఈ అభివృద్ధులు సంస్థకు దీర్ఘకాలిక వృద్ధి అవకాశాలను మరింత బలపరుస్తున్నాయి.

## టీసీఎస్ -ఏఐ మౌలిక వసతుల విస్తరణ భాగస్వామ్యం

భారతదేశంలో కృత్రిమ మేధస్సు సామర్థ్యాలను బలోపేతం చేయడానికి ఎఎమ్‌డి తో కలిసి టీసీఎస్ అత్యాధునిక స్థాయి గల ఏఐ మౌలిక వసతుల రూపకల్పనకు ముందుకొచ్చింది. ఈ భాగస్వామ్యంతో దేశీయ అవసరాలకు అనుగుణంగా భారీ స్థాయి గణన వనరులను అందించే విధంగా ఆధునిక డేటా కేంద్ర నిర్మాణం అభివృద్ధి చేయబడుతుంది. ఈ వ్యవస్థ ద్వారా సంస్థలు వేగవంతమైన అమలు, మెరుగైన సామర్థ్యం మరియు దీర్ఘకాలిక సాంకేతిక స్థిరత్వాన్ని పొందగలవు. భవిష్యత్తులో విస్తృత స్థాయిలో కృత్రిమ మేధస్సు వినియోగానికి అవసరమైన మౌలిక బలం ఏర్పడటానికి ఈ సహకారం దోహదపడనుంది.

## ఏఎం గ్రూప్ గిగావాట్ మేధస్సు కేంద్రం ప్రారంభం



ఉత్తర్‌ప్రదేశ్‌లో భారీ స్థాయి కృత్రిమ మేధస్సు గణన కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి ఏఎం గ్రూప్ ముందడుగు వేసింది. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఏర్పడుతున్న ఈ ప్రాజెక్టు దశల వారీగా విస్తరిస్తూ వచ్చే సంవత్సరాల్లో విశాల గణన సామర్థ్యాన్ని అందించనుంది. పునరుత్పాదక విద్యుత్ ఆధారంగా నడిచే ఈ సమగ్ర వ్యవస్థలో గణన చిప్పులు, సాఫ్ట్‌వేర్ మరియు వినియోగ సేవలు ఒకే వేదికపై సమన్వయంగా పనిచేస్తాయి. తక్కువ ఖర్చుతో అధిక సామర్థ్యం కలిగిన మేధస్సు సేవలను దేశీయంగానే కాక ప్రపంచవ్యాప్తంగా అందించే లక్ష్యంతో ఈ ప్రణాళిక రూపొందించబడింది. ఈ ప్రాజెక్టు ద్వారా భారీ పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు నైపుణ్యంతో కూడిన ఉపాధి అవకాశాలు పెరగనున్నాయని అంచనా వేస్తున్నారు.

## ఎక్స్‌ఈడీ సంస్థ తొలి అంతర్జాతీయ ప్రజా వాటాల విక్రయం

గుజరాత్ అంతర్జాతీయ ఆర్థిక సేవా కేంద్రంలో తొలి సారిగా ప్రజా వాటాల విక్రయానికి సిద్ధమవుతున్న ఎక్స్‌ఈడీ సంస్థ తన ప్రతిపాద పత్రాన్ని సంబంధిత అధికారులకు సమర్పించింది. ఉన్నత స్థాయి వృత్తి విద్యా కార్యక్రమాలను అందిస్తున్న ఈ సంస్థ ప్రపంచవ్యాప్తంగా విస్తరణ కోసం నిధులను సమీకరించాలనే లక్ష్యంతో ముందుకు వస్తోంది. విదేశీ పెట్టుబడిదారులకు అనుకూలంగా విదేశీ ద్రవ్యములో నిర్వహించబడే ఈ వాటాల విక్రయం ద్వారా భారత ఆర్థిక వ్యవస్థకు అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే కొత్త మార్గం ఏర్పడనుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈ ప్రయత్నం భారతదేశంలోని అంతర్జాతీయ ఆర్థిక వేదిక ప్రాధాన్యతను మరింత బలపరచనుంది.

## ఎన్‌పిసిఐ ఫిమి చెల్లింపులకు కృత్రిమ మేధస్సు

భారత చెల్లింపు వ్యవస్థ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ప్రత్యేక భాషా నమూనా 'ఫిమి'ను ఎన్‌పిసిఐ ప్రకటించింది. ఇది ప్రస్తుతం యూపీఐ సహాయక వ్యవస్థకు శక్తినిస్తూ వినియోగదారుల చెల్లింపు సందేహాలు, ఫిర్యాదుల పరిష్కారం మరియు అనుమతి నిర్వహణలో సహాయపడుతోంది. భారత ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా రూపొందించిన ఈ నమూనా అనేక భాషల్లో పనిచేసే సామర్థ్యంతో నమ్మకమైన సేవలను అందించేందుకు రూపుదిద్దుకుంది. పెద్ద మొత్తంలో జరిగే లావాదేవీలలో ఖచ్చితత్వం, స్థిరత్వం మరియు భద్రతను పెంచడమే దీని ముఖ్య లక్ష్యం.

## గౌడియం ఐవిఎఫ్ ఐపిఒ ప్రారంభం

గౌడియం ఐవిఎఫ్ మరియు మహిళా ఆరోగ్య సంస్థ ఈక్విటీ షేర్ల ప్రజా ప్రతిపాదన ఫిబ్రవరి 20, 2026 నుండి ప్రారంభమై ఫిబ్రవరి 24, 2026 వరకు కొనసాగనుంది. ఒక్కో షేర్ ధర పరిధి రూ.75 నుండి రూ.79 వరకు నిర్ణయించబడింది. ఈ ప్రతిపాదన ద్వారా సేకరించనున్న నిధులను కొత్త ఐవిఎఫ్ కేంద్రాల స్థాపన, సంస్థ అప్పుల చెల్లింపు మరియు సాధారణ సంస్థ అవసరాల కోసం వినియోగించనున్నారు. ఫిబ్రవరి 18న ప్రధాన పెట్టుబడిదారుల దరఖాస్తుల స్వీకరణ జరగనుండగా, కనీసం 189 షేర్లకు దరఖాస్తు చేయవచ్చు. ఈ షేర్లు ప్రధాన స్టాక్ మార్పిడి వేదికలపై నమోదుకానున్నాయి.

## లాభాలతో ముగిసిన దేశీయ సూచీల ఉత్సాహభరిత ప్రస్థానం ఇవాళ వివరాలు



దేశీయ సూచీలు మొస్తరు లాభాలతో రోజును ముగించాయి. కనిష్ఠ స్థాయిల వద్ద మదుపరులు కొనుగోళ్లకు ఆసక్తి చూపడం, అంతర్జాతీయంగా అనుకూల సంకేతాలు అందడం వంటి అంశాలు మార్కెట్‌కు ఊతమిచ్చాయి. ముఖ్యంగా బ్యాంకింగ్ రంగం వరుసగా లాభాలను నమోదు చేయడం ద్వారా సూచీలకు బలమైన మద్దతు లభించింది. ఉదయం ప్రారంభంలో స్వల్ప నష్టాలతో ప్రారంభమైనప్పటికీ, ఆ తరువాత కొనుగోళ్ల ఒత్తిడి పెరగడంతో సూచీలు క్రమంగా లాభాల్లోకి ప్రవేశించాయి. రోజంతా సానుకూల ధోరణి కొనసాగడం పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని ప్రతిబింబించింది.

గత ముగింపు స్థాయితో పోల్చితే ప్రారంభంలో దాదాపు వంద పాయింట్ల నష్టంతో మొదలైన ప్రధాన సూచీ, కొద్ది సేపటికే పుంజుకుని లాభాల్లోకి దూసుకెళ్లింది. ఒక దశలో దాదాపు మూడు వందల పాయింట్లకు పైగా పెరిగి గరిష్ఠ స్థాయిని తాకింది. మధ్యాహ్నం తరువాత కూడా లాభాల శ్రేణి కొనసాగి, చివరకు 173 పాయింట్ల పెరుగుదలతో 83,450 వద్ద ముగిసింది. ఈ క్రమంలో పెట్టుబడిదారుల కొనుగోళ్ల ఉత్సాహం స్పష్టంగా కనిపించింది.

ఇదే దారిలో మరో ప్రధాన సూచీ కూడా కదలాడింది. ప్రారంభంలో స్వల్ప ఒత్తిడిని ఎదుర్కొన్నప్పటికీ, తర్వాత కొనుగోళ్లతో బలపడి 42 పాయింట్ల లాభంతో 25,725 వద్ద స్థిరపడింది. బ్యాంకింగ్ రంగానికి చెందిన ప్రముఖ సంస్థల షేర్లు గణనీయంగా లాభపడ్డాయి. ఈ రంగంలో కొనసాగుతున్న కొనుగోళ్లు సూచీలను పైకి లాగడంలో కీలక పాత్ర పోషించాయి.

మధ్య తరహా సంస్థల సూచీ కూడా లాభాల బాట పట్టి మంచి పురోగతిని నమోదు చేసింది. విస్తృత స్థాయిలో పెట్టుబడులు ప్రవహించడం మార్కెట్‌లో నమ్మకాన్ని పెంచింది.

ముఖ్యంగా ఆర్థిక సేవల రంగం బలంగా నిలవడం, పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించింది. చిన్న, మధ్య తరహా సంస్థల షేర్లలో కూడా కొనుగోళ్లు కనిపించడం సానుకూల సంకేతంగా భావించబడుతోంది.

అయితే అన్ని రంగాల్లో ఒకే విధమైన ధోరణి కనిపించలేదు. లోహ రంగం మరియు కొన్ని పారిశ్రామిక సంస్థల షేర్లు నష్టాలను చవిచూశాయి. లాభాల బాటలో సాగుతున్న సూచీల మధ్య ఈ రంగాల్లో అమ్మకాల ఒత్తిడి స్పష్టంగా కనిపించింది. అయినప్పటికీ, మొత్తం మార్కెట్‌పై దాని ప్రభావం పరిమితంగానే నిలిచింది.

బ్యాంకింగ్ రంగ సూచీ 224 పాయింట్లు పెరగడం ఈరోజు మార్కెట్‌కు ప్రధాన బలంగా మారింది. విదేశీ మారక మార్కెట్‌లో రూపాయి విలువ అమెరికా కరెన్సీతో పోల్చితే 90.68 వద్ద కొనసాగుతోంది.

అంతర్జాతీయ పరిణామాలు అనుకూలంగా ఉండడం, దేశీయ స్థాయిలో కొనుగోళ్ల మద్దతు లభించడం వంటి అంశాల సమ్మేళనంతో మార్కెట్ ఉత్సాహభరితంగా ముగిసింది. మొత్తం మీద పెట్టుబడిదారులకు ఇది ధైర్యాన్నిచ్చే రోజు గా నిలిచింది.

## షఫీ సమీ ఆధ్వర్యంలో తెలంగాణ ఫిట్‌నెస్ మహోత్సవం 2026



తెలంగాణ ఫిట్‌నెస్ ఫెస్టివల్ 2026 బలం, ఆరోగ్యం మరియు క్రీడా ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో ఘనంగా నిర్వహించబడింది. మాజీ భారత సైన్య కోచ్ షఫీ సమీ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవం ఫిట్‌నెస్ రంగానికి కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చింది.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్రీడాకారులు, శారీరక సాధన నిపుణులు, యువ అథ్లెట్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ వేడుక గచ్చిబౌలి స్టేడియం వేదికగా ఫిబ్రవరి 2026లో నిర్వహించబడింది. బాడీబిల్డింగ్ మరియు ఫిజిక్ పోటీలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, సాధనలో పట్టుదల వంటి లక్షణాలను ప్రతిబింబించే పోటీలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

ఫిట్‌నెస్ ప్రదర్శనలు, నిపుణుల మార్గదర్శక సమావేశాలు మరియు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు విశేష స్పందన పొందాయి. ఈ ప్రతిష్టాత్మక పోటీలో మిస్టర్ ఎ వహీద్ ఖాన్ "ఓవరాల్ ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్ క్లాసిక్ ఫిజిక్" బిరుదును గెలుచుకున్నారు. విజేతలకు ఘన సత్కారం నిర్వహించబడింది.

రాబోయే అథ్లెట్లకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే వేదికగా ఈ ఉత్సవం నిలిచింది. తెలంగాణలో పెరుగుతున్న ఫిట్‌నెస్ సంస్కృతికి ఇది ఒక బలమైన ప్రోత్సాహంగా మారింది.

ఈ కార్యక్రమానికి తెలంగాణ మైనారిటీలు కమిషన్ చైర్మన్ శ్రీ తారీఖ్ అన్సారీ సాహబ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల సమాఖ్య చైర్మన్ శ్రీ మిట్టు సాయి గారు, జనాబ్ ఉస్మాన్ అల్హాజీ సాహబ్, జనాబ్ హబీబ్ రషెద్ సాహబ్ తదితర గౌరవనీయ అతిథులు పాల్గొన్నారు. ప్రముఖ ఫిట్‌నెస్, ఆరోగ్య మరియు కార్పొరేట్ భాగస్వాములు ఈ మహోత్సవానికి మద్దతు అందించారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే ఈ ఉత్సవం ప్రధాన లక్ష్యంగా నిలిచింది.

## బయోఏషియా వేదికగా ముఖ్యమంత్రిని కలిసిన వ్యాక్సిండో ప్రతినిధులు



హైదరాబాద్, నవంబర్ 2025:వ్యాక్సిండో ఇండియా డైరెక్టర్ రంగారావు ఇండోనేషియా ప్రతినిధి బృందంతో కలిసి బయోఏషియా సమ్మిట్ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో అత్యాధునిక పౌల్ట్రీ వ్యాక్సిన్ తయారీ యూనిట్ స్థాపన, ప్రతిపాదిత పెట్టుబడులు, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై చర్చించారు. రాష్ట్రంలో బయోటెక్నాలజీ రంగ అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. హైదరాబాద్‌ను 2030 నాటికి పౌల్ట్రీ వ్యాక్సిన్ తయారీ ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కంపెనీ ప్రణాళికలు సిద్ధం చేసిందని రంగారావు తెలిపారు. హైదరాబాద్‌లో తయారయ్యే వ్యాక్సిన్లు దేశీయ అవసరాలకు మాత్రమే కాకుండా అంతర్జాతీయ మార్కెట్లకు కూడా ఎగుమతి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పౌల్ట్రీలో ఉద్భవిస్తున్న కొత్త రకాల వ్యాధులపై అధునాతన పరిశోధనలు చేపట్టి, సమర్థవంతమైన నివారణ మరియు నియంత్రణ కోసం నూతన తరం వ్యాక్సిన్లను అభివృద్ధి చేయనున్నట్లు కూడా తెలిపారు.

## టాటా ఆధ్వర్యంలో స్వదేశీ హెలికాప్టర్ తయారీ ప్రారంభం



కర్ణాటక రాష్ట్రంలోని వేమగల్ ప్రాంతంలో టాటా ఆధునిక వ్యవస్థలు సంస్థ స్వదేశంలోనే ప్రైవేటు రంగానికి చెందిన తొలి హెలికాప్టర్ తుది అసెంబ్లీ తయారీ కేంద్రాన్ని ప్రారంభించింది. ఈ కేంద్రంలో హెచ్ వంద ఇరవై ఐదు హెలికాప్టర్ల తయారీ, సమీకరణ, పరీక్షలు మరియు నిర్వహణ జరుగనున్నాయి. ఈ కార్యక్రమాన్ని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రోన్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. కార్యక్రమానికి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

ఈ భాగస్వామ్యం ఆత్మనిర్భర్ భారత్ దిశగా కీలక అడుగుగా భావించబడుతోంది. ప్రైవేటు రంగంలోనే అత్యాధునిక రోటరీ వింగ్ వేదిక తయారీ, సమీకరణ, పరీక్షలు, జీవిత చక్ర నిర్వహణ వంటి పనులు చేపట్టడం దేశ రక్షణ, పౌర విమానయాన రంగాలకు పెద్ద ఊతంగా నిలుస్తుంది. భవిష్యత్తులో సైనిక వినియోగానికి అనువైన హెచ్ వంద ఇరవై ఐదు ఎం రూపాంతరం కూడా ఇదే కేంద్రంలో తయారయ్యే అవకాశం ఉంది.

స్వదేశంలో తయారయ్యే ఈ హెలికాప్టర్ అత్యవసర వైద్య సేవలు, విపత్తు నిర్వహణ, చట్ట అమలు, ప్రాంతీయ అనుసంధాన పథకం కింద దూర ప్రాంతాల రవాణా వంటి కీలక రంగాలకు ఉపయోగపడనుంది. ఎత్తైన ప్రాంతాల్లో సైతం సమర్థంగా పనిచేయగల సామర్థ్యం దీనికి ప్రత్యేకత. ప్రపంచంలోనే ఎవరెస్ట్ శిఖరంపై దిగిన ఏకైక హెలికాప్టర్‌గా ఇది గుర్తింపు పొందింది. కఠిన భౌగోళిక పరిస్థితుల్లో భారత సైన్యానికి ఇది కీలక సాధనంగా మారనుంది.

ఈ ప్రాజెక్టుతో దేశీయ విమానయాన పారిశ్రామిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటికే సైనిక రవాణా విమానాల తుది అసెంబ్లీ కేంద్రం ఏర్పాటుతో ప్రారంభమైన భాగస్వామ్యం ఇప్పుడు హెలికాప్టర్ తయారీ వరకు విస్తరించింది. భారతదేశం నుంచి ఏటా భారీ స్థాయిలో భాగాలు, సేవలు సరఫరా అవుతున్న నేపథ్యంలో, ఈ కొత్త కేంద్రం దేశాన్ని అంతర్జాతీయ విమానాయాన రంగంలో మరింత ముందుకు తీసుకెళ్లనుంది. 2027 ఆరంభంలో తొలి స్వదేశీ తయారీ హెలికాప్టర్ అందుబాటులోకి రానుంది.

## భారత ఆర్థిక భవిష్యత్తులో పెన్షన్ వ్యవస్థ కీలక పాత్ర

భారత ఆర్థిక భవిష్యత్తు గురించి మాట్లాడేటప్పుడు సాధారణంగా స్థూల దేశీయోత్పత్తి వృద్ధి, తయారీ రంగం, మౌలిక సదుపాయాలు, స్టార్టప్‌లు, డిజిటల్ పరివర్తన వంటి అంశాలే ముందుకు వస్తాయి. అయితే పెన్షన్ వ్యవస్థ గురించి చర్చ చాలా అరుదుగా జరుగుతుంది. కానీ దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వానికి పెన్షన్లు ఒక కీలక ఆధారంగా మారుతున్నాయి. ఈ రోజు యువ దేశంగా ఉన్న భారత్, రేపు వృద్ధాప్యాన్ని ఎదుర్కొనే సమాజంగా మారబోతోంది. అందువల్ల పెన్షన్ అనేది కేవలం పదవీ విరమణకు సంబంధించిన అంశం మాత్రమే కాదు; అది గౌరవప్రదమైన జీవితం, ఆర్థిక భద్రత మరియు భవిష్యత్తు వృద్ధికి సంబంధించిన మూల స్తంభం.

ప్రస్తుతం భారత్ జనాభా లాభదాయక దశను అనుభవిస్తోంది. పెద్ద సంఖ్యలో పని చేసే వయస్సు గల ప్రజలు వినియోగం, పొదుపు, పెట్టుబడులను పెంచుతున్నారు. అయితే ఈ అవకాశ దశ శాశ్వతం కాదు. 2050 నాటికి 60 ఏళ్లకు పైబడిన వారి సంఖ్య దాదాపు 32 కోట్లకు చేరుకునే అవకాశం ఉంది. కుటుంబ వ్యవస్థలపై ఆధారపడే సంప్రదాయం పట్టణీకరణ, అణు కుటుంబాల పెరుగుదలతో క్రమంగా తగ్గుతోంది. ఈ నేపథ్యంలో వృద్ధులకు ఆర్థిక మద్దతు ఎలా లభిస్తుందనే ప్రశ్న అత్యంత ప్రాముఖ్యాన్ని సంతరించుకుంది.

అధ్యయనాలు చెబుతున్నదేమిటంటే, పదవీ విరమణ ప్రణాళిక అవసరమని భారతీయులు అంగీకరిస్తున్నప్పటికీ, తగిన సిద్ధత మాత్రం లేదు. విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2025 నాటికి కేవలం 37 శాతం మంది మాత్రమే స్పష్టమైన పదవీ విరమణ ప్రణాళిక కలిగి ఉన్నారు. 2023లో ఇది 67 శాతం ఉండగా గణనీయంగా తగ్గింది. నగర ప్రాంతాల్లో 24 శాతం మంది పదవీ విరమణ పొదుపుల వైపు ఎటువంటి పురోగతి సాధించలేదని మరొక అధ్యయనం సూచిస్తోంది. తమ ప్రస్తుత పెట్టుబడులు భవిష్యత్ అవసరాలను తీరుస్తాయన్న నమ్మకం కలిగిన వారి శాతం చాలా తక్కువగా ఉంది.

పెన్షన్లు కేవలం వ్యక్తిగత ఆర్థిక సాధనాలు మాత్రమే కావు; అవి ఆర్థిక వ్యవస్థను స్థిరపరిచే శక్తులు కూడా. దీర్ఘకాలిక పొదుపులను ప్రోత్సహించడం, భవిష్యత్తులో ప్రభుత్వాలపై ఆర్థిక భారాన్ని తగ్గించడం, పదవీ విరమణ అనంతరం వినియోగాన్ని నిలబెట్టడం వంటి అంశాల్లో అవి కీలక పాత్ర పోషిస్తాయి. భారత్‌లో ఉద్యోగుల భవిష్యనిధి, ఉద్యోగుల పెన్షన్ పథకం, జాతీయ పెన్షన్ వ్యవస్థ వంటి పథకాలు ఉన్నాయి. అదనంగా అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలు అసంఘటిత రంగ కార్మికులకు రక్షణ కల్పిస్తున్నాయి. అయినప్పటికీ దేశ కార్మిక శక్తిలో కేవలం 15 నుంచి 25 శాతం మందికే అధికారిక పెన్షన్ వ్యవస్థలు అందుబాటులో ఉన్నాయి.

జీవిత బీమా సంస్థలు కూడా ఈ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. పని దశలో రక్షణతో పాటు, జీవితకాల ఆదాయం అందించే వార్షిక వేతన పథకాలను అందించడం ద్వారా వృద్ధాప్య భద్రతను బలపరుస్తున్నాయి.

## తెలంగాణ పాఠశాలల్లో బాలికల ఋతు ఆరోగ్యానికి మద్దతు



ఇండస్ టవర్స్ తన సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా 'నారి సమ్మన్' ద్వారా ఆదిలాబాద్ మరియు ఆసిఫాబాద్ జిల్లాల్లోని 75 ప్రభుత్వ పాఠశాలల్లో శానిటరీ ప్యాడ్ యంత్రాల ఏర్పాటును పూర్తిచేసింది. పింకిష్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో అమలైన ఈ కార్యక్రమంలో ప్రతి పాఠశాలలో ప్యాడ్ నిల్వ కేంద్రాలు, చెత్త బుట్టలు ఏర్పాటు చేసి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించారు. ఆదిలాబాద్‌లో 40 పాఠశాలల్లో 81 అవగాహన సమావేశాలు, ఆసిఫాబాద్‌లో 35 పాఠశాలల్లో 71 సమావేశాలు నిర్వహించి మొత్తం 16,500 మందికి పైగా మహిళలకు చేరుకున్నారు. అదనంగా 184 పాఠశాల సఖిలు, 75 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి పాఠశాల స్థాయిలో నిరంతర మార్గదర్శకత్వాన్ని బలోపేతం చేశారు. పాఠశాల సెలవుల సమయంలో అంతరాయం లేకుండా 29,814 ప్యాడ్ ప్యాకెట్లు పంపిణీ చేయగా, రెండు జిల్లాల్లో కలిపి 2.62 లక్షలకు పైగా ప్యాడ్లు సరఫరా చేశారు. ఆదిలాబాద్‌లో 19 ప్రత్యేక గదులు ఏర్పాటు చేసి బాలికలకు సురక్షితమైన, వ్యక్తిగత స్థలం కల్పించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఈ చర్యలను ప్రశంసిస్తూ, బాలికల గౌరవం మరియు నిరంతర విద్యకు ఇది కీలకమని పేర్కొన్నారు. సంస్థ ప్రతినిధులు ప్రతి బాలికకు సమాన అవకాశాలు, ఆత్మవిశ్వాసం కల్పించడమే లక్ష్యమని వెల్లడించారు.

## న్యూ హాలండ్ వర్క్‌మాస్టర్ ట్రాక్టర్ ఆవిష్కరణ




తెలంగాణలో న్యూ హాలండ్ సంస్థ వర్క్‌మాస్టర్ 105 ట్రాక్టర్‌ను విడుదల చేయడం ద్వారా ఆధునిక వ్యవసాయ యంత్రీకరణకు కొత్త దిశను చూపింది. అన్ని వాతావరణాల్లో సౌకర్యంగా పనిచేయడానికి అనుకూలమైన నియంత్రిత గాలి వ్యవస్థతో కూడిన ఈ ట్రాక్టర్ శక్తివంతమైన పనితీరును అందిస్తుంది. తక్కువ వేగంలో కూడా సమర్థవంతంగా పనిచేసే ఇంజిన్, అధిక బరువును మోయగల సామర్థ్యం మరియు సౌకర్యవంతమైన నియంత్రణతో ఇది రైతులకు మరింత ఉత్పాదకతను అందిస్తుంది. కఠిన పరిస్థితుల్లోనూ సులభంగా వ్యవసాయ పనులు నిర్వహించేందుకు ఈ యంత్రం ఉపయుక్తంగా ఉండి, రాష్ట్రంలో వ్యవసాయ ఆధునీకీకరణకు తోడ్పడనుంది.

## ఆకాశ్ సంస్థ విద్యార్థుల జాతీయ ప్రవేశ విజయం



తెలంగాణలో ఆకాశ్ సంస్థకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. జయంత్ శేఖర్ అత్యధిక శాతంతో అగ్రస్థానంలో నిలవగా, అనేక మంది విద్యార్థులు అత్యున్నత శాతం సాధించారు. క్రమశిక్షణ, నిరంతర సాధన, సమయానుకూల మార్గదర్శనం మరియు నిరంతర మూల్యాంకనం విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. సమగ్ర బోధన విధానం మరియు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల మార్గనిర్దేశంతో విద్యార్థులు తమ బలహీనతలను గుర్తించి ప్రతిభను మెరుగుపరచగలిగారు. ఈ ఫలితాలు రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను మరింత బలపరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయి.

## ఫెనమ్ కేర్స్ సేవలతో హైదరాబాద్ అభివృద్ధి




ఫెనమ్ కేర్స్ మరియు బయిరెడ్డి ఫౌండేషన్ భాగస్వామ్యంతో నిర్వహించిన కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌లో 750 మందికి పైగా లబ్ధిదారులకు సహాయం అందించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా సమీకరించిన నిధులతో పట్టణ పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు, అనాథ చిన్నారులకు విద్యా సామగ్రి, వృద్ధాశ్రమ నివాసితులకు దుస్తులు మరియు అవసరమైన వస్తువులు, అలాగే పేద బాలికలకు విద్యా మరియు నివాస సహాయం అందించారు. ఉద్యోగుల స్వచ్ఛంద భాగస్వామ్యంతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమం సమాజంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధి, గౌరవం మరియు స్థిరమైన భవిష్యత్తుకు తోడ్పడుతూ సామాజిక బాధ్యతకు కొత్త దిశను చూపించింది.

## అమెజాన్ వెబ్ సేవలు యోటా సహకార మేఘం



అమెజాన్ వెబ్ సేవలు మరియు యోటా డేటా సేవలు కలిసి జాతీయ సమాచార కేంద్రం కోసం మేఘరాజ్ రెండవ దశలో సమ్మిళిత మేఘ వేదికను అమలు చేయనున్నాయి. ఈ విధానం ద్వారా ప్రభుత్వ శాఖలు తమ సున్నితమైన సమాచారాన్ని దేశీయ కేంద్రాలలోనే భద్రంగా నిర్వహిస్తూ, అధునాతన గణన సేవలు మరియు కృత్రిమ మేధా సామర్థ్యాలను ఉపయోగించుకోగలుగుతాయి. అవసరమైన సమయంలో సేవలను విస్తరించే సామర్థ్యం కూడా లభించడంతో ప్రజా సేవల సరఫరా మరింత వేగవంతం అవుతుంది. ఈ సహకారం దేశ డిజిటల్ మార్పును బలపరచడంతో పాటు భద్రత మరియు స్వదేశీ డేటా నిల్వ అవసరాలను సమర్థంగా తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

## మారుతి సుజుకి ఈ విటారా విద్యుత్ యుగం




మారుతి సుజుకి సంస్థ విద్యుత్ ఆధారిత వాహన రంగంలో కీలక ముందడుగుగా ఈ విటారా అనే క్రీడా వినియోగ వాహనాన్ని ప్రవేశపెట్టింది. రెండు శక్తి నిల్వ ఎంపికలతో అందుబాటులో ఉన్న ఈ వాహనం దీర్ఘ ప్రయాణ సామర్థ్యాన్ని కలిగి ఉండటంతో పాటు సులభ గృహ విద్యుత్ నింపు సదుపాయం, ప్రజా విద్యుత్ నింపు సౌకర్యాలు మరియు దీర్ఘకాల హామీలతో వినియోగదారులకు విశ్వాసాన్ని కలిగిస్తోంది. ముందస్తు భారీ ఖర్చును తగ్గించే యాజమాన్య విధానాలు వాహనం కొనుగోలును మరింత సులభతరం చేస్తున్నాయి. ఆధునిక భద్రతా సాంకేతికతలు, దీర్ఘకాల హామీలు మరియు విస్తృత సేవా వలయంతో ఈ వాహనం దేశంలో విద్యుత్ ఆధారిత రవాణా విస్తరణకు ముఖ్యంగా దోహదపడనుంది.

## రాపిడో ద్వారా హైదరాబాద్‌లో ఉపాధి అవకాశాలు




హైదరాబాద్ నగరంలో రాపిడో వేదిక వేలాది మంది డ్రైవర్లకు ముఖ్యమైన జీవనోపాధి మార్గంగా ఎదుగుతోంది. ద్విచక్ర, ఆటో మరియు కార్ సేవల ద్వారా లక్షలాది మంది నమోదు చేసుకుని స్థిరమైన ఆదాయాన్ని పొందుతున్నారు. పని విధానం మరియు వాహనం రకాన్ని బట్టి ప్రతినెల గణనీయమైన సంపాదన సాధ్యమవుతుండగా, రోజువారీ ఆదాయం కూడా స్థిరంగా లభిస్తోంది. ఈ విధంగా రాపిడో నగరంలో స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించడంలో మరియు పట్టణ జీవనోపాధిని బలోపేతం చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది.

## ట్రెడెన్స్ విస్తరణతో హైదరాబాద్‌లో ఉపాధి అవకాశాలు



హైదరాబాద్‌లో ట్రెడెన్స్ సంస్థ కొత్త కేంద్రాన్ని ప్రారంభిస్తూ తన కార్యకలాపాలను విస్తరించడం ద్వారా రాష్ట్రంలో సాంకేతిక ఆధారిత అభివృద్ధికి కొత్త ఊతం లభిస్తోంది. ఈ విస్తరణతో జీవవిజ్ఞానం, ఆరోగ్య సేవలు మరియు వినియోగ రంగాలకు ఆధునిక పరిష్కారాలు అందించడంతో పాటు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు సృష్టించబడనున్నాయి. స్థానిక ప్రతిభను వినియోగిస్తూ సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషించనుంది. దీని ద్వారా హైదరాబాద్‌ను దీర్ఘకాలిక సాంకేతిక అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దడమే కాకుండా రాష్ట్ర ఆర్థిక వృద్ధికి కూడా బలమైన తోడ్పాటు అందుతుంది.

# దేశ చరిత్రలో అతిపెద్ద రక్షణ ఒప్పందం?

● ఫ్రాన్స్ అధ్యక్షుడుతో ప్రధాని మోడీ భేటీ ●భారత్‌కు 114 రఫేల్ యుద్ధవిమానాలు యుద్సరఫరాకు ఒప్పందం కుదిరే అవకాశం ●మూడురోజుల పర్యటన కు వచ్చిన ఇమాన్యుయేల్ మెక్రాన్ ●తాజ్ హోటల్ వద్ద 26/11 ముంబయి పేలుళ్ల మృతులకు మెక్రాన్ దంపతుల నివాళులు ●రేపు 'ఏఐ ఇంపాక్ట్ సమిట్'లో 19న మెక్రాన్ పాల్గొననున్న మెక్రాన్



న్యూఢిల్లీ: భారత పర్యటనలో ఉన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్.. ప్రధాని నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. మంగళవారం ముంబయిలోని లోక్‌భవన్ లో ఇరువురు నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మెక్రాన్‌ను మోదీ సాదరంగా స్వాగతించారు. భారత్- ఫ్రాన్స్ సంబంధాలు ప్రత్యేకమైనవని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారత్-ఫ్రాన్స్ దేశాల మధ్యే కాకుండా, ప్రజల మధ్య కూడా సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. పరిశ్రమలే కాదు ఆవిష్కరణల్లోనూ ఫ్రాన్స్, భారత్ సహకరించుకుంటాయన్నారు. ఫ్రాన్స్ దశాబ్దాల తరబడి వ్యూహాత్మక భాగస్వామిగా ఉందని గుర్తు చేశారు. ఫ్రాన్స్ సహాయంతో ఎవరెస్టుపైకి వెళ్లగలిగే హెలికాప్టర్ తయారు చేస్తామని, భారత్‌లో తయారయ్యే హెలికాప్టర్లు ప్రపంచమంతా ఎగుమతి అవుతాయన్నారు. క్లీన్ ఎనర్జీ, స్పేస్ వంటి రంగాల్లో భారత్, ఫ్రాన్స్ కలసి పనిచేస్తాయని వెల్లడించారు. ముంబయిలో జరిగిన భారత్- ఫ్రాన్స్ ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా ఇరువురు దేశాధినేతలు సమావేశమయ్యారు.

ఈ భేటీకి ముందు తాజ్ హోటల్ వద్ద 26/11 ముంబయి పేలుళ్ల మృతులకు మెక్రాన్, ఆయన సతీమణి బ్రిగిట్టి నివాళులు అర్పించారు.

మూడురోజుల పర్యటనలో భాగంగా సోమవారం రాత్రి మెక్రాన్ ముంబయికి వచ్చారు రఫేల్ ఫైటర్ జెట్ ఒప్పందం, కృత్రిమ మేధలో సహకారం ప్రధాన ఎజెండాలుగా అధ్యక్షుడి పర్యటన సాగుతోంది. దిల్లీలో జరిగే 'ఏఐ ఇంపాక్ట్ సమిట్'లో 19న మెక్రాన్ పాల్గొంటారు. భారత్‌కు 114 రఫేల్ యుద్ధవిమానాల సరఫరాకు మెక్రాన్ పర్యటన సమయంలోనే ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ఈ కాంట్రాక్టు విలువ రూ.3.25 లక్షల కోట్లు. ఇది ఖరారైతే దేశ చరిత్రలో అతిపెద్ద రక్షణ ఒప్పందంగా నిలవనుంది.

అంతకు ముందు భారత పర్యటనకు వచ్చిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్‌ను ప్రధాని మోదీ స్వాగతించారు. ముంబయిలో కలుద్దామంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు."భారత్‌కు స్వాగతం. ఈ పర్యటనలో భారత్-ఫ్రాన్స్ సంబంధాలను మరో స్థాయికి తీసుకెళ్లేందుకు ఎదురుచూస్తున్నాం. మన చర్చలు వివిధ రంగాల్లో రెండు దేశాల సహకారాన్ని బలోపేతం చేస్తాయని, ప్రపంచ పురోగతికి దోహదం చేస్తాయని విశ్వసిస్తున్నాను. ముంబయి, దిల్లీల్లో మీతో భేటీ అయ్యేందుకు ఎదురుచూస్తున్నాను" అని ఎక్స్‌లో మోదీ రాసుకొచ్చారు. ఈ సందర్భంగా మెక్రాన్‌ను ఫ్రెండ్ అని సంబోధించారు. తన మూడు రోజుల భారత్ పర్యటన గురించి మెక్రాన్ చేసిన పోస్టుకు మోదీ ఈవిధంగా బదులిచ్చారు.

ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో మహారాష్ట్ర గవర్నర్ ఆచార్య దేవవ్రత్, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్వాగతం పలికారు. 19న దిల్లీలో జరిగే 'ఏఐ ఇంపాక్ట్ సమిట్'లో మెక్రాన్ పాల్గొంటారు. భారత్‌కు 114 రఫేల్ యుద్ధవిమానాల సరఫరాకు మెక్రాన్ పర్యటన సమయంలోనే ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ఈ కాంట్రాక్టు విలువ రూ.3.25 లక్షల కోట్లు. ఇది ఖరారైతే దేశ చరిత్రలో అతిపెద్ద రక్షణ ఒప్పందంగా నిలవనుంది. ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో 2026పై ప్రధాని మోదీ స్పందించారు. అది ఆలోచనలు, ఉద్దేశాలు, ఆవిష్కరణల సమాహారం అని అభివర్ణించారు.

## బంగ్లాదేశ్ నూతన ప్రధానిగా తారిఖ్ రెహమాన్ ప్రమాణ స్వీకారం

ప్రమాణం చేయించిన బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్ - హాజరైన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ



ఢాకా : బంగ్లాదేశ్‌లో బీఎన్‌పీ నేతృత్వంలో నూతన ప్రభుత్వం కొలువుదీరింది. ప్రధామం త్రిగా తారిఖ్ రెహమాన్ ప్రమాణం చేశారు. జాతీయ పార్లమెంట్ భవనంలోని సౌత్ ప్లాజాలో బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్ స్వయంగా తారిఖ్ రెహమాన్ చేత ప్రమాణం చేయించారు. అనంతరం పలువురు మంత్రులతో కూడా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో భారత్ తరపున లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పాల్గొన్నారు. ప్రధాని మోదీకి బీఎన్పీ ఆహ్వానం పంపినప్పటికీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ భారత్‌లో పర్యటిస్తుండటంతో ఆయన స్థానంలో ఓం బిర్లా ఢాకా వెళ్లారు. అంతకు ముందు నూతనంగా ఎన్నికైన ఎంపీల చేత బంగ్లాదేశ్ ఎన్నికల కమిషనర్ నాసిరుద్దిన్ ప్రమాణం చేయించారు. ఈనెల 12న జరిగిన బంగ్లాదేశ్ 13వ సార్వత్రిక ఎన్నికల్లో బీఎన్‌పీ పార్టీ భారీ విజయం సాధించింది. 297 స్థానాలకు ఎన్నికలు జరగ్గా 209 చోట్ల బీఎన్‌పీ అభ్యర్థులు గెలుపొందారు.

**తారిఖ్ వ్యక్తిగత జీవితం :** తారిఖ్ రెహమాన్ 1965 నవంబర్ 20న ఢాకాలో జన్మించారు. ఆయన తండ్రి బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు జియావుర్ రెహమాన్ కాగా, తల్లి మాజీ ప్రధాని ఖాలిదా జియా. తల్లిదండ్రులిద్దరూ రాజకీయ నాయకులే. పాకిస్థాన్ నుంచి వేరుపడాలని బంగ్లాదేశ్ 1971లో చేసిన విముక్తి పోరాటంలో బాలుడిగా ఉన్న తారిఖ్ భాగమయ్యారు. దీంతో తన తల్లి ఖాలిదా జియా, సోదరుడితో పాటు అరెస్టు అయ్యారు. అయితే పాక్ నుంచి బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం పొందిన తర్వాత జైలు నుంచి 1971 డిసెంబర్ 16న విడుదలయ్యారు.

**మధ్యలోనే కాలేజీ విద్యను ఆపేసిన తారిఖ్ :** తారిక్ రెహమాన్ ఢాకా విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేషన్ చదవడం కోసం జాయిన్ అయ్యారు. తొలుత న్యాయ విభాగంలో చేరి, ఆ తర్వాత అంతర్జాతీయ సంబంధాల విభాగంలో చేరారు.ె, గ్రాడ్యుయేషన్ రెండో ఏడాదిలో చదువును ఆపేశారు. ఆ తర్వాత టెక్స్‌టైల్స్, వ్యవసాయ సంబంధిత ఉత్పత్తుల వ్యాపారాలను ప్రారంభించారు. కాగా, తారిఖ్ రెహమాన్ 1994లో కార్డియాలజిస్ట్ డాక్టర్ జుబైదా రెహమాన్‌ను వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు ఓ కుమార్తె ఉంది. ఆమె పేరు జైమా జర్నాజ్ రెహమాన్.

**క్రిమినల్, అవీనితి కేసులు నమోదు :** 2001-2006 మధ్య తన తల్లి ఖాలిదా జియా బంగ్లాదేశ్ ప్రధానిగా ఉన్న సమయంలో తారిఖ్ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించారు. అలాగే ప్రభుత్వానికి సమాంతరంగా పాలన సాగిస్తున్నారనే ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో అవామీ లీగ్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత తారిఖ్‌పై క్రిమినల్, అవినీతి కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో కొన్ని కేసుల్లో తారిఖ్ దోషిగా తేలారు. 2004లో షేక్ హసీనా చేపట్టిన ర్యాలీపై గ్రెనేడ్ దాడి జరిగింది. ఈ దాడిలో 24 మంది మృతి చెందారు. పదుల మంది గాయపడ్డారు. హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తారిఖ్ రెహమాన్‌పై చర్యలు తీసుకుంది. ఈ దాడికి ప్రధాన సూత్రదారుడు తారిఖ్ అని తేలడంతో ఆయనకు జీవిత ఖైదు పడింది.

**17 ఏళ్ల తర్వాత స్వదేశానికి :** ఆ తర్వాత బెయిల్‌పై విడుదలైన తారిఖ్ బంగ్లాదేశ్‌ను విడిచిపెట్టారు. ఆరోగ్య చికిత్స కోసం 2008లో లండన్‌కు వెళ్లిపోయారు. అప్పటి నుంచి అక్కడే నివసిస్తూ అక్కడి ఉంటూ బీఎన్‌పీ కార్యకలాపాలను చూసుకున్నారు. 2009లో బీఎన్‌పీ వైస్- ఛైర్మన్ అయ్యారు. అలాగే 2018లో తన తల్లి, మాజీ ప్రధాని ఖాలిదా జియాకు జైలు శిక్ష పడడంతో బీఎన్‌పీ తాత్కాలిక ఛైర్మన్‌గా వ్యవహరించారు. గతేడాది డిసెంబరులో తారిఖ్ తల్లి అనారోగ్యానికి గురవడంతో 17 ఏళ్ల తర్వాత మళ్లీ సొంతగడ్డకు వచ్చారు. తల్లి మరణానంతరం పార్టీ పగ్గాలను అందుకుని నెలల వ్యవధిలోనే విజయపథంలో నడిపారు.

**నెలల వ్యవధిలోనే పార్టీకి అధికారం :** నిరసనలు, హింసాత్మక ఘటనలతో అస్థిరంగా మారిన దేశంలో మళ్లీ ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని తీసుకొచ్చే దిశగా విస్తృత ప్రచారం చేశారు తారిఖ్ రెహమాన్. బంగ్లా ఫస్ట్ నినాదంతో యువతను ఆకట్టుకున్నారు. అవి ఫలించి తాజా ఎన్నికల్లో బీఎన్‌పీ ఘన విజయాన్ని అందుకుంది. తన తండ్రి జియావుర్ రెహమాన్ స్థాపించిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీని 20 ఏళ్ల తర్వాత ప్రధాని పీఠంపై కూర్చొబెట్టారు.

**సవాళ్లను ఎదుర్కొడ్డి** అయితే బీఎన్‌పీకి ఈ విజయం అంత ఆషామాషీగా రాలేదు. ఎన్నికలకు ముందు ఆ పార్టీ రాజకీయంగా అస్తవ్యస్తంగా ఉండేది. ఆ సమయంలోనే తారిఖ్ బీఎన్‌పీకి ఛైర్మన్ అయ్యారు. తన వాక్చాతుర్యంతో ఓటర్లను ఆకట్టుకున్నారు. అలాగే ఎన్నికల్లో చిన్న పార్టీలతో పొత్తు పెట్టుకుని బంగ్లా సార్వత్రిక ఎన్నికల్లో పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టారు.

# చూస్తాయ్, వింటాయ్, అర్థం చేసుకుంటాయ్!

● ప్రధాని మోదీకి ఏఐ స్మార్ట్ కళ్లద్దాలు ● మోదీ సర్వం కేజ్ ధరించిన వీడియో వైరల్- ● అబ్బురపరిచే ఏఐ ఫీచర్లతో స్మార్ట్ కళ్లద్దాలు ● - తొలిసారిగా స్వదేశీ టెక్నాలజీతో భారత్‌లోనే తయారీ

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొత్త కళ్లజోడును టెస్ట్ చేస్తున్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీంతో ఇప్పుడా కళ్లజోడు హాట్ టాపిక్‌గా మారింది. అది సాదాసీదా కళ్లజోడు కాదు. అధునాతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఫీచర్లను రంగరించి దాన్ని ప్రత్యేకంగా తయారు చేశారు. ఫిబ్రవరి 16 నుంచి దిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా - ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ఈ కళ్లజోడు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రధాని మోదీ ధరించాక, దీని గురించి తెలుసుకునేందుకు క్యూ కట్టే జనం సంఖ్య పెరిగిపోయింది. సర్వమ్ కేజ్ అనే పేరును కలిగిన ఈ స్మార్ట్ కళ్లద్దాలపై పూర్తి వివరాలతో కథనమిది.

**సర్వం ఏఐ స్టాల్‌లో మోదీ :** ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సును సోమవారం సాయంత్రం దిల్లీలోని భారత్ మండపంలో ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏఐ ఉత్పత్తుల స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలు ఏఐ ఉత్పత్తుల పనితీరు, ఫీచర్ల గురించి కంపెనీల ప్రతినిధులను ప్రధాని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే బెంగళూరుకు చెందిన ప్రముఖ స్టార్టప్ సర్వం ఏఐకు చెందిన స్టాల్‌లోని ఉత్పత్తులను మోదీ పరిశీలించారు. ప్రధాని ధరించిన సర్వమ్ కేజ్ ఏఐ కళ్లజోడు ఈ స్టాల్‌లోనిదే. దీన్ని భారత ప్రధాని ధరించిన, పరిశీలించిన వీడియోను స్వయంగా సర్వం ఏఐ కంపెనీ సహ వ్యవస్థాపకుడు ప్రత్యూష్ కుమార్ వీడియో తీసి ఎక్స్‌లో ట్వీట్ చేశారు. దీంతో అది వైరల్‌గా మారింది.

**సర్వం కేజ్ అంటే ఏమిటి? :** సర్వం అంటే మొత్తం అని అర్థం. కేజ్ అంటే జపనీస్ భాషలో గాలి అని అర్థం. గాలి అనేది మన కంటికి కనిపించకున్నా, దానికి శక్తి ఉంటుంది. అలాగే మన కంటికి కనిపించని ఏఐ టెక్నాలజీ సర్వమ్ కేజ్ కళ్లద్దాలలో దాగి ఉంటుంది. బహుశా అందుకే సర్వమ్ కేజ్ అనే పేరును పెట్టి ఉంటారని తెలుస్తోంది. ఈ ఏఐ స్మార్ట్ కళ్లద్దాలను తొలిసారిగా ప్రధాని మోదీయే టెస్ట్ చేశారని సర్వం ఏఐ కంపెనీ వెల్లడించింది. వీటి డిజైనింగ్, తయారీ, ఏఐ ఫీచర్ల పొందిక వంటి పనులన్నీ భారత్‌లోనే చేస్తున్నామని తెలిపింది. ఈ ఏడాది మే నెలకల్లా వీటిని భారత మార్కెట్‌లోకి విడుదల చేస్తామని పేర్కొంది. ఇప్పటిదాకా ఏఐ టెక్నాలజీతో కూడిన కళ్లద్దాలను విదేశీ దిగ్గజ టెక్ కంపెనీలే తయారుచేసేవి. ఇప్పుడు ఈ విభాగంలోకి తొలిసారిగా భారత కంపెనీ సర్వం ఏఐ ఎంట్రీ ఇచ్చింది.

**సర్వమ్ కేజ్ కళ్లజోడు ఫీచర్లు :**

స్టైలిష్‌గా కనిపించడం, కంఫర్ట్‌గా ఉండటంతో పాటు ఇంకా చాలా పనులనే సర్వమ్ కేజ్ కళ్లజోడు చేయగలదు.

సర్వమ్ కేజ్ కళ్లద్దాలు చూడగలవు, వినగలవు, అర్థం చేసుకోగలవు, పరిసరాల పరిస్థితులు, వాతావరణంపై అవగాహనకు రాగలవు.

ఈ కళ్లజోడు స్వయంగా చుట్టూ ఉన్న పరిసరాలను లైవ్‌లో చూడగలదు. ఇందుకోసం దానిలో అధునాతన కెమెరాలు అమర్చి ఉంటాయి.

ఇతరులు మాట్లాడితే విని ప్రాసెస్ చేసి యూజర్‌కు అందించేందుకు, ఈ కళ్లజోడులో మైక్రో ఫోన్లు కూడా ఉంటాయి.

భారతదేశ స్థానిక పరిస్థితులు, ఇక్కడి యూజర్ల నిర్దిష్ట అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ కళ్లద్దాలను సర్వం ఏఐ కంపెనీ తయారు చేసింది.

యూజర్లు వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా సర్వం ఏఐ ప్లాట్‌ఫామ్ ద్వారా ఈ కళ్లజోడులో వినియోగపరమైన మార్పులు, చేర్పులను చేసుకోవచ్చు.

త్వరలోనే ఈ కళ్లజోడులో ఛాట్ ఫీచర్‌ను జోడించాలనే ప్లాన్‌లో కంపెనీ ఉంది.

సర్వం కేజ్ కళ్లజోడు చూడటానికి అచ్చం రేబాన్ మెటా కళ్లజోడులా కనిపిస్తుంది. ప్రస్తుతం రేబాన్ మెటా (జనరేషన్ 2) కళ్లజోడు ధర రూ.40వేల దాకా ఉంది. అంతకంటే తక్కువ రేటుకే సర్వం కేజ్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

మొదట టెస్ట్ చేసింది మోదీయే

సర్వం కేజ్ కళ్లజోడును మొదట టెస్ట్ చేసి చూసింది ప్రధాని మోదీయే. లైవ్‌లో అది ఎలా పనిచేస్తుందో మోదీ పరీక్షించి చూశారు. ఈ కళ్లజోడు డిజైన్, ఏఐ ఫీచర్ల నుంచి



తయారీ దాకా అన్నీ మన ఇండియాలోనే జరుగుతాయి. యూజర్లు సర్వం ఏఐ ప్లాట్‌ఫామ్ ద్వారా తమ అవసరాలకు అనుగుణంగా వినియోగపరమైన మార్పులు, చేర్పులు చేసుకోవచ్చు. ఈ ఏడాది మే కల్లా దీన్ని భారత మార్కెట్లోకి తీసుకొస్తాం అని పేర్కొంటూ ఎక్స్ వేదికగా సర్వం ఏఐ కంపెనీ సహ వ్యవస్థాపకుడు ప్రత్యూష్ కుమార్ ట్వీట్ చేశారు.

**సర్వం అక్షర్, సర్వం స్టూడియో సైతం :** భారతీయ భాషల కోసం లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం)ను సర్వం ఏఐ కంపెనీ అభివృద్ధి చేస్తోంది. ఇవన్నీ వాయిస్ ఇంటర్‌ఫేస్‌లకు, డాక్యుమెంట్ ప్రాసెసింగ్‌కు, పౌర సేవలకు సపోర్ట్ చేస్తాయి. గత రెండు వారాల వ్యవధిలో 11 ఏఐ ప్లాట్‌ఫామ్‌లను సర్వం ఏఐ విడుదల చేసింది. వాటిలో ముఖ్యమైనది సర్వం అక్షర్. అత్యంత క్లిష్టమైన డాక్యుమెంట్లను కూడా అద్భుతంగా, అవలీలగా డిజిటలైజ్ చేసే సామర్థ్యం సర్వం అక్షర్ ఏఐకు ఉంది. కంటెంట్ క్రియేటర్ల కంటెంట్‌ను చాలా సింపుల్‌గా 11కుపైగా భారతీయ భాషల్లోకి తర్జుమా చేసేందుకు ఉపయోగపడే సర్వం స్టూడియో ఏఐను కూడా విడుదల చేశారు. కంటెంట్ క్రియేటర్ ఒరిజినల్ వాయిస్‌లోనే 11కుపైగా భాషల్లోకి కంటెంట్‌ను డబ్బింగ్ చేయడం దీని ప్రత్యేకత. ఈ ఏఐ ఆవిష్కరణలనూ దిల్లీలో జరుగుతున్న ఏఐ సదస్సులో సర్వం ఏఐ కంపెనీ ప్రదర్శిస్తోంది.

# మోడీ ఫోటో షూట్ వేదికలా సమ్మిట్

● ఏఐ సమ్మిట్లో నిర్వహణ లోపం ● దీని వల్ల దేశానికి తలవంపులు ● డిజిటల్ ఇండియా సదస్సులో నగదు చెల్లింపులా? ● బెంగళూరు టెక్ సమ్మిట్ను చూసి నేర్చుకోండి ● కాంగ్రెస్ అధ్యక్షుడు : మల్లికార్జున ఖర్గేవిమర్శలు



న్యూఢిల్లీ దేశ రాజధాని దిల్లీలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో ఏర్పడిన గందరగోళం, నిర్వహణ వైఫల్యాలు మోదీ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. దీని వల్ల అంతర్జాతీయ స్థాయిలో మన దేశ ప్రతిష్ఠ దెబ్బతింటోందని ఆరోపించారు.భారతదేశ డిజిటల్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఈ సమ్మిట్ను ఒక గొప్ప వేదికగా ఉపయోగించుకోవాల్సి ఉంది. కానీ మోదీ సర్కార్ పీఆర్ ఆకలి వల్ల తీవ్ర గందరగోళానికి, అస్తవ్యస్త నిర్వహణకు వేదికగా మారింది. అని - మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నారు.

భారత్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ఐదు రోజులపాటు జరగాల్సి ఉంది. అయితే మొదటి రోజైన సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ కేవలం ఫోటోలు ఇవ్వడం కోసం అకస్మాత్తుగా అక్కడకు రావడంతో, వ్యవస్థాపకులు, ప్రదర్శకులు, సందర్శకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మోదీ రాకతో ఏర్పడిన ఈ గందరగోళం వల్ల డిజీ యాత్ర దారుణంగా విఫలమైంది. ప్రదర్శనకు ఉంచిన ఉత్పత్తులు దొంగతనానికి గురయ్యాయి. ఎగ్జిబిటర్లుకు కనీసం ఆహారం, నీరు అందించలేదు. చివరకు ల్యాప్‌టాప్లు, వ్యక్తిగత ఎలక్ట్రానిక్ పరికరాలను, బ్యాగ్లను కూడా నిషేధించారు. డిజిటల్, యూపీఐ చెలింపులకు బదులుగా కేవలం నగదు రూపంలో మాత్రమే పేమెంట్స్ స్వీకరించారు. స్టార్టప్ ఫౌండర్ల నుంచి భారీ మొత్తంలో వసూలు చేసి కూడా, వారికి కనీస సౌకర్యాలు కూడా కల్పించలేకపోయారు. మోదీ సర్కార్ అసమర్థత కారణంగా మన దేశ అంతర్జాతీయ స్థాయిలో పరాభవాన్ని ఎదుర్కోవాల్సి రావడం అత్యంత దురదృష్టకరంఅని మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఇలాంటి భారీ స్థాయి డిజిటల్, టెక్ సమ్మిట్లను ఎలా నిర్వహించాలో ఏటా నిర్వహించే బెంగళూరు టెక్ సమ్మిట్ (బీటీఎస్)ను చూసి మోదీ సర్కార్ నేర్చుకోవాలని ఆయన సూచించారు.

కాంగ్రెస్ పార్టీ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్లో మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసింది. ఏఐ సమ్మిట్ పేరుతో జరిగిన ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఫోటో షూట్లా మారిపోయింది. ఇందుకోసం ప్రధాన హాల్ను ఖాళీ చేయించారు. భద్రతా సిబ్బంది సమ్మిట్కు వచ్చిన వారిపట్ల అసభ్యంగా ప్రవర్తించారు. ఫౌండర్లు తమ వస్తువులు పోయాయని ఫిర్యాదు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో డబ్బులు కట్టి స్టాల్స్ ఏర్పాటు చేసుకున్న వారిని అక్కడి నుంచి గెంటేశారు అని ఆరోపించింది.ఒక టెక్నాలజీ ఈవెంట్ అయ్యుండి కూడా ఇంటర్నెట్ సరిగ్గా లేకపోవడంలో చాలా డెమోలు విఫలమయ్యాయని కాంగ్రెస్ విమర్శించింది. మరీ దారుణంగా ఒక డిజిటల్, టెక్ ఈవెంట్కు ల్యాప్‌టాప్లను, కెమెరాలను నిషేధించడం విడ్డూరంగా ఉందని పేర్కొంది. చివరికి ఫుడ్ స్టాల్స్ కూడా డిజిటల్ పేమెంట్లు చేయడానికి ఒప్పుకోలేదని, కేవలం నగదు రూపంలో డబ్బులు చెల్లించాలని కోరం సిగ్గు చేటని కాంగ్రెస్ విమర్శల వర్షం కురిపించింది.కాగా, భారత్ వేదికగా ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు భారత్ మండపంలో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్, ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్పో 2026 జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ప్రపంచం నలుమూలల నుంచి టెక్ దిగ్గజాలు, పారిశ్రామికవేత్తలు, వ్యవస్థాపకులు, విధాన నిర్ణేతలు (పాలసీ మేకర్లు) తరలివచ్చారు. ఈ సమ్మిట్ చివరి రెండు రోజుల్లో (ఫిబ్రవరి 19, 20) ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా సహా 20 మందికి పైగా దేశాధినేతలు హాజరుకానున్నారు. ప్రధాని మోదీతో వారు ఏఐ భవిష్యత్ గురించి చర్చించనున్నారు.

## అజిత్ పవార్ మృతిపై కొత్త అనుమానాలు

. సీబీఐ దర్యాప్తునకు సునేత్ర పవార్ డిమాండ్



ముంబై : మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం బారామతిలో కూలిపోవడంతో ప్రాణాలు విడిచారు.. అయితే, ఈ ప్రమాదంపై ఆది నుంచి ఎన్నో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. ఆ ప్రాణాంతక ప్రమాదానికి కారణం ఏమిటనే ప్రశ్నలు తలెత్తాయి. ఈ ఘటనపై స్పందించిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సునేత్రా పవార్ మరియు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ సునీల్ తత్కరే.. అజిత్ పవార్ మరణంపై సీబీఐ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన వెనుక ఉన్న నిజాన్ని వెలికితీయాల్సిన అవసరాన్ని ఇద్దరూ ప్రత్యేకంగా పేర్కొన్నారు.

ఈ రోజు మీడియాతో మాట్లాడుతూ, పార్టీ మరియు కుటుంబం ఈ విషయంలో పారదర్శకత కోరుతున్నట్లు తత్కరే తెలిపారు. ఏదైనా కుట్ర జరిగిందని నిరూపించేందుకు ఉన్నత స్థాయి దర్యాప్తు వెంటనే ఆమోదించాల్సిన అవసరాన్ని ఆయన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ రాష్ట్ర రాజకీయ వర్గాలలో గాఢ చర్చకు దారితీసింది. ఎన్‌సిపి ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రెజెంటేషన్‌లో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎంపీ ప్రఫుల్ పటేల్, ఉప ముఖ్యమంత్రి సునేత్రా పవార్, రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ సునీల్ తత్కరే, వైద్య, విద్యా మంత్రులు హసన్ ముష్రిఫ్, యువ నాయకుడు పార్థ్ పవార్ పాల్గొన్నారు.

అంతేకాక, ఎన్‌సిపి ఎమ్మెల్యే రోహిత్ పవార్ కూడా గత నెలలో తన మామ అజిత్ పవార్ మరణం సాధారణ ప్రమాదమా లేదా? కుట్రా..? అనే అనుమానం వ్యక్తం చేశారు. బహుళ నిపుణుల సంస్థలతో సమగ్ర దర్యాప్తు జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.జనవరి 28న బారామతి విమానాశ్రయంలో లియర్ జెట్ విమానం కూలిపోవడం వలన ఏర్పడిన ప్రమాదం మహారాష్ట్రలో మరియు దేశవ్యాప్తంగా విమాన భద్రతపై కొత్త ప్రశ్నలు ఉత్పన్నం చేసిందన్నారు రోహిత్ పవార్..ఈ ప్రమాదానికి గల కారణాలను పూర్తిగా తెలుసుకోవడానికి అన్ని సాంకేతిక రికార్డులు, ఫుటేజ్‌లు అవసరమని, సాక్ష్యాలను తారుమారు చేసే అవకా శం ఉండకూడదు అంటున్నారు.. ఈ సంఘటన మరణానికి సంబంధించిన అనుమానాల నేపథ్యంలో, సునేత్రా పవార్ మరియు సునీల్ తత్కరే సీబీఐ దర్యాప్తు ద్వారా నిజాన్ని వెలికితీయాలని కోరుతున్నారు. ఈ కేసు పెద్ద కంపెనీల జవాబుదారీతనానికి మరియు వినియోగదారుల హక్కులకు కూడా కీలకంగా మారింది.




## కమల్ 'ఎంఎన్‌ఎం' పార్టీకి టార్చిలైట్ గుర్తు



ఇంటర్నెట్ డెస్క్: కమల్ హాసన్ మక్కల్ నీది మయ్యం (ఎంఎన్‌ఎం) పార్టీకి భారత ఎన్నికల సంఘం టార్చిలైట్ గుర్తును కేటాయించింది. పుదుచ్చేరిలో ఎన్నికల కోసం ఈ గుర్తును కేటాయించినట్లు మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో అక్కడ అన్ని నియోజకవర్గాల్లో ఈ గుర్తుతో ఎంఎన్‌ఎం బరిలోకి దిగనుంది. ఈ ఏడాది శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గుర్తింపుపొందని రాజకీయ పార్టీలు గుర్తు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల కమిషన్ ఇటీవల కోరిన సంగతి తెలిసిందే. ఈ మేరకు.. దిల్లీలోని ప్రధాన ఎన్నికల కమిషన్ కార్యాలయంలో ఎంఎన్‌ఎం పార్టీ పది చిహ్నాలు ఉన్న జాబితాను అందించి, వాటిలో ఒక దానిని కేటాయించాలని విజ్ఞప్తి చేసింది. తమిళనాడులో జరగనున్న ఎన్నికల్లో కూడా ఈ పార్టీ ఇదే గుర్తుతో పోటీ చేయనుంది. అవినీతిని నిరోధించడమే లక్ష్యంగా కమల్‌హాసన్ 2018లో ఎంఎన్‌ఎం పార్టీని స్థాపించిన సంగతి తెలిసిందే.

సోషల్ మీడియా వినియోగంపై

## వయసు వారీ పరిమితులు



న్యూఢిల్లీ సోషల్ మీడియాను వినియోగించే అంశంలో వయసుల వారీగా పరిమితులు విధించే విధంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈమేరకు ఆయా సోషల్ మీడియా సంస్థలతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. సోషల్ మీడియా వలన కలిగే దుష్ప్రభావాలను దృష్టిలో ఉంచుకుని ఆస్ట్రేలియా తదితర దేశాలు చిన్నపిల్లలు సోషల్ మీడియా వాడకుండా నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత్ కూడా ఆ దిశగా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ఈ విషయాన్ని ధృవీకరించారు. ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం డీప్ ఫేక్, ఏజ్ బేస్డ్ రిస్ట్రిక్షన్స్ పై సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. అనేక దేశాలు ఏజ్ బేస్డ్ రిస్ట్రిక్షన్స్ ను అంగీకరించాయి. భారత్ లో కూడా ఇది అవసరమని భావిస్తున్నట్లు తెలిపారు. సోషల్ మీడియా వాడకంలో వయసు పరిమితులు మరియు డీప్‌ఫేక్ నియంత్రణపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందని స్పష్టం చేశారు.గత వారం కూడా కేంద్ర ప్రభుత్వం ఏఐ కంటెంట్‌ను తప్పనిసరిగా లేబుల్ చేయాలని, అభ్యంతరకర కంటెంట్‌ను 3 గంటల్లోగా తొలగించాలని ఐటీ నిబంధనలను సవరించింది.

## బంగ్లాదేశ్ ఇకపై లొంగిపోయే దేశం కాదు

పదవీ విరమణ ప్రసంగంలో మహ్మద్ యూనస్

- ఇతర దేశాల ఆదేశాలపై నడిచే దేశం కాదని వెల్లడి



ఢాకా : బంగ్లాదేశ్ ప్రధాన ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలను విరమించుకుంటూనే భారత్‌ను రెచ్చగొట్టే విధంగా యూనస్ ఖాన్ ప్రసంగించారు. తన పాలనలో బంగ్లాదేశ్ విదేశాంగ విధానంలో స్వాతంత్ర్యం, సార్వభౌమాధికారం, గౌరవాన్ని తిరిగి పొందిందని, ఇకపై ఇతర దేశాల ఆదేశాల ద్వారా ఢాకా నడుచుకోబోదని వ్యాఖ్యానించారు. బంగ్లా ఇకపై లొంగిపోయే దేశం కాదని, ఇతర దేశాల సూచనలు, సలహాలపై ఆధారపడబోదని పేర్కొన్నారు. సోమవారం వీడ్కోలు సందర్భంగా జాతికి ఉద్దేశించి చేసిన టెలివిజన్ ప్రసంగంలో యూనస్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

**ఆర్థికాభివృద్ధికి సముద్ర మార్గమే కీలకం :** నేటి బంగ్లాదేశ్ స్వతంత్ర ప్రయోజనాలను కాపాడగల ఆత్మవిశ్వాసంతో, బాధ్యతాయుతంగా ముందుకు సాగుతోంది. పార్టీ, మతం, జాతి, లింగ భేదాలు లేకుండా న్యాయం, ప్రజాస్వామ్యం కోసం పోరాటం కొనసాగించాలని నేను పిలుపునిస్తున్నా. ఈ విజ్ఞప్తితో, నేను గొప్ప ఆశావాదంతో వీడ్కోలు పలుకుతున్నా. బంగ్లాదేశ్‌కు తెరిచి ఉన్న సముద్ర మార్గం పెద్ద వ్యూహాత్మక ఆస్తి. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ద్వారం. కనెక్టివిటీ భవిష్యత్ అభివృద్ధికి కేంద్రబిందువు. అలాగే ప్రాంతీయ సహకారం కింద నేపాల్, భూటాన్, భారత ఈశాన్య ప్రాంతం తో బలమైన సంబంధాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది అని యూనస్ తెలిపారు.

**అనేక పాలనా సంస్కరణల తీసుకొచ్చాం :** తన పాలనలో దాదాపు 130 కొత్త చట్టాలు రూపొందించినట్లు యూనస్ తెలిపారు. పలు చట్టాల్లో సవరణలు చేసినట్లు చెప్పారు. అలాగే 600 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు జారీ చేశారని, అందులో 84శాతం అమలు చేసినట్లు పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకమని కొందరు విమర్శించారని, కార్మిక నిరసనలు కూడా జరిగాయని అన్నారు. అయితే అంతర్జాతీయ పోర్టు నిర్వహణ సౌకర్యాల సామర్థ్యాన్ని ప్రపంచ ప్రమాణాలకు పెంచుతాయని తెలిపారు. పోర్ట్ సామర్థ్యం పెరగకపోతే ఆర్థిక వృద్ధిలో వెనుకబడతామని అన్నారు.

2024 జూలైలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థులు చేపట్టిన ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది. అది కాస్తా తీవ్రరూపం దాల్చి ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమంగా మారింది. ఆందోళనకారులు ప్రధాని నివాసాన్ని ముట్టడించడంతో, ఆగస్టు 5, 2024న షేక్ హసీనా ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసి హుటాహుటిన ప్రాణభయంతో భారతదేశానికి పారిపోయి ఆశ్రయం పొందారు. హసీనా పారిపోయిన తర్వాత నోబెల్ గ్రహీత ముహమ్మద్ యూనస్ నేతృత్వంలో అక్కడ తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. యూనస్ 18 నెలల పదవీకాలంలో దిల్లీతో ఢాకా సంబంధాలు పూర్తిగా క్షీణించాయి. బంగ్లాదేశ్‌లోని మైనారిటీలపై హింస పెరిగింది. అదే సమయంలో పాకిస్తాన్, చైనాలతో సంబంధాల కోసం వెంపర్లాడారన్న అంచనాలు ఉన్నాయి.

దాదాపు 10 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్లో సార్వత్రిక ఎన్నకలు జరిగాయి. ఫిబ్రవరి 12న జరిగిన బంగ్లాదేశ్ 13వ సార్వత్రిక ఎన్నికల్లో (బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ) బీఎన్‌పీ పార్టీ భారీ విజయం సాధించింది. రెండు దశాబ్దాల విరామం తర్వాత ఆ పార్టీ బంగ్లాదేశ్‌లో తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. మంగళవారం నూతన ప్రభుత్వం కొలువుదీరనుంది. బంగ్లాదేశ్ నూతన ప్రధానిగా బీఎన్పీ ఛైర్మన్ తారిఖ్ రెహమాన్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆయనతో కొత్తగా ఎన్నికైన ఎంపీలు, అలాగే క్యాబినేట్ మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బంగ్లాదేశ్ పార్లమెంట్ హౌస్‌లోని సదరన్ ప్లాజాలో ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. దీనికి భారత్ తరఫున లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా హాజరుకానున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి బీఎన్‌పీ ఆహ్వానం పంపినప్పటికీ, భారత పర్యటనలో ఉన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్‌తో మోదీ భేటీ కానున్నారు. దీంతో ఆయన స్థానంలో ఓంబిర్లా ఢాకా వెళ్లారు. భారత్తో 13 దేశాల అధినేతలను కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు.




## మంత్రి ఆదేశాలను అమలు చేయండి

- కేబుల్ చానెల్స్‌కు ఐ అండ్ పీఆర్‌లో అక్రిడిటేషన్స్ ఇవ్వండి
- కమిషనర్ ప్రియాంకకు టీయూ డబ్ల్యూ జే, కేబుల్ జర్నలిస్టుల జేఏసీ నేతల విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేబుల్ చానెల్స్‌కు గతంలో లాగే ఐ అండ్ పీఆర్ లో అక్రిడిటేషన్ కార్డులు ఇస్తామని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్ ప్రియాంక హామీ ఇచ్చారు. సవరించిన జీ.ఓ లో సైతం కేబుల్ చానెల్స్ కు జరిగిన అన్యాయాన్ని టీయూ డబ్ల్యు జే, కేబుల్ చానెల్స్ జేఏసీ నేతలు కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా ఆమె సానుకూలంగా స్పందించారు. జీ.ఓ 239 లో కేబుల్ చానెల్స్ కు ఇచ్చిన అక్రిడిటేషన్స్ వివరాలను ఈ సందర్భంగా యూనియన్ నేతలు కమిషనర్ కు వివరించారు. కేబుల్ ఛానెల్స్ కు జరుగుతున్న అన్యాయాన్ని టీయూ డబ్ల్యు జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతీ సాగర్ క్షుణ్ణంగా వివరించారు. గతంలో ఇదే విషయాన్ని సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా పాత జీ ఓ ప్రకారం కేబుల్ జర్నలిస్టులకు కార్డులు ఇస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని కమిషనర్ కు తెలిపారు. దీంతో స్పందించిన కమిషనర్ ఇదే విషయాన్ని మరో మారు మంత్రితో చర్చించి న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. 15 సంవత్సరాల జర్నలిస్టుగా అనుభవం కలిగిన ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు కూడా ఫ్రీ లాన్స్ జర్నలిస్టులుగా అవకాశం కల్పించాలని,ప్రస్తుతం కేవలం ప్రింట్ మీడియా వారికి మాత్రమే ఈ అవకాశాన్ని కల్పిస్తున్నారని కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఈ విషయంలో కూడా సానుకూలంగా స్పందించిన కమిషనర్ తప్పకుండా వారికి కూడా అవకాశం కల్పిస్తామన్నారు. అక్రిడిటేషన్స్ జారీలో కేబుల్ చానెల్స్ కు న్యాయం చేసేలా త్వరలో సవరణలు చేస్తామని కమిషనర్ ప్రియాంక స్పష్టం చేశారు. కమిషనర్ ను కలిసిన వారిలో టీయూ డబ్ల్యు జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, తెంజు ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, టీయూ డబ్ల్యు జే కోశాధికారి పి.యోగనంద్, కేబుల్ చానెల్స్ జేఏసీ నేతలు కడకంచి వెంకటేష్, హెచ్.వి చలపతి రాజు, దేవేందర్, భరత్, అరవింద్ తదితరులు ఉన్నారు.

## జస్టిస్ ఫర్ వర్షిణి
## రాష్ట్ర గవర్నర్‌కి డిబిఎంఎఫ్ ఫిర్యాదు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దళిత విద్యార్థిని జి వర్షిణి మృతికి బాద్యుల ను అరెస్ట్ కు చర్య తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గౌర్నర్ గారికి పిర్యాదు చేయడం జరిగిందని దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇటీకాల గణేష్ తెలిపారు నేడు వర్షిణి తల్లి జి మాలతీ, మరియు కుటుంబ సభ్యుల తో రాజ్ భవన్ పెషికి ఒక వినీతి పత్రం ఇవ్వడం జరిగింది అన్నారు ఈ సందర్బంగా ఇటీకాల గణేష్ స్థానిక మీడియా వారికి తెలియ జేస్తూ జనవరి 8తరికినా సికింద్రాబాద్ మారేడు పల్లి లో ని =,ఎం ఆర్, ఎం ఆర్ బాలికల కళాశాలలో చదువుతున్న వర్షిణి పట్ల ఆ కళాశాలకు చెందిన టీచర్స్ డా, మధుర హిమబిందు, శ్రీ లక్ష్మి, ప్రిన్సిపాల్ డీ నాగరాణి చేసిన మానసిక ఒత్తిడి కుల వివక్షత చర్యలు మూలంగానే వర్షిణి మృతి చెందింది అన్నారు, తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ కమిషనర్ గాని =జీణ,డ,ణ×జూ ,గాని ఎటువంటి చర్యలు తీసుకోలేదని, కళాశాలలో ఘటన జరిగిన సీసీ ఫుటేజ్ ఆధారాలు లేకుండా కళాశాల ప్రిన్సిపాల్ డీ, నాగరాణి ప్రయత్తిస్తున్నారు అని ఆరోపించారు ,ఈ కేసు లో మారేడు పల్లి పోలీస్ లు సక్రమంగా విచారణ చేయకుండా అదంతారంగా ఈ కేసు ను మల్కాజ్గిరి పోలీస్ స్టేషన్ కు ఎందుకు బదిలీ చేసారు అని అడిగారు ఈ కేసు పై తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీ, నగర పోలీస్ కమీషనర్ ,ఇంటర్మీడియట్ బోర్డు కమీషనర్లకు, రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ కు పిర్యాదు చేసిన రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రాకపోవడం దళితుల పట్ల కుల వివక్షతేనాని అన్నారు, ఈ కేసు ను గవర్నర్ వారి దృష్టికి తీసుకొచ్చాం అన్నారు దళిత విద్యార్థి ని మృతుకి బాధ్యలు అయినా వారిని వాలా విధుల నుండి డిస్మిస్ చేయాలనీ అలాగే, వారిని తక్షణమే అరెస్ట్ చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వం ని ఇటీకాల గణేష్ డిమాండ్ చేసారు. .మృతి ని కి కోర్ట్ రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని ప్రభుత్వనికి. విజ్ఞప్తి చేసారు. వర్షిణి కి న్యాయం జరిగేంతవరకు( ఐదీూఖీ )ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం అని తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇటీకాల గణేష్ ప్రకటించారు. .ఈ కార్యక్రమం లో హై కోర్ట్ అడ్వాకేట్ పి, మోహన్ రావు, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ బర్త్ డే వేడుకలు




హైదరాబాద్ఃతెలంగాణ రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్, యువ నాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్ ల ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు లు అతిథులుగా హాజరయ్యారు. కేసీఆర్ గారి 72 వ జన్మదినాన్ని పురస్కరించుకుని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ లు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ లతో కలిసి 72 కిలోల భారీ కేక్ ను కట్ చేశారు. అనంతరం కేసీఆర్ నాయకత్వం లో తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణ ఉద్యమం నేపథ్యంతో రూపొందించిన పాటలు, డాక్యుమెంటరీ ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి గా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ గారికి దక్కుతుందని చెప్పారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రచారం చేయలేదని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించిన, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడిన చెప్పుకోదగ్గ ఫలితాలు కాంగ్రెస్ పార్టీ సాధించలేదని విమర్శించారు. మూడేళ్ళ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని అన్నారు. మాకు మీరు చాలా నేర్పించారని, మేము అధికారంలోకి వచ్చాక అమలు చేస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ జన్మదిన వేడుకలలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, మీాజ దాసోజు శ్రవణ్, తెలంగాణ భవన్ ఇంచార్జి రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమ కారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపికి కార్యకర్తలే బలం

- మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి బలపడింది
- భవిష్యత్తులో రాష్ట్రంలో బిజెపిదే అధికారం
- రాష్ట్రంలో ఇతర పార్టీలు కుటుంబ పార్టీలుగా మారాయి
- బిజెపి మహాభియాన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన రామచందర్ రావు
- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పోలింగ్ బూత్ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ప్రతి కార్యకర్తను సిద్ధాంతపరంగా రాజకీయంగా, సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ శిక్షణ మహాభియాన్–2026 నిర్వహించబడుతోందన్నారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ శిక్షణ మహాభియాన్–2026 రాష్ట్ర స్థాయి కార్యశాల మంగళవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అధ్యక్షతన విజయవంతంగా జరిగింది. పోలింగ్ బూత్ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ప్రతి కార్యకర్తకు శిక్షణ అందించే అతి పెద్ద రాజకీయ శిక్షణ కార్యక్రమంలో ఈ కార్యశాల జరిగింది. ఈ శిక్షణ శిబిరంలో పార్టీ సిద్ధాంతాలపై నాయకులు, కార్యకర్తలకు లోతైన అవగాహన కల్పించడంతో పాటు, దేశంలోని తాజా రాజకీయ పరిణామాలు, సమకాలీన అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అలాగే, సైద్ధాంతిక సాధికారతను పెంపొందిస్తూ, సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయడానికి చేపట్టవలసిన కార్యాచరణ ప్రణాళికలను సవివరంగా వివరించారు.
ఈ కార్యశాలలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్, పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ అభయ్ పాటిల్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా. ఎన్.గౌతం రావు, వీరేందర్ గౌడ్, వేముల అశోక్, రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు అమర్ నాథ్ సారంగుల, రాష్ట్ర పదాధికారులు, బిజెపి జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రభారీలు, తదితులు పాల్గొన్నారు. తెలంగాణలో జరిగిన మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు స్పష్టమైన నిదర్శనం అని అన్నారు. ఈ ఎన్నికల ఫలితాల్లో చైర్మన్, మేయర్, డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్ వంటి కీలక పదవులన్నింటిలో కూడా భారతీయ జనతా పార్టీ మంచి ఫలితాలను సాధించడం గర్వకారణం అని అన్నారు. నారాయణపేటలో చైర్ పర్సన్ పదవిని సాధించిన మన పార్టీ నాయకులు ఎంతో కష్టపడి ఆ బాధ్యతను గెలుచుకున్నారు. వారికి కూడా నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఇక దేశమంతా దృష్టి సారించిన భైంసాలో ఇన్నాళ్లు "ఇది మా గడ్డ" అని చెప్పుకున్న వారి అహంకారాన్ని బద్దలుకొట్టి, భారతీయ జనతా పార్టీ అక్కడ విజయపతాకాన్ని ఎగరవేయడం చారిత్రాత్మక విజయం. ఆ విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికీ నేను అభినందనలు తెలిపారు..ఇంతటితో ఆగకుండా, కార్యకర్తలందరూ కష్టపడి పార్టీకి అనుకూల వాతావరణాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్మించారన్నారు. ఈ విజయాలు కేవలం ఎన్నికల ఫలితాలు మాత్రమే కాదు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీకి అనుకూలమైన రాజకీయ వాతావరణాన్ని నిర్మించడంలో మన కార్యకర్తలు సాధించిన విజయం. ప్రజల్లోనే కాదు, కార్యకర్తల్లో కూడా "తెలంగాణలో బీజేపీనే ప్రత్యామ్నాయం" అనే విశ్వాసం బలపడిందన్నారు. ఇటు భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఎదిగింది. దాదాపు 14 కోట్ల సభ్యత్వంతో పార్టీ విస్తృతమైన బలాన్ని సంపాదించింది. కానీ ఇది కేవలం 14 కోట్ల సభ్యత్వం మాత్రమే కాదు మన అసలైన బలం కార్యకర్తలు అని అన్నారు. బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు, రాష్ట్రాల నుంచి జాతీయ స్థాయి వరకు.. మన పార్టీలో ప్రతి ఎన్నిక, ప్రతి ప్రక్రియ పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలోనే జరుగుతుందన్నారు. ఇతర పార్టీలను చూస్తే అవి ఎక్కువగా కుటుంబ పార్టీలుగా ఉన్నాయి. వారికి స్పష్టమైన సిద్ధాంతాలు ఉండవు. అధికారం సాధించడమే వారి ఏకైక ధేయం. స్వాతంత్ర్యం తర్వాత భారతీయ జనసంఘ్ గా ప్రారంభమైన ప్రయాణం, ఎన్నో అవరోధాలను దాటుతూ, త్యాగాలతో ముందుకు సాగింది. 1980లో భారతీయ జనతా పార్టీగా ఏర్పడిన తరువాత కూడా, కేరళ వంటి రాష్ట్రాల్లో మన స్థితి అత్యంత కఠినంగా ఉండేది. ఆ కాలంలో కమ్యూనిస్టులు పాలించిన కొన్ని రాష్ట్రాల్లో బిజెపి కార్యకర్తలపై దాడులు, హత్యలు జరిగినా కూడా, పార్టీ తన సిద్ధాంతాన్ని, దేశభక్తిని ఎప్పటికీ వదల్లేదు. అలాంటి త్యాగాల పునాదిపైనే నేడు భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా నిలిచిందన్నారు. ఈ శిక్షణ మహాభియాన్ ఉద్దేశం ప్రతి కార్యకర్తను సిద్ధాంతపరంగా దృఢంగా తయారు చేయడం, రాబోయే ఎన్నికలకు సంస్థాగతంగా సిద్ధం కావడం, అలాగే తెలంగాణలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకువెళ్లడం జరిగిందన్నారు.



# తమాషా నడవదు.. తడాఖా చూపిస్తాం

- ఈ నెల 20న రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు-
- దీక్షలు, నిరసనలు చేపడతాం
- ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు పెట్టకపోతే తీవ్ర పరిమాణం
- 14 సంఘాలు హెచ్చరిక
- బీసీలను ఇంకెన్ని సార్లు మోసం చేస్తారు చూపిస్తాం తడాఖా అంటూ బీసీ నేత, ఎంపీ ఆర్ కృష్ణయ్య హెచ్చరిక

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీల రిజర్వేషన్లపై తమాషాలు నడవవని ఇకపై తడాఖా చూపిస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు.బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా పాత పద్దతిలో 17% తగ్గించి ఎన్నికలకు పోతే తీవ్ర పరిణామాలు మరియు రాష్ట్రంలో యుద్ధం జరుగుతుందని 14 బి.సి సంఘాలు హెచ్చరించాయి. ఏం తమాషాగా ఉందా - 42 శాతం కు పెంచకుండా ఎన్నికలకు వెళిత మంత్రులను తిరగనివ్వం. బీసీలను తక్కువ అందనా వేయొద్దని 14 బి.సి సంఘాలు హెచ్చరించాయి. ఈరోజు జరిగిన 14 బీసీ సంఘాలు జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డా. అరుణ్ కుమార్ అధ్యక్షతన ఒక హోటల్ లో సమావేశమై ప్రభుత్వ వైఖరి, భవిష్యత్తుపై ఆందోళన కార్యక్రమంపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వం బలవంతంగా 23న ఎన్నికల నోటిఫికేషన్ వేయడాన్ని తీవ్రంగా అభ్యంతం తెలుపుతూ ఈ నెల 20న రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు – దీశాలు– నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. గత ఒక సంవత్సరం నుంచి 100 సార్లుకు పైగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు, ధర్నాలు, ర్యాలీలు, నిరాహార దీక్షలు, కుల సంఘాల సమావేశాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, సర్యా గ్రహ దీక్షలు, దర్మదీక్షలు, న్యాయ పోరాట దీక్షలు చివరకు రాష్ట్రస్థాయి బంద్ జరిపాం. అయినా ప్రభుత్వం ఉద్యమాలను స్పందించకుండా ఉద్యమాలు గుర్తించకుండా గుడ్డిగా బలవంతం గా బీసీలకు అన్యాయం చేస్తూ ముందుకు వెళుతుంది. దీనిని ఎట్టి పరిస్థితిలో సహించమని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. పైగా బీసీ సంఘాలను నాయకులను బెదిరించి, హెచ్చరించి ఉద్యమాలను తమదారుకి తెచ్చుకుంటూ ఉద్యమాలు నీరు గార్చడానికి కుట్రలు చేస్తుంది. దీనిని ఎట్టి పరిస్థితులలో సహించమని హెచ్చరించారు. ఉద్యమం బీసీ వాదం ప్రజలలోకి వెళ్తుంది. ఎవరు ఆపినా ఆగదని దీనిని ప్రజలే ముందుకు నడిపిస్తారని హెచ్చరించారు.
స్థానిక సంస్థల రిజర్వేషన్లు విషయంలో మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా కోర్టులలో బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయి. కానీ ఆ రాష్ట్రాలలోని బీసీలు తిరగబడలేదు. కానీ మన రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరపడం బి.సి ఉద్యమం పల్లె పల్లెకు వెళ్ళింది. ఇంటింటికి వెళ్ళింది. ఇది ప్రజా ఉద్యమంగా మారిందని దీనిని ఎవరు అడ్డుకోలేదని అన్నారు. రాజకీయ పార్టీల ద్వంద వైఖరిపై ధ్వజం.
కోర్టులో కేసు యుండగా ఎలా ఎన్నికలకు వెళ్తారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా బిసి వ్యతిరేక వైఖరితో అణిచి పెడుతుంటే రాజకీయ పార్టీలన్నీ ప్రత్యక్ష పాత్ర వహిస్తున్నాయి. ద్వంద వైఖరి అవలంబిస్తూ న్యాయంమైనదని బీసీలందరూ చివరి పోరాటంకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు 42 శాతం సాధించకపోతే భవిష్యత్తులో ఎప్పుడూ రాదని హెచ్చరించారు. ఒకవైపు హైకోర్టులో కేసు నడుస్తుంది. కోర్టు తీర్పు రాకముందే అదరా - బదలాగా ఎన్నికలకు వెళ్లవలసి అవసరం ఏముంది. కేసు 100% బీసీల పక్షాన రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా, న్యాయబద్ధంగానే ఉంది. కేసు బీసీల పక్షాన వస్తుందని భయపడి 17 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ బీసీలకు అన్యాయం చేయ తలబెట్టారని విమర్శించారు.

# రాష్ట్రంలో బీసీల రాజకీయ శకం ప్రారంభమైంది

- పల్లెల్లోనే కాదు పట్టణాలలోనూ బీసీల సత్తా చాటాం
- పల్లె నుండి పట్నం దాకా బీసీ వాదం బలపడింది
- మున్సిపల్ చైర్మన్‌లుగా బీసీలకు 61% దక్కడం బీసీల పోరాట ఫలితమే
- బీసీలకు దామాషా ప్రకారం చైర్మన్‌లుగా అవకాశం కల్పించిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపికి ధన్యవాదాలు
- ఓసి నాయకుడు పోలాకి రామారావు జనాభా ప్రకారం ఎవరి వాటా వారికి ఇవ్వాలని డిమాండ్ చేయాలి
- పేద ఓసీలకు బీసీలు వ్యతిరేకం కాదు ఆధిపత్యం చేసే వాళ్లకు మాత్రమే వ్యతిరేకం
- బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ చైర్మన్ లుగా బీసీలకు 62% అవకాశం దక్కడం బీసీల సుదీర్ఘ పోరాట ఫలితమేనని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం బీసీ జేఏసీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మొదటినుండి తాము చేసిన పోరాటం మూలంగానే పల్లెల్లోనే కాదు పట్టణాల్లో కూడా బీసీ భావజాలం బలపడిందని అందుకు ఇప్పటివరకు జరిగిన సర్పంచ్ మున్సిపల్ ఎన్నికలే ఫలితాలే నిదర్శనమని ఆయన అన్నారు గ్రామ సర్పంచులుగా బీసీలు 53% కాగలిగారని, ఇదే సమయంలో పట్టణాలలో కూడా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీసీలు 61% గెలుపొందడం రోజురోజుకు బీసీలలో పెరుగుతున్న రాజకీయ చైతన్యమేనని ఆయన అన్నారు. 35 మున్సిపాలిటీలలో బీసీ రిజర్వేషన్లతో పాటు జనరల్ స్థానాలలో కూడా 31 మంది మున్సిపల్ చైర్మన్ లు కాగలిగారని గతంలో లేని విధంగా మొత్తంగా చూసుకుంటే 62 శాతం మున్సిపల్ చైర్మన్ లు బీసీలకు అవకాశం దగ్గడం చారిత్రాత్మక విజయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి 52 మంది బిఆర్ఎస్ పార్టీ నుండి 11మంది, బిజెపి నుండి ఒకరు, ఇతరులు ఇతరులు ఇద్దరు మొత్తంగా చూసుకుంటే 66 మంది బీసీలు చైర్మన్ పదవులు దక్కాయని ఆయన తెలిపారు. మేయర్ లుగా బిసి రిజర్వేషన్ ద్వారా ముగ్గురికి అవకాశం వస్తే, నిజామాబాద్ మేయర్ గా జనరల్ స్థానంలో బీసీ మహిళకు పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు, మేయర్ నేను కాకుండా ఏడుగురు బీసీలకు మున్సిపల్ చైర్మన్ లుగా అవకాశం కల్పించిన మహేష్ కుమార్ గౌడ్ గారికి బీసీ సమాజం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో 18 మున్సిపల్ చైర్మన్ లకు గాను 16 మంది బీసీలకు అవకాశం కల్పించడం హర్షనీయమన్నారు కాగా ఖమ్మం జిల్లాలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు బీసీ రిజర్వేషన్ ఉన్న ఇల్లందు మున్సిపాలిటీ తప్ప అన్ని మున్సిపాలిటీలో అగ్రకులాలకే చైర్మన్ పదవులు కట్టబెట్టడం చాలా బాధాకరమన్నారు. రాష్ట్రంలో బీసీల రాజకీయ శకం ఆరంభమైందని ప్రతి ఎన్నికల్లోను బీసీలు ఓటు చైతన్యంతో సామాజిక రాజకీయ సునామిని కొనసాగిస్తున్నారని, ఒకవైపు 42 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడుతూనే ఇంకొక వైపు ఎన్నిక వచ్చిన ఓటు ఆయుధంతో జనాభా ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం దక్కే వరకు బీసీల రాజకీయ పోరాటం ఆగదన్నారు. ఇక ఓసీలను జాజుల శ్రీనివాస్ గౌడ్ కించపరుస్తున్నాడని, జనరల్ స్థానాలు అంటే రెడ్డి రావులకు రిజర్వేషన్ కాదని అంటున్నాడని ఓసి సంఘం నాయకుడు పోలాకి రామారావు ఓసి సమాజానికి క్షమాపణ చెప్పాలని కోరడం విడ్డూరంగా ఉందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు పేద ఓసీలకు తాము ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యతిరేకం కాదని, బీసీలకు రావలసిన రాజకీయ వాటాను తన్నుకపోతున్న ఆధిపత్య కులాలకు మాత్రమే తాము వ్యతిరేకమని ఎవరినీ తాము కించపరచలేదని జనరల్ స్థానాలు అనగానే రెడ్డి రావులు అని రిజర్వేషన్ అన్నట్టుగా వివరిస్తున్నారని జనరల్ స్థానాల్లో కూడా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు కూడా అర్హులేనని నేను చెప్పానే తప్ప ఓసి సమాజాన్ని కించ పరచలేదని ఆయన అన్నారు ఓసి నాయకుడు రామారావుకు సమాజం పట్ల చిత్తశుద్ధి ఉంటే తెలంగాణలో జరిగిన కులగన లెక్కల ఆధారంగా వార్డు మెంబర్ నుండి ముఖ్యమంత్రి పదవి దాకా ఎవరి వాటా వారికి తగ్గాలని డిమాండ్ చేయాలని శ్రీనివాస్ గౌడ్ హితవు పలికారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, కో చైర్మన్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్, విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లేపల్లి స్వామి, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కొప్పుల చందు, బండి గారి రాజు, వెంకట్, అంజమ్మ, నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.




# మీరు పోలీసులా? అధికార పార్టీకి తొత్తులా?

- బీజేపీ, కాంగ్రెస్ కలయిక బట్టబయలు..
- ఆర్.ఎస్ ప్రవీణ్ ఫైర్

హైదరాబాద్ : తెలంగాణలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తెలంగాణ భవన్ లో మంగళవారం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ దొంగల, రాబందులు పాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. బండి సంజయ్ రేవంత్ రెడ్డికి ప్రొటెక్షన్, బీజేపీకి రేవంత్ రెడ్డి ప్రొటెక్షన్ బట్ట బయలు అయిందన్నారు. రాష్ట్రంలో అసలు ఎలక్షన్ కమిషన్ ఉందా? అంటూ ప్రశ్నించారు. ఇదే విషయంపై తెలంగాణ ప్రజలకు అనుమానం కలుగుతుందన్నారు. ఒకటే సీటు వచ్చిన కాంగ్రెస్ కు ఆమన్ గల్ లో బీజేపీ మద్దతు ఇచ్చిందని, ఇది వారి ఇద్దరి అక్రమ కలయిక అని ఆర్.ఎస్ ప్రవీణ్ మండిపడ్డారు. దేశంలో మోడీ, తెలంగాణలో రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారని ఆరోపించారు. క్యాతనపల్లి మున్సిపాలిటిని అక్రమంగా కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని మంత్రి వివేక్ వెంకటస్వామి కుట్ర చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ కు స్పష్టమైన కోరం ఉన్నప్పటికీ అధికారులు వాయిదా వేశారని, స్టేట్ ఎలెక్షన్ కమిషన్ ఉన్నది దేనికి అని ప్రశ్నించారు.అధికార పార్టీకి పోలీసులు తొత్తులుగా మారుతున్నారని ఆర్.ఎస్ ప్రవీణ్ విమర్శించారు. తొర్రూరు మున్సిపాలిటీలో ఎంపీ కడియం కావ్య ఎక్స్ అఫిషియో ఓటు వేశారన్నారు. రెండు చోట్ల ఎక్స్ అఫిషియో ఓటు రిజిస్టర్ చేసుకుందని, ఆమెకు వరంగల్ ఎంపీగా కడియం కావ్య కొనసాగే నైతిక అర్హత లేదని వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రెండు చోట్ల ఎక్స్ అఫిషియో ఓటు నమోదు చేసుకోవడం ఏంటి? ఇదెక్కడి ప్రజాస్వామ్యం? అని మండిపడ్డారు. ఎమ్మెల్సీ దండే విఠల్ రెండు చోట్ల ఎక్స్ అఫిషియో ఓటు రిజిస్టర్ చేసుకున్నాడని ఆర్.ఎస్ ప్రవీణ్ ఆరోపించారు. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ మొదటి నుంచి డ్రామాలు చేస్తుందన్నారు. బండి సంజయ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్ లా ఒకరికొకరు రక్షణగా ఉంటున్నారన్నారు. పోలీసుల పాత్రపై ఎంక్వైరీ చేయాలని కోరారు. జనగాంతోపాటు ఇతర మున్సిపాలిటీల్లో జరిగిన చైర్మన్ల ఎంపికపై విచారణ చేయాలన్నారు. జనగాం కౌన్సిల్ ఆఫీస్ లోకి పోలీసులు వెళ్లడం అక్రమం అన్నారు. పార్లమెంట్ , అసెంబ్లీ హాల్లోకి పోలీసులు అలానే వెళ్తారా? అని ఆర్.ఎస్. ప్రవీణ్ నిలదీశారు. ఇది అణిచివేతకు, తిరుగుబాటుకు నాంది పలుకుతుందన్నారు. ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ కౌన్సిలర్ ఆరోగ్యం భాగలేక ఇంట్లో ఉంటే కిడ్నాప్ అయ్యాడని ఫిర్యాదు చేశారని, ఎంతటి హాస్యాస్పదమో అర్థమవుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికలో జరుగుతున్న పరిణామాల పై స్టేట్ ఎలెక్షన్ కమిషన్ కు పిర్యాదు చేస్తామన్నారు.

# బీఆర్ఎస్ -- బీజేపీ పొత్తు బహిర్గతం..

హైదరాబాద్ః అంగన్ వాడీ కేంద్రాల నిర్వహణలో రాజకీయ జోక్యాన్ని పెంచేలా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న అంగన్ వాడీలను గ్రామ పంచాయతీల కిందకు తీసుకురావడం సరికాదని ఆమె స్పష్టం చేశారు. అంగన్ వాడీ టీచర్లు ప్రభుత్వానికి వెన్నుముకగా నిలుస్తున్నారని కొనియాడారు. గర్భిణులు అలాగే చిన్న పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ కీలక పాత్ర పోషిస్తున్న వారిపై ఒత్తిడి పెంచవద్దని కోరారు. ఆరు నుండి తొమ్మిది నెలలుగా వేతనాలు నిలిపివేయడం అన్యాయమని మండిపడ్డారు. సంక్షేమ పథకాల కోసం అంగన్ వాడీలు ఇంకా ఆశా కార్యకర్తల జీతాలను ఆపడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే వారికి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు.
రాష్ట్రంలో బీఆర్ఎస్ ఇంకా బీజేపీ పార్టీల మధ్య ఉన్న అంతర్గత పొత్తు మున్సిపల్ ఎన్నికల ద్వారా బయటపడిందని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ తో పాటు నారాయణపేటలో బీఆర్ఎస్ గైర్హాజరు కావడం వల్లే బీజేపీకి పదవులు దక్కాయని వివరించారు. ఈ రెండు పార్టీల మధ్య ఉన్న అవగాహన మున్సిపల్ చైర్మన్ ఎన్నికలతో తేటతెల్లమైందన్నారు. తన గత వ్యాఖ్యలు నిజమని నేడు రుజువైందని ఆమె పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలే సాక్ష్యం, కవిత సంచలనం

మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం అలాగే పెన్షన్ల పెంపుతో పాటు కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కవిత నేతృత్వంలో తెలంగాణ జాగృతి బృందం బేగంపేటలోని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ ను ముట్టడించింది. భారీ సంఖ్యలో తరలివచ్చిన మహిళలతో ఆ ప్రాంతం ఉద్రిక్తంగా మారింది. పోలీసులు ఆందోళనకారులను అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. అనంతరం పోలీసులు కవితను ఇతర నాయకులను లోపలికి అనుమతించారు. ప్రజావాణి స్పెషల్ ఆఫీసర్ దివ్యా దేవరాజన్ ను కలిసి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పూర్తిస్థాయి బడ్జెట్ లో మహిళల పథకాలకు నిధులు కేటాయించాలని గట్టిగా కోరారు.
రైతులకు కేవలం సన్నవడ్లకే బోనస్ ఇస్తూ ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శించారు. ఎన్నికల హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు అలాగే యువతకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే రానున్న రోజుల్లో అసెంబ్లీతో పాటు సెక్రటేరియట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రజాభవన్ లో తమ కార్యకర్తల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును తప్పుబట్టారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని స్పష్టం



చేశారు. బడ్జెట్ సమావేశాల నాటికి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని కల్వకుంట్ల కవిత ప్రకటించారు.



# మున్సిపాలిటీలలో పాగాలు

# భళారే విచిత్రాలు




**ఓడిన ప్రజలు... గెలిచిన పార్టీలు**

**పడకేసిన సిద్ధాంతాలు.. పంచుకున్న పదవులు!**

**హంగ్ మున్సిపాలిటీల్లో అన్ని పార్టీల హైడ్రామాలు**

**సిద్ధాంతాలు మరిచి పంచుకున్న పదవులు!**

**అధికారమే పరమావధిగా కొనసాగుతోంది తెలంగాణ రాజకీయాలు కొనసాగుతున్నాయి. రాజకీయ విలువలను కాలగర్భంలో కలిపి అధికార పదవి కోసమే అన్ని రాజకీయ పార్టీల నేతలు వెంపర్లాడుతున్నారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనం తీర్పు ఒకలా ఉంటే.. పదవుల పంపకం మరోలా ఉంది. అసలైన రాజకీయ చదరంగం ఏమిటో చూపించాయి. ఎన్నికల ఫలితాలు వచ్చిన తీరు, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎంపిక కోసం జరిగిన హైడ్రామా చూశాక రాజకీయాల్లో నైతికత కంటే వ్యూహాలకే విలువెక్కువ అని మరోసారి ప్రూవ్ అయింది. ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాని హంగ్ మున్సిపాలిటీల్లో రాజకీయం పరాకాష్టకు చేరింది. మొత్తం ఫలితాన్నే మార్చేసింది. రాజకీయం అంటే ఏమిటో చూపించింది.**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనం తీర్పు ఒకలా ఉంటే.. పదవుల పంపకం మరోలా ఉంది. అసలైన రాజకీయ చదరంగం ఏమిటో చూపించాయి. ఎన్నికల ఫలితాలు వచ్చిన తీరు, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎంపిక కోసం జరిగిన హైడ్రామా చూశాక రాజకీయాల్లో నైతికత కంటే వ్యూహాలకే విలువెక్కువ అని మరోసారి ప్రూవ్ అయింది. ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాని హంగ్ మున్సిపాలిటీల్లో రాజకీయం పరాకాష్టకు చేరింది. మొత్తం ఫలితాన్నే మార్చేసింది. రాజకీయం అంటే ఏమిటో చూపించింది. ఇందుకు.. ఎగ్జాంపుల్స్ చాలానే ఉన్నాయ్. మెట్‌పల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్, బీజేపీ పొత్తు పెట్టుకున్నాయి. ఇస్నాపూర్‌లో రాజకీయ మలుపు తిప్పాయి. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలో గల ఇస్నాపూర్ మున్సిపాలిటీ మున్సిపల్ ఛైర్మన్ పదవి కాంగ్రెస్ దక్కించుకోగా, వైస్ ఛైర్మన్ పదవి బీజేపీని వరించింది. నర్సాపూర్ మున్సిపాలిటీలోనూ సేమ్ సీన్. కాంగ్రెస్‌కు మ్యాజిక్ ఫిగర్ దక్కకపోవడంతో చేసేదేమీ లేక బీజేపీతో చేతులు కలిపింది. పదవులను పంచుకుంది. కాంగ్రెస్‌కు ఛైర్మన్, బీజేపీకి వైస్ ఛైర్మన్ పోస్టు దక్కింది. నారాయణపేటలో బీఆర్ఎస్ హాజరవకపోవడంతో బీజేపీ ఛైర్మన్ పీఠం దక్కించుకుంది. కరీంనగర్ కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ తటస్థంగా ఉండటంతో మేయర్ పీఠం బీజేపీకి దక్కింది. ఇస్నాపూర్‌లో బీజేపీ.. బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపింది. ఎంపీ రఘునందన్ ఎక్స్అఫీషియో మెంబర్‌గా ఓటు వేయడంతో బీఆర్ఎస్‌కు ఛైర్మన్ పీఠం దక్కింది.

## రాష్ట్రంలో కుస్తీ.. మున్సిపాలిటీల్లో దోస్తీ!




ఇక నిజామాబాద్ కార్పొరేషన్‌లో మరీ విచిత్రం. ఎంఐఎం, బీఆర్ఎస్ మద్దతుతో మేయర్ పీఠం కాంగ్రెస్ కైవసం అయింది. ఆదిలాబాద్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం, స్వతంత్రుల మద్దతుతో.. కాంగ్రెస్ రెబల్ అభ్యర్థికి మున్సిపల్ ఛైర్మన్ పీఠం దక్కింది. భైంసాలో ఎంఐఎంకి కాంగ్రెస్ షాకిచ్చింది. బీజేపీ, ఎంఐఎం, కాంగ్రెస్, స్వతంత్ర అభ్యర్థుల మద్దతుతో.. ఇండిపెండెంట్ అభ్యర్థి ఛైర్మన్ అయ్యారు. కామారెడ్డిలో బీఆర్ఎస్ మద్దతుతో.. కాంగ్రెస్ ఛైర్మన్ పీఠాన్ని దక్కించుకుంది. గద్వాల్‌లో బీజేపీ కౌన్సిలర్లు హాజరవకపోవడంతో కాంగ్రెస్ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంది. ఇక ఆమన్‌గల్, నర్సాపూర్, అలియాబాద్, మెట్‌పల్లిలో కాంగ్రెస్‌కు మద్దతిచ్చి బీజేపీ వైస్ ఛైర్మన్ పదవులను దక్కించుకుంది. జిన్నారం, ఎల్లంపేట, రాయికల్‌లో బీఆర్ఎస్‌కు మద్దతిచ్చి.. వైస్ ఛైర్మన్ పోస్టులు దక్కించుకుంది. రాష్ట్ర స్థాయి రాజకీయాల్లో కుస్తీకి దిగే పార్టీలన్నీ కిందిస్థాయి మున్సిపాలిటీల్లో ఈ రకమైన దోస్తీని చూసి జనం అవాక్కవుతున్నారు.



### నీటి ప్రవాహంలో నేతల పాత్ర

రాజకీయం ఓ నది అయితే లీడర్లు అందులో నీళ్ల లాంటి వారు. ఎటు వీలైతే అటు ప్రవహిస్తారు. కానీ ఓటర్లు సముద్రం లాంటోళ్లు. నిలకడగా, నిబద్ధతతో ఉండాలి. పార్టీల మాయలో పడి గొంతు చించుకొని అరిచినా, కడుపు కాల్చుకొని తిరిగినా చివరకు వాళ్లూ.. వాళ్లూ ఒక్కటై అధికారాన్ని పంచుకుంటారు. దానిని మనమీదే చెలాయిస్తారు. అందువల్ల జనం ఎన్నుకోవాల్సింది. నాయకుడిని కాదు ప్రజా సేవకుడిని. అదొక్కటే మన చేతుల్లో ఉంది.

### బీఆర్ ఎస్‌వైఖరి బీజేపీకి వరం

ఇటు హంగ్ ఏర్పడిన కరీంనగర్ కార్పోరేషన్ లో బీఆర్ఎస్ తటస్థ వైఖరి ప్రదర్శించింది. ఇదే బీజేపీకి వరంగా మారింది. ఫలితంగా కరీంనగర్ మేయర్ పీఠం బీజేపీకి దక్కింది. మేయర్ ఎన్నిక కోసం నిర్వహించిన బలపరీక్షలో బీజేపీ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. బీజేపీ అభ్యర్థి (కొలగాని శ్రీనివాస్) 34 ఓట్లు సాధించి ఘనవిజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి కేవలం 21 ఓట్లకు మాత్రమే పరిమితమయ్యారు. కార్పొరేషన్‌లో మొత్తం 66 డివిజన్లు ఉండగా బీజేపీ 30 స్థానాలు గెలుచుకోగా, కాంగ్రెస్ 14 స్థానాలు, బీఆర్ఎస్ 9 స్థానాలు, స్వతంత్రులు 8 స్థానాలు, ఎంఐఎం 3 సీట్లు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రెండు స్థానాల్లో విజయం సాధించాయి. ఇక్కడ ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ లభించకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. బీఆర్ఎస్ గైర్హాజరుతో బీజేపీకి మేయర్ పీఠం దక్కింది. 24 ఏళ్లకే మున్సిపల్ ఛైర్మన్ కొన్ని మున్సిపాలిటీల్లో ఆసక్తికర సంఘటనలు జరిగాయి. వికారాబాద్ మున్సిపాలిటీలో 24 సంవత్సరాలకే మున్సిపల్ ఛైర్మన్‌గా తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు గడ్డం అనన్య ఎన్నికయ్యారు. అసలు రేసులోనే లేరు అనుకున్న స్వతంత్ర అభ్యర్థులు ఛైర్ పర్సన్లుగా ఎన్నికయ్యారు. భైంసా మున్సిపాలిటీలో బీజేపీ, ఎంఐఎం, కాంగ్రెస్, స్వతంత్రుల మద్దతుతో స్వతంత్ర అభ్యర్థి తూమెల్ల దత్తాత్రి ఛైర్మన్‌గా, ఖతుజా సిద్ధికి వైస్ ఛైర్ పర్సన్‌గా ఎన్నికయ్యారు. కామారెడ్డి, ఆదిలాబాద్‌లోనూ ఇండిపెండెంట్లుగా మున్సిపల్ ఛైర్ పర్సన్ సీట్లలో కూర్చున్నారు.

### జనం తీర్పు నాయకుల రాజకీయ వ్యూహాల బలి?

జనం తీర్పుని పార్టీలు అపహాస్యం చేస్తున్నాయా? అనే ప్రశ్న ప్రధానంగా తలెత్తుతోంది. ప్రజలు ఒక పార్టీకి పట్టం కడితే.. నాయకులు తమ రాజకీయ స్వార్థం కోసం మరొకరికి మద్దతివ్వడం ఎంతవరకు ధర్మం అన్నదే సామాన్యుడి ప్రశ్న. ఎన్నికైన గంటల వ్యవధిలోనే కండువాలు మార్చే దృశ్యాలు ఈ మున్సిపల్ ఎన్నికల్లో పరిపాటిగా మారాయ్. అధికారం, రాజకీయం ముందు ప్రజాస్వామ్య విలువలు పతనమైపోతున్నాయ్. ఇలాంటి సీన్లు చూశాక అందరిలో తలెత్తుతున్న ప్రశ్న ఒక్కటే జనం వేసిన ఓటుకు ఇక విలువేముంది? అని! ఏదేమైనా.. చివరికి రాజకీయమే గెలిచింది. రాజకీయం తెగిస్తే.. ఎంతటి చిత్ర విచిత్రమైన దృశ్యాలు కనిపిస్తాయో.. తెలంగాణ మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల పోరు మనందరి కళ్లకు కట్టింది. ప్రజాస్వామ్యంలో ఓటర్లు కేవలం.. ఐదేళ్లకోసారి బటన్ నొక్కే రోబోలేననే డౌట్ కూడా వస్తోంది.

### ఎన్నికల తర్వాత అసలు రాజకీయాలు

రాజకీయాల్లో నైతికత కంటే అవకాశవాదం, ప్రజాసేవ కంటే, అధికార దాహమే ఎక్కువగా కనిపిస్తున్న రోజులివి. పార్టీ కోసం రాత్రింబవళ్లు కష్టపడే కార్యకర్తలు, ఆశయాలను నమ్మి ఓటేసే జనం.. చివరికి కేవలం పావులుగానే మిగిలిపోతున్న పరిస్థితి ఇది. మున్సిపల్, కార్పొరేషన్ల ఎన్నికల పర్వం, తర్వాత జరిగిన మేయర్లు, ఛైర్మన్ల ఎంపిక ప్రక్రియ చూశాక సామాన్యుడికి కలిగిన భావన ఒక్కటే. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరు. కేవలం.. రాజకీయ స్వార్థం మాత్రమే శాశ్వతం. పార్టీల సిద్ధాంతాలు, రాజకీయ విలువలు, నాయకుల భావజాలం లాంటివన్నీ.. కేవలం కరపత్రాలకే పరిమితమయ్యాయ్. గోడల మీద రాసే స్లోగన్లుగానే మిగిలిపోయాయి.

### ఓటర్ల విశ్వాసం ఎక్కడ పోయింది?

ఎన్నికల సమయంలో పార్టీ జెండా మోసి, ప్రత్యర్థులతో గొడవలకు దిగి, తమ వ్యక్తిగత జీవితాలను, కడుపు మాడ్చుకొని పార్టీ గెలుపు కోసం కష్టపడే కార్యకర్తల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. పార్టీల హైకమాండ్‌లు.. కేవలం తమ రాజకీయ ప్రయోజనాల కోసం శత్రు పార్టీలతో జతకట్టినప్పుడు, క్యాంప్ రాజకీయాలకు తెరలేపినప్పుడు, ఈ కార్యకర్తల పోరాటం గాల్లో కలిసిపోతోంది. నిన్నటిదాకా తాము విమర్శించిన నాయకుడికే ఇప్పుడు జై కొట్టాల్సిన పరిస్థితులు రావడం ఓ రాజకీయ విషాదం. మెజారిటీ ఉన్నా, లేకపోయినా.. ఎక్స్-అఫీషియో ఓట్లతోనో, ఫిరాయింపులతోనో, తెరవెనుక ఒప్పందాలతోనో పీఠాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా.. పార్టీలు పనిచేస్తున్నాయ్. ఇక్కడ ప్రజాతీర్పు కంటే.. మేనేజ్‌మెంట్ పాలిటిక్స్‌కే ప్రాధాన్యత పెరిగింది. ప్రజలు ఓ పార్టీని నమ్మి ఓటేస్తే, గెలిచిన ప్రజాప్రతినిధులు మరో పార్టీ పంచన చేరడం.. ఓటర్లను అవమానించడమే.

### పార్టీ భక్తి వీడండి.. నాయకుని పనితీరు చూడండి

ప్రతి ఎన్నికల్లో పార్టీల గుర్తులను చూసి ఓటేయడం వల్ల ఆ పార్టీలకు బలం పెరుగుతుందే తప్ప, స్థానికంగా మనకు మేలు జరుగుతుందా? అన్నది.. ప్రశ్నార్థకంగా మారింది. అందుకే ఓటర్ల ఆలోచనా విధానంలో ఇప్పుడు మార్పు రావాలి. పార్టీలు ఎప్పుడూ మారవు. వాటి రాజకీయమే సమయానికి తగ్గట్లుగా, రాజకీయ ప్రయోజనాలకు తగ్గట్లుగా మారుతూ ఉంటుంది. ఈ జమానాకు మారాల్సింది మనమే జనమే. అందుకే ఎన్నుకునేటప్పుడు చూడాల్సింది పార్టీని కాదు నాయకుడిని. పనిచేస్తాడా? లేదా? అందుబాటులో ఉంటాడా? లేదా? అనేదే చూడాలి తప్ప.. పార్టీని చూసి ఓటేస్తే మిగిలేది ఇదే.. కనిపించే సీన్లు ఇవే! అందుకే అభ్యర్థి చరిత్రని, వ్యక్తిత్వాన్ని, స్థానికంగా అందుబాటులో ఉండే గుణాన్ని చూసి ఎన్నుకోవాలి. పార్టీల పట్ల గుడ్డి భక్తిని వీడాలి. మనం ఓటేసిన నాయకుడు దారి తప్పితే.. నిలదీసే ధైర్యం ఉండాలి. రాజకీయాలు.. కుళ్లిపోయాయని మనలో మనమే గొణుక్కుంటే రాజకీయం మారదు. నాయకుల్లో మార్పు రాదు. ఓటు వేసేటప్పుడు మనం చూపే విజ్ఞతే.. రేపటి రాజకీయాలకు దిక్సూచిగా మారుతుంది. పార్టీలు తమ అవసరం కోసం ఎలాగైనా మారతాయ్. కానీ.. ఓటర్లు తమ నైతికతని మార్చుకోవద్దు. ఓటర్లు మేల్కొన్నారు. ఇకపై తమ ఆటలు సాగవనే భయం నాయకుల్లో కలిగినప్పుడే ప్రజాస్వామ్యం నిలబడుతుంది.

### ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్‌ వైస్ ఛైర్మన్‌ పదవులకు స్టే విధించిన కోర్టు

ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికల సందర్భంగా జరిగిన గొడవలతో కోర్టు సుమోటోగ తీసుకొనిఎన్నికలు జరగకుండా స్టే విధించింది. 20 డివిజన్లకు గాను బిఆర్ఎస్ కు ఎక్కువగా కౌన్సిలర్లు గెలుపొందారు. ఆ మున్సిపాలిటీని ఎట్టి పరిస్థితుల్లోనైనా కైవసం చేసుకోవాలని అధికార కాంగ్రెస్ పార్టీ వ్యూహం రచించింది. ఇందులో భాగంగా ఓ కౌన్సిలర్ ను కిడ్నాప్ చేయడంతో కుటుంబ సభ్యులు సైతం మున్సిపల్ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. రాజకీయ పార్టీల మధ్య జరుగుతున్న గొడవ తారాస్థాయికి చేరడంతో మున్సిపల్ ఛైర్మన్ వైస్ ఛైర్మన్ ఎన్నికను తాత్కాలికంగా వైదవేయాలని కోర్టు స్టే విధించింది.

### కొత్తగూడెంలో సిపిఐ కి కాంగ్రెస్ మద్దతు

కొత్తగూడెం మేయర్ పదవీకాలాన్ని చెరో రెండున్నరేళ్లు పంచుకోవడానికి కాంగ్రెస్, సీపీఐ ఒప్పందం చేసుకున్నాయి. ఇదే సీపీఐ క్యాతనపల్లి మున్సిపాలిటీలో మాత్రం భారాసకు మద్దతివ్వాలని నిర్ణయించింది. కామారెడ్డిలో ఆసక్తికర రాజకీయం చోటు చేసుకుంది. కాంగ్రెస్ కు బీఆర్ఎస్ కౌన్సిలర్లు మద్దతు ఇవ్వటంతో మున్సిపల్ చైర్ పర్సన్ గా ఇప్ప ఉమారాణి (కాంగ్రెస్) ఎన్నిక అయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ లో సిపిఐ కి అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వాలనినిర్ణయించింది. ఎన్నికలకు ముందు కమ్యూనిస్టు పార్టీ అయినా కాషాయ పార్టీ అయినా మేమే గెలుస్తామని బల్ల గుద్ది చెబుతారు. ఇక ఎన్నికలు అయిపోయాక అధికారం కోసం ఆరాటపడతారు. కొన్ని దశాబ్దాలుగా ఆడుతున్న రాజకీయ పార్టీ నేతల ఆటలను అరికట్టాల్సిన బాధ్యత ఓటర్ల పైనే ఉంది.

**విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో**
**9391618181.**

## నువ్వా-నేనా పోరు చివరికి చేతులు కలిపిన నేతలు




తెలంగాణలో 116 మున్సిపాలిటీల్లో మెజారిటీ స్థానాలను కాంగ్రెస్ దక్కించుకున్నప్పటికీ, సుమారు 38 మున్సిపాలిటీల్లో ఏ పార్టీకి స్పష్టమైన ఆధిక్యం రాలేదు. దాంతో అసలైన రాజకీయం మొదలైంది. ప్రజలు ఎన్నుకున్న కౌన్సిలర్ల కంటే, ఎమ్మెల్యేలు, ఎంపీలకు ఉండే ఎక్స్-అఫీషియో ఓట్లే కీలకంగా మారాయి. తక్కువ వార్డులు గెలిచిన పార్టీ కూడా ఈ ఓట్ల అండతో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పోస్టులు దక్కించుకున్నాయి. అనేక వార్డుల్లో గెలిచిన స్వతంత్ర అభ్యర్థులు కూడా కింగ్ మేకర్స్‌గా మారారు. పరిస్థితులు కలిసొచ్చి కొన్ని చోట్ల వాళ్లే ఛైర్మన్, వైస్ ఛైర్మన్లుగా ఎన్నికయ్యారు. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరనే సామెతకు.. ఈ మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలే నిదర్శనం. వార్డుల్లో.. నువ్వా-నేనా అంటూ పోటాపోటీగా తలపడిన నేతలంతా ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పీఠాల కోసం చేతులు కలపడం చూసి జనం షాక్ అవుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఇలా పార్టీలన్నీ సిద్ధాంతాలను పక్కన పెట్టి, అధికారం కోసం బహిరంగంగా మద్దతిచ్చుకోవడం చూశాక రాజకీయం ఎప్పుడైనా రంగు మారొచ్చు, ఏమైనా జరగొచ్చనే విషయాలను.. జనం ఇప్పుడిప్పుడే అర్థం చేసుకుంటున్నారు.

న్యూజిలాండ్ VS కెనడా

## న్యూజిలాండ్ విజయం



చెన్నైలో జరిగిన ఎ20 ప్రపంచ కప్ 2026 మ్యాచ్లో న్యూజిలాండ్ కెనడాను ఎనిమిది వికెట్ల తేడాతో ఓడించడంతో యువరాజ్ సమ్రా సెంచరీ వృధా అయింది. 175 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, టిమ్ సీఫెర్ట్ మరియు ఫిన్ అలెన్ ల తొలి వికెట్ల నుండి కోలుకున్న కివీస్ జట్టు, గ్లెన్ ఫిలిప్స్ మరియు రాచిన్ రవీంద్ర అర్ధ సెంచరీలతో 29 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. ఈ విజయం సూపర్ ఎయిట్ దశలో న్యూజిలాండ్ స్థానాన్ని ఖరారు చేసింది. అంతకుముందు, సమ్రా ఒక మారథాన్ ఇన్నింగ్స్లో ఎ20 ప్రపంచ కప్ రికార్డు పుస్తకాలను బద్దలు కొట్టాడు, దీనితో కెనడా కివీస్పై 173/4 స్కోరు చేయగలిగింది. 19 ఏళ్ల సమ్రా 65 బంతుల్లో 110 పరుగులు చేసి టోర్నమెంట్లో సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడిగా (19 సంవత్సరాలు, 141 రోజులు) నిలిచాడు. సమ్రా కెప్టెన్ దిల్ప్రీత్ బజ్వాతో కలిసి తొలి వికెట్కు 114 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నాడు, అతను 39 బంతుల్లో 36 పరుగులు చేసి వికృతంగా రాణించాడు. 174 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో న్యూజిలాండ్, రాచిన్ మరియు ఫిలిప్స్ జతకట్టడంతో కేవలం 73 బంతుల్లోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఫిలిప్స్ 36 బంతుల్లో ఆరు సిక్సర్లు, నాలుగు ఫోర్లతో 76 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. రాచిన్ 39 బంతుల్లో 59 పరుగులతో నాటౌట్గా నిలిచి తన స్టేట్మెంట్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. కివీస్ జట్టు ఆరు పాయింట్లు మరియు 1.227 నెట్ రన్ రేట్తో తమ లీగ్ ప్రచారాన్ని ముగించింది. ఇప్పటికే అర్హత సాధించిన దక్షిణాఫ్రికా, నెట్ రన్ రేట్లో గ్రూప్లో అగ్రస్థానంలో ఉంది మరియు వారి చివరి లీగ్ మ్యాచ్లో ఖూజుతో తలపడుతుంది. కెనడా మూడు మ్యాచ్లలో గెలవలేదు మరియు తదుపరి వారి చివరి లీగ్ మ్యాచ్లో ఆఫ్ఘనిస్తాన్తో తలపడుతుంది. జస్కరన్ సింగ్ వేసిన తప్పుడు ఓపెనింగ్ ఓవర్లో వైడ్ మరియు నో-బాల్తో సహా 14 పరుగులు చేసిన తర్వాత కెనడా తొందరగానే దెబ్బతింది. ఫిన్ అలెన్ (8 బంతుల్లో 21) ఎదురుదాడి చేసి శివమ్ శర్మ అద్భుతమైన డైవింగ్ క్యాచ్కు పడిపోయాడు, ఆ తర్వాత టిమ్ సీఫెర్ట్ వెంటనే నిష్క్రమించాడు, న్యూజిలాండ్ 3.1 ఓవర్లలో 2 వికెట్లకు 30 పరుగులు చేసింది. అయితే, రాచిన్ కట్ చేసి 15 పరుగుల ఐదవ ఓవర్లో డీప్ పాయింట్పై సిక్స్ మరియు రెండు బౌండరీలతో సహా పవర్ప్లేలో న్యూజిలాండ్ 2 వికెట్లకు 60 పరుగులు చేయడంతో రాచిన్ మరియు ఫిలిప్స్ త్వరగా ఆటుపోట్లను తిప్పికొట్టారు.

## 19 ఏళ్ల యువరాజ్ సెంచరీ రికార్డు



చెన్నైలోని పీూ చిదంబరం స్టేడియంలో జరుగుతున్న ఎ20 ప్రపంచ కప్ 2026 గ్రూప్ దశ మ్యాచ్లో కెనడా జట్టు న్యూజిలాండ్తో తలపడుతోంది. ముందుగా బ్యాటింగ్ చేసిన జట్టు 173/4 పరుగులు చేసింది, యువరాజ్ సమ్రా సెంచరీ సాధించి స్టార్ ఆఫ్ షోగా నిలిచాడు. ఈ మ్యాచ్లో కెనడాపై న్యూజిలాండ్ ఓడిపోతే, సూపర్ 8లోకి వెళ్లే అవకాశాలు ప్రమాదంలో ఉన్నాయి. యువరాజ్ సెంచరీ కెనడా స్కోరుబోర్డుపై మంచి స్కోరు నమోదు చేయడంలో సహాయపడింది మరియు అతను రికార్డు పుస్తకాలలో తన పేరును కూడా లిఖించుకున్నాడు. యువరాజ్ ఎ20 ప్రపంచ కప్లో అతి పిన్న వయస్కుడైన సెంచరీ సాధించాడు కేవలం 19 సంవత్సరాల 141 రోజుల వయసులో, యువరాజ్ ఎ20 ప్రపంచ కప్లో సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడైన బ్యాట్స్మన్గా రికార్డు సృష్టించాడు.

19వై141డి - యువరాజ్ సమ్రా (కెన్) జం న్యూజిలాండ్, చెన్నై, 2026
22వై 127డి - అహ్మద్ షెహజాద్ (పాక్) జం నిషేధం, మీర్పూర్, 2014
23వై 156డి - సురేష్ రైనా (భారతదేశం) జం దక్షిణ ఆఫ్రికా, గ్రోస్ ఐలెట్, 2010
25వై 83డి- అలెక్స్ హేల్స్ (ఇంగ్లాండ్) జం శ్రీలంక, చటోగ్రామ్, 2014
25వై 327డి - గ్లెన్ ఫిలిప్స్ (న్యూజిలాండ్) జం శ్రీలంక, సిడ్నీ, 2022

సమ్రా ఇప్పటివరకు 18 టి20 లలో 459 పరుగులు చేశాడు, సగటు 32.78 మరియు స్ట్రైక్ రేట్ 159.37తో స్కోర్ చేశాడు.

కెనడా బ్లాక్క్యాప్స్పై మంచి పోరాటం చేసింది, వారు ప్రత్యర్థిని కేవలం 3.1 ఓవర్లలో 30/2కి తగ్గించారు. కానీ ఆ తర్వాత గ్లెన్ ఫిలిప్స్ మరియు రచిన్ రవీంద్ర కోలుకున్నారు. దక్షిణాఫ్రికా మరియు యుఎఇలతో జరిగిన టోర్నమెంట్లో ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్లోనూ కెనడా ఓడిపోయింది. టి20 ప్రపంచ కప్లో కెనడా టి20 ప్రపంచ కప్ చరిత్రలో కెనడా రెండోసారి అడుగుపెడుతోంది. 2024 ఎడిషన్లో వారు గ్రూప్ దశ నుంచి నిష్క్రమించారు, వారు ఆడిన నాలుగు మ్యాచ్లలో ఒక మ్యాచ్లో మాత్రమే గెలిచి, రెండు మ్యాచ్లో ఓడిపోయారు. అర్హత రికార్డులో ఆరు మ్యాచ్లలో నాలుగు గెలిచిన జట్టుకు సాద్ బిన్ జాఫర్ కెప్టెన్గా ఉన్నాడు.

# గోవా నాకు రెండో ఇల్లు లాంటిది

- ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్లో నాగ చైతన్య
- నాలుగో రౌండ్లో గోవా ఏసెస్ ప్రభంజనం

హైదరాబాద్ంవా నగరం అనూహ్య వేగంతో, ఇంజిన్ల గర్జనతో హోరెత్తిపోయింది. ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ (ఐఆర్ఎఫ్) 4వ రౌండ్ స్ట్రీట్ రేసింగ్లో ఆతిథ్య జట్టు 'గోవా ఏసెస్ జె.ఏ రేసింగ్' అద్భుత విజయాన్ని నమోదు చేసింది. స్థానిక అభిమానుల కేరింతలు, హోరాహోరీ పోరాటాల మధ్య సాగిన ఈ రేసు ప్రేక్షకులను ఉర్రూతలూగించింది.

ఈ రేసులో గోవా ఏసెస్ డ్రైవర్లు రౌల్ హైమాన్, ఫాబియన్ వోల్వెండ్ ప్రదర్శించిన సమన్వయం జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించింది. వీరిద్దరూ కలిసి నిర్ణీత లక్ష్యాన్ని 42:11.779 సెకన్లలో పూర్తి చేశారు. తొలి దశలో రౌల్ హైమాన్ మెరుపు వేగంతో కారును నడిపి, తన సమీప ప్రత్యర్థి కంటే దాదాపు 20 సెకన్ల ముందంజలో నిలిచి జట్టుకు గట్టి పునాది వేశారు. డ్రైవర్ల మార్పిడి తర్వాత వచ్చిన సేఫ్టీ కార్ కారణంగా లీడ్ తగ్గిపోయినప్పటికీ, ఫాబియన్ వోల్వెండ్ అద్భుతమైన నియంత్రణతో రేసును పూర్తి చేశారు.

**మహిళా డ్రైవర్ రికార్డు:** ఈ గెలుపు ద్వారా ఫాబియన్ వోల్వెండ్, ఈ ఛాంపియన్షిప్ చరిత్రలో రేసును గెలుచుకున్న రెండో మహిళా డ్రైవర్గా చరిత్ర సృష్టించింది.

భారత్లో మోటార్స్పోర్ట్ భవిష్యత్తు అద్భుతం: నాగచైతన్య ఈ రేస్ కు హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ యజమాని నాగచైతన్య, ఇతర జట్ల ఓనర్లు జాన్ అబ్రహం, కిచ్చా సుదీప్, సౌరవ్ గంగూలీ వంటి ప్రముఖులు హాజరై సందడి చేశారు. ఈ సందర్భంగా నాగచైతన్య మాట్లాడుతూ "గోవా నాకు రెండో ఇల్లు లాంటిది. భారత్ లో మోటార్స్పోర్ట్ పట్ల పెరుగుతున్న ఆదరణ చూడటం గర్వంగా ఉంది. నగర నడిబొడ్డున ఇలాంటి కఠినమైన ట్రాక్పై రేసును నిర్వహించడం ఒక సాహసం. యువ డ్రైవర్లకు తమ ప్రతిభను చాటుకునేందుకు ఇది గొప్ప వేదిక. భవిష్యత్తులో ఈ క్రీడ మరిన్ని శిఖరాలను అధిరోహిస్తుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు.

వరుసగా పది విజయాలను నమోదు చేసిన గోవా ఏసెస్ జట్టు ప్రస్తుతానికి తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. వేగం, టీమ్ వర్క్, పక్కా వ్యూహాలతో సాగిన ఈ రేసు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.

**ముఖ్య ఫలితాలు (రౌండ్ 4):**

1. గోవా ఏసెస్ జె.ఏ రేసింగ్ (రౌల్ హైమాన్, ఫాబియన్ వోల్వెండ్) -- 42:11.779
2. కిచ్చాస్ కింగ్స్ బెంగళూరు (సాచెల్ రోట్గే, రుహాన్ అల్వా) -- 42:12.759
3. స్పీడ్ డెమన్స్ ఢిల్లీ (అలిస్టర్ యూంగ్, కైట్లిన్ వుడ్) -- 42:16.601

ఛాంపియన్షిప్ పాయింట్ల వివరాలు (రౌండ్ 4 తర్వాత):

గోవా ఏసెస్ జె.ఏ రేసింగ్ - 145
స్పీడ్ డెమన్స్ ఢిల్లీ -144
కిచ్చాస్ కింగ్స్ బెంగళూరు- 119
కోల్కతా రాయల్ టైగర్స్ -106



హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ - 85
చెన్నై టర్బో రైడర్స్ -84

# ఒడిశా రగ్బీ క్వీన్ మీరారాణి

మీరారాణి హెంబ్రామ్ కథ ఎవరికైనా ఆశ్చర్యం కలిగించవచ్చు, ఎందుకంటే ఆ క్రీడాకారిణి జాతీయ మరియు అంతర్జాతీయ కీర్తికి ప్రయాణం అడ్డంకులతో నిండి ఉంది, కొన్ని ఆమెను విచ్ఛిన్నం చేశాయి మరియు మరికొన్ని ఆమెను కదిలించాయి. ఆమె రోజుకు రెండు భోజనం కూడా తినలేని సమయం ఉండేది. కానీ నేడు, పతకాలు, జాతీయ శిబిరాలు మరియు అంతర్జాతీయ టోర్నమెంట్లు ఆమెను నిర్వచించాయి మరియు ఆమెను







ఒడిశా రగ్బీ క్వీన్ అని సరిగ్గా ట్యాగ్ చేశారు. కియోంఝర్ జిల్లాలోని ఘాషిపురా బ్లాక్ పరిధిలోని గోపాల్పూర్ గ్రామంలో జన్మించిన మీరారాణి బాల్యం కష్టంగా ఉంది. మూడేళ్ల వయసులో తల్లిని కోల్పోవడం ఆమెకు మొదటిసారిగా బాధ కలిగించింది. ఐదుగురు పిల్లలను పెంచడానికి కష్టపడుతున్న సన్నకారు రైతు అయిన ఆమె తండ్రి దుర్గా హెంబ్రామ్ చివరికి వారిని సరైన ఆహారం మరియు విద్యతో పెంచాలని కియోంఝర్లోని ఒక అనాథాశ్రమానికి పంపాడు. కుటుంబంలో ఆహారం చాలా అరుదు. ప్రతిరోజూ మాలో ఐదుగురికి తినడానికి ఏదైనా వెతుకులాట ఉండేది. మా నాన్నను నేను నిందించను ఎందుకంటే మమ్మల్ని అనాథాశ్రమంలో వదిలివేయడం తప్ప అతనికి వేరే మార్గం లేదు. మేము మా బాల్యాన్ని అక్కడే గడిపాము. "ఈ రోజు, ఐదుగురు తోబుట్టువులు ఆర్థికంగా స్వతంత్రులు మరియు జీవితం పూర్తి వృత్తంలోకి వచ్చినట్లు అనిపిస్తుంది," అని మీరారాణి పేర్కొంది. ఆమె అనాథాశ్రమంలో ఉన్న సమయంలో, ఆమెను సింగపూర్ జంట దాదాపుగా దత్తత తీసుకుంది, లాంఛనాలు పూర్తయ్యాయి కానీ విధి ఆమెకు ఇతర విషయాలను సిద్ధం చేసింది. దత్తత కార్యరూపం దాల్చలేదు. 2006లో, ఆమెకు కళింగ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ప్రవేశం లభించింది. పేద నేపథ్యం నుండి భువనేశ్వర్కు వచ్చిన సిగ్గుపడే శాంతాలి అమ్మాయికి, కొత్త వాతావరణానికి సర్దుబాటు చేసుకోవడం అంత సులభం కాదు. 2007లో, లండన్ ప్రపంచ కప్ నుండి తిరిగి వచ్చిన అండర్-14 బాలుర రగ్బీ జట్టు విజయోత్సవ వేడుకను చూస్తున్నప్పుడు, ఆమెలో ఏదో క్రీడ పట్ల మక్కువ రేకెత్తింది. ఆమె ఆటలో తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని నిర్ణయించుకుంది మరియు తరగతిలో రగ్బీ ఆడటం ప్రారంభించింది. అక్కడి నుండి, ఆమె రగ్బీ ప్రయాణం ఎప్పుడూ ఆగలేదు, వెనక్కి తిరిగి చూడలేదు. కోచ్ రుద్రకేష్ జెనా ఆమె ముడి అథ్లెటిసిజంను ముందుగానే గుర్తించినట్లు గుర్తుచేసుకుంది. "ఆమె చురుకుదనం, పరుగు సామర్థ్యం మరియు వశ్యతను చూసిన తర్వాత మేము మీరాను ఎంచుకున్నాము. మరీ ముఖ్యంగా, ఆమె మొదటి రోజు నుండే దృష్టి సారించింది. నేను ఆమెను చూసినట్లు, అంకితభావం మరియు క్రమశిక్షణ ఆమెకు అతిపెద్ద బలాలు. అందుకే ఆమె దేశానికి మరియు రాష్ట్రానికి చాలా కాలంగా ప్రాతినిధ్యం వహించింది, "అని ఆయన గర్వంగా చెప్పారు. 2010లో న్యూఢిల్లీలో జరిగిన జాతీయ టోర్నమెంట్లో ఒడిశా స్వర్ణం గెలిచినప్పుడు మిరారాణి తొలిసారి జాతీయ విజయాన్ని రుచి చూసింది. 2012 నాటికి, ఆమె భారత జట్టులోకి తొలిసారిగా ఎంపికైంది. అప్పటి నుండి, ఆమె 12 సార్లు అంతర్జాతీయంగా భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది మరియు ఐదు సందర్భాలలో పతకాలు గెలుచుకున్న జట్లలో భాగంగా ఉంది. ఒడిశా జాతీయ ఛాంపియన్షిప్ గెలుచుకున్న జట్టులో ఏడుసార్లు సభ్యురాలిగా ఉన్న ఆమె, జకార్తా (ఇండోనేషియా), వియంటియాన్ (లావోస్), సింగపూర్, కొలంబో (శ్రీలంక) మరియు మనీలా (ఫిలిప్పీన్స్) అంతటా జరిగిన ఆసియా టోర్నమెంట్లలో పాల్గొంది. నేడు ఆమె క్రీడా నైపుణ్యాలు ప్రతికూలత కూడా ఎదగడానికి బలాన్ని పెంచుతాయని రుజువు చేస్తున్నాయి. అయితే, మిరారాణి ప్రయాణం ఎప్పుడూ బాధ లేకుండా లేదు. "నేను కళింగ స్టేడియంలో జాతీయ శిబిరంలో ఉన్నప్పుడు నా తండ్రి మరణించాడు. నేను దేశం కోసం ఆడుతున్నందున అతని అంత్యక్రియలకు హాజరు కాలేకపోయాను. "నా తల్లిదండ్రులు ఎక్కడ ఉన్నా నన్ను చూసి వారు గర్వపడతారని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను" అని ఆమె భావోద్వేగంగా చెప్పింది. ఆమె అన్నయ్య, కహ్ను చరణ్ హెంబ్రామ్, కష్టాలే ఆమెను బలోపేతం చేశాయని నమ్ముతాడు. "అన్ని తోబుట్టువులలో, మీరా చిన్నప్పటి నుంచీ మానసికంగా మరియు శారీరకంగా దృఢంగా ఉండేది. ఆమె జీవితంలో ప్రారంభంలోనే శారీరకంగా పని చేసేది. అదే ఆమె మనస్తత్వాన్ని నిర్మించింది.

# గిరోనా చేతిలో బార్సా 2-1 ఓటమి

సోమవారం గిరోనాలో జరిగిన మ్యాచ్లో స్పానిష్ ఛాంపియన్స్ బార్సిలోనా 2-1 తేడాతో ఓటమి పాలైంది, దీనితో వారు లా లిగాలో రియల్ మాడ్రిడ్ కంటే రెండు పాయింట్ల వెనుకబడిపోయారు. శనివారం లాస్ బ్లాంకోస్ రియల్ సోసిడాడ్ను ఓడించి కాటలాన్లను అధిగమించింది మరియు హన్సీ ఫ్లిక్ జట్టు ఆధిక్యాన్ని తిరిగి పొందడానికి హోరాహోరీ డెర్బీ ఘర్షణలో గిరోనాను ఓడించలేకపోయింది. బార్సిలోనా తరపున టీనేజ్ స్టార్ లామిన్ యమల్ పెనాల్టీని మిస్ చేశాడు, ఆమె గంట సమయం ముందు డిఫెండర్ పౌ క్యూబార్సీ ద్వారా ఆధిక్యంలోకి వచ్చింది. అయితే థామస్ లెమార్ మరియు ఫ్రాన్ బెల్ట్రాన్ గోల్స్ గిరోనా, 12వ స్థానంలో ఉంది, అద్భుతమైన పునరాగమనాన్ని సాధించడానికి సహాయపడ్డాయి. చివరికి గిరోనా దానికి అర్హురాలు, వారికి చాలా అవకాశాలు ఉన్నాయి, మేము చాలా చెడుగా డిఫెండ్ చేసాము," అని ఫ్లిక్ ఒప్పుకున్నాడు."మేము మంచి మానసిక స్థితిలో లేము, మంచి క్షణంలో కాదు, వారు తిరిగి సెట్ చేసుకోవడం ముఖ్యం అని నేను భావిస్తున్నందున నేను జట్టుకు రెండు రోజుల సెలవు ఇచ్చాను."చాలా దూరం ఉంది (వెళ్లాలి), మేము ఇప్పుడు రెండవ స్థానంలో ఉన్నాము, ఇప్పుడు మనం పట్టికలో మొదటి స్థానం కోసం పోరాడాలి."గత వారం కోపా డెల్ రే ఫస్ట్-లెగ్ సెమీ-ఫైనల్లో అట్లెటికో మాడ్రిడ్ చేతిలో 4-0 తేడాతో ఘోరంగా ఓడిపోయిన తర్వాత బార్కా ఇంకా తమ గాయాలను నెమరు వేసుకుంది, మరియు ఈ ఓటమి పరిస్థితిని మరింత దిగజార్చింది."మేము మెరుగుపడాలి ఎందుకంటే వారు మాపై ఈ రెండు గోల్స్ చేయలేరు" అని క్యూబార్సీ ఐగ్రాచీతో అన్నారు."మేము స్వీయ విమర్శనాత్మకంగా ఉండాలి, మేము గొప్ప ఆట ఆడలేదు, మేము మెరుగుపడాలి, కానీ ఇప్పుడు మనం విశ్రాంతి తీసుకోవాలి మరియు మా బ్యాటరీలను ఛార్జ్ చేసుకోవాలి."చాలా ఓపెన్ ఫస్ట్ హాఫ్లో రెండు జట్లు తమ దాడిని వదులుకున్నాయి మరియు బ్రేక్లో వారు గోల్ లేకుండానే వెళ్లడం విశేషమైనది. రాఫిన్హా తృటిలో షాట్ కొట్టాడు మరియు గోల్ సాధించినప్పుడు యమల్ గిరోనా గోల్ కీపర్ పాలో గజ్జనిగాపై నేరుగా కాల్పులు జరిపాడు. మరో ఎండ్లో ఉక్రేనియన్ స్ట్రైకర్ వ్లాడిస్లావ్ వనట్ అనేక అవకాశాలను కోల్పోయాడు. ఫెర్రాన్ టోర్రెస్ బార్కాకు మంచి అవకాశాన్ని అందించాడు మరియు రాఫిన్హా నిటారుగా ఉన్న జట్టుకు వ్యతిరేకంగా డ్రైవ్ చేశాడు, ఫ్లిక్ జట్టు ఓపెనర్ కోసం ముందుకు వచ్చింది. దాని ఓల్మోను డాలీ బ్లైండ్ బాక్స్లో వికృతంగా పడగొట్టినప్పుడు వారు దాన్ని సాధించాల్సి ఉంది, కానీ



యమల్ అక్కడి నుండి పోస్ట్ను తాకింది. 59 నిమిషాల తర్వాత జూల్స్ కౌండే క్రాస్ నుండి పావు క్యూబార్సి హెడర్ ద్వారా బార్సిలోనా ఆధిక్యంలోకి వెళ్ళింది, కానీ గిరోనా త్వరగా సమం చేసింది. థామస్ లెమర్ ఎరిక్ గార్సియా నుండి జారిపడి వనాట్ పాస్ను దగ్గరి నుండి తిప్పికొట్టాడు. ఇది గిరోనాకు అనుకూలంగా మారింది మరియు బార్కా గోల్ కీపర్ జోన్ గార్సియా నుండి కొన్ని అద్భుతమైన సేవ్లపై ఆధారపడింది, వారిని తేలుతూ ఉంచడానికి. స్టాపర్ ఇవాన్ మార్టిన్ మరియు వనాట్ను అద్భుతమైన డబుల్ సేవ్తో తిరస్కరించాడు, ఆపై తన కాలుతో జోయెల్ రోకాను అడ్డుకున్నాడు.

సూర్య www.suryaa.com

# సినిమా

## దేవర2పై క్లారిటీ



రాజమౌళి వంటి స్టార్ డైరెక్టర్ తరువాత అపజయమెరుగని డైరెక్టర్ అనిపించుకున్నాడు దర్శకుడు కొరటాల శివ.రైటర్‌గా నాలుగు సక్సెస్‌ఫుల్ సినిమాలకు పని చేసిన కొరటాల శివ 'మిర్చి'తో బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకుని తొలి మూవీతోనే స్టార్ డైరెక్టర్ల జాబితాలోకి చేరిపోయాడు. యూవీ క్రియేషన్స్‌కిది ఫస్ట్ మూవీ. అలాగే మైత్రీ మూవీ మేకర్స్‌ని 'శ్రీమంతుడు' సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి పరిచయం చేసి తొలి మూవీతోనే వారికి బ్లాక్ బస్టర్ హిట్‌ని అందించారు. అప్పటి వరకు వరుస ఫ్లాపుల్లో ఉన్న సూపర్ స్టార్ మహేష్‌కు ఈ మూవీతో సూపర్ సక్సెస్‌ని అందించి మళ్లీ ట్రాక్‌లోకి తీసుకొచ్చారు. ఎన్టీఆర్‌తో 'జనతా గ్యారేజ్', మహేష్ బాబుతో 'భరత్ అనే నేను' వంటి బ్లాక్ బస్టర్లని అందించి అప్పటి వరకు నాలుగు సూపర్ హిట్‌లని అందించి అపజయమెరుగని డైరెక్టర్ అనిపించుకున్నాడు. మెగాస్టార్ చిరంజీవి, రామ్ చరణ్‌తో చేసిన 'ఆచార్య' ఆ ట్యాగ్‌ని బ్రేక్ చేసింది. డైరెక్టర్‌గా కొరటాలకు బిగ్ షాక్ ఇచ్చింది. ఇద్దరు స్టార్లు నటించిన 'ఆచార్య' బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్ అనిపించుకుని అభిమానులతో పాటు సినీ లవర్స్‌ని షాక్‌కు గురి చేసింది. ఇలాంటి టైమ్‌లో ఉన్న కొరటాల శివ..యంగ్ టైగర్ ఎన్టీఆర్‌తో చేసిన యాక్షన్ డ్రామా 'దేవర'. మెన్ ఆఫ్ యాక్షన్ ఎన్టీఆర్‌ని రెండు విభిన్నమైన క్యారెక్టర్లలో చూపించిన ఈ మూవీ భారీ వసూళ్లని రాబట్టినా 'ఆర్ఆర్ఆర్' తరువాత ఎన్టీఆర్‌కు ఏర్పడిన క్రేజ్‌ని మాత్రం మ్యాచ్ చేయలేకపోయింది. హిట్ టాక్‌ని సొంతం చేసుకున్నా కానీ ఎన్టీఆర్ అభిమానుల్ని, సినీ లవర్స్‌ని ఆశించిన స్థాయిలో సంతృప్తిపరచలేకపోయింది. దీంతో 'దేవర' సీక్వెల్ ఉంటుందా? అనే అనుమానాలు సర్వత్రా వినిపించాయి. పర్సనల్ వీడియోలతో బ్లాక్ మెయిల్ దానికి తోడు ఎన్టీఆర్ ఇతర ప్రాజెక్ట్‌లలో బిజీగా ఉండటంతో ఇక 'దేవర' సీక్వెల్ కష్టమనే సంకేతాలు బలపడ్డాయి. ఈ నేపథ్యంలో 'దేవర 2' ఖచ్చితంగా ఉంటుందని, దీనికి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ జరుగుతోందని, పవంబర్ నుంచి ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుందని మేకర్స్ ప్రకటించి ఈ ప్రాజెక్ట్‌పై వస్తున్న రూమర్‌లకు చెక్ పెట్టే ప్రయత్నం చేశారు. అయినా సరే 'దేవర 2' షూటింగ్‌పై ఊహాగానాలు ఆగడం లేదు. నవంబర్ నుంచి షూటింగ్ ప్రారంభం అవుతుందని చెబుతున్నా అది నిజంగా జరుగుతుందా? అనే అనుమానాల్ని అంతా వ్యక్తం చేస్తున్నారు. దీంతో 'దేవర 2' మళ్లీ వార్తల్లో నిలుస్తోంది.

## ఆయా షేర్ ది ప్యారడైజ్
# ఫస్ట్ సింగిల్



నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం తన పాన్ వరల్డ్ సినిమా ది ప్యారడైజ్ షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీ కాన్వాస్ పై నిర్మిస్తున్నారు. టైటిల్ గ్లింప్స్, ఫస్ట్ లుక్ పోస్టర్లు ఇప్పటికే సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు, మేకర్స్ బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. ఫిబ్రవరి 24న నాని పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక వేడుకలకు టీమ్ సిద్ధమవుతోంది. అదే రోజున చిత్రంలోని ఫస్ట్ సింగిల్ "ఆయా షేర్"ను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గూస్‌బంప్స్ తెప్పించే ఈ ఇంట్రడక్షన్ ట్రాక్‌తో సినిమా ప్రమోషన్స్‌కు ఘనమైన ఆరంభం ఇవ్వబోతున్నారు మేకర్స్. ఈ పాటను వందలాది డ్యాన్సర్లతో భారీ సెట్లో చిత్రీకరించారు. నాని ఫియర్స్, మాస్సీ అవతార్‌లో కనిపించే ఈ సాంగ్ కోసం రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ పవర్‌ఫుల్ మాస్ ట్యూన్ అందించారు. సుధన్ మాస్టర్ రూపొందించిన డైనమిక్ కొరియోగ్రఫీ ఈ ట్రాక్‌ను విజువల్ స్పెక్టకిల్‌గా అలరించబోతోంది. అభిమానులకు ఇది బర్త్‌డే ట్రీట్‌గా మారనుంది. ఈ చిత్రంలో మోహన్ బాబు, బాలీవుడ్ నటుడు రాఘవ్ జుయాల్, సంపూర్ణేష్ బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సిహెచ్ సాయి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తారు, నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తారు అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్.

## సైలెంట్ హిట్‌గా 'నిలవే' నిలిచింది



సౌమిత్ పోలాడి హీరోగా నటిస్తూ సాయి కే వెన్నంతో కలిసి దర్శకత్వం వహించిన చిత్రం నిలవే. శ్రేయాసి సేన్ హీరోయిన్ గా నటించగా, హర్ష చెముడు, సుప్రియా ఐసోలా మరో జంటగా నటించారు. పి.ఒ.వి ఆర్ట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజ్ అల్లాడ, గిరిధర్ రావు పోలాడి, సాయి కే వెన్నం నిర్మించారు. ఈ చిత్రం ప్రేమికుల దినోత్సవం కానుకగా ఫిబ్రవరి 13న విడుదలై అద్భుతమైన రెస్పాన్స్ ను తెచ్చుకుంది. బిగ్గెస్ట్ మ్యూజికల్ లవ్ డ్రామాగా అందరి ఆదరణ అందుకుంది. ఈ సందర్భంగా మంగళవారం రామానాయుడు స్టూడియోలో సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత, గీత రచయిత చంద్రబోస్ వీడియో బైట్ ద్వారా స్పందిస్తూ బిగ్గెస్ట్ మ్యూజికల్ హిట్‌గా నిలిచిందని చెబుతూ టీమ్‌ను అభినందించారు. ముఖ్య అతిథిగా హాజరైన దర్శకులు వి సముద్ర మాట్లాడుతూ.. "ఈ వాలెంటైన్స్ డేకి విడుదలైన ఆరేడు చిత్రాల్లో 'నిలవే' సక్సెస్‌ఫుల్ టాక్ తెచ్చుకుంది.

# బాలీవుడ్ ప్రయాణం ఎలా ఉందంటే?



సౌత్ సినీ ఇండస్ట్రీలో పేరు ప్రతిష్టలు సంపాదించిన తర్వాత బాలీవుడ్ లోకి వెళ్లి అక్కడ కూడా సత్తా చాటాలని చాలా మంది నటీనటులు అనుకుంటూ ఉంటారు. కానీ ఒక ఇండస్ట్రీ నుంచి మరో ఇండస్ట్రీకి వెళ్లినప్పుడు ఎవరికైనా అక్కడి పరిస్థితులు, పని చేసే విధానం, వాతావరణం ఎప్పుడూ సులభంగా అనుకూలించవు. ఈ నేపథ్యంలోనే సౌత్ నుంచి నార్త్ కు వెళ్లిన వాళ్లు పలు ఇబ్బందులు పడుతుంటారు. 2019లో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన రెజీనా బాలీవుడ్ లో ఎదుర్కొన్న పరిస్థితుల గురించి ఇప్పటికే పలువురు కామెంట్స్ చేయగా, తాజాగా రెజీనా కసాండ్రా హిందీ చిత్ర పరిశ్రమలో తనకు ఎదురైన అనుభవాల గురించి మాట్లాడి చర్చల్లో నిలిచారు. దశాబ్దానికి పైగా తెలుగు, తమిళ సినిమాల్లో నటించిన రెజీనా, 2019లో ఏక్ లడకీ కో దేఖా తో ఐసా లగా అనే సినిమాతో హిందీ చిత్రసీమలోకి అడుగుపెట్టారు. బాలీవుడ్ లో తన ప్రయాణం తాను ఊహించినంత సులభంగా సాగలేదని, హిందీ భాషపై తాను పూర్తి పట్టు కలిగి ఉన్నా, మాట్లాడటంతో పాటూ హిందీ రాయగలిగినా, వేరే సినిమాల్లో ఇతర హీరోయిన్లలాగా తాను డబ్బింగ్ ఆర్టిస్టులను వినియోగించుకోకపోయినా, తన డబ్బింగ్ తానే స్వయంగా చెప్పుకున్నప్పటికీ, బాలీవుడ్ లో తాను పూర్తిగా కలిసిపోయాననే ఫీలింగ్ కలగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పర్సనల్ వీడియోలతో బ్లాక్ మెయిల్ బయటి వ్యక్తిలా అనిపించేది సౌత్ నుంచి వచ్చిన నటిగా తనను కొందరు వేరేలా చూశారని, తన నేపథ్యాన్ని తక్కువ చేసి చూసిన సందర్భాలు కూడా ఎదురయ్యాయని రెజీనా తెలిపారు. కొందరి ప్రవర్తన, మాట్లాడే తీరు తనను అసౌకర్యానికి గురి చేసిందని, అవన్నీ తనను ఒక బయటి వ్యక్తిలా చూపించేవని, వేరే పరిశ్రమ నుంచి వచ్చానని భావించి కొందరు తనను దూరంగా పెట్టారని కూడా రెజీనా వ్యాఖ్యానించారు. అందరూ ఒకేలా ఉండరు. అయితే బాలీవుడ్ మొత్తం అలాంటిదే కాదని కూడా రెజీనా ఈ సందర్భంగా క్లారిటీ ఇచ్చారు. అందరూ ఒకేలా ఉండరని, తనకు మద్దతుగా నిలుస్తూ, గౌరవించిన వాళ్లు కూడా ఉన్నారని ఆమె పేర్కొన్నారు. కొత్త వాతావరణం, కొత్త పని విధనం, కొత్త వ్యక్తులతో కలిసి వర్క్ చేయడం మొదట్లో భయాన్ని, టెన్షన్ ను కలిగించిందని చెప్పిన రెజీనా, పని చేసిన ప్రతీ ఇండస్ట్రీలోనూ తాను సౌకర్యవంతమైన వాతావరణాన్ని సృష్టించుకోవడానికి ప్రయత్నిస్తానని చెప్పారు.

## ప్రత్యూష ఘటనపై 24 సంవత్సరాల క్రితమే సినిమా



ప్రత్యూష కన్నతల్లి పట్టు వదలని వంటరి పోరాటాల ఫలితంగా 24 సంవత్సరాల తర్వాత నేడు సుప్రీంకోర్ట్ శిక్షలు విధించిన నిందితులను నిలదీస్తూ వర్ధమాన నటి ప్రత్యూష మరణంపై ఆనాడే డైరెక్ట్ గా ప్రత్యూష అనే పేరు పెట్టి సినిమా తీయడం సామాన్యమైన విషయం కాదు. దానికి గట్స్ ఉండాలి. ఎంతో గుండె ధైర్యం,తెగింపు కావాలి. ప్రత్యూష మరణం వెనుక నాటి మంత్రుల కొడుకులు పోలీస్ అధికారుల కుమారులు, పెద్ద పెద్ద బడా బాబులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల పిల్లలు ఉన్నారని తెలిసి కూడా అన్నింటికీ తెగించి కళామతల్లి నమ్మకంతో నూ నూగు మీసాల వయస్సులో ఉన్న సత్యారెడ్డి అనే ఒక యువ నిర్మాత ఒక ముందుకు వచ్చి అన్నపూర్ణ స్టూడియోలో నాటి ప్రముఖ యువ హీరో ప్రముఖ విలన్ అంకుశం రామిరెడ్డి, తెలంగాణ శకుంతల, కాస్ట్యూమ్స్ కృష్ణ, ఏవీఎస్, రమ్యశ్రీ ఐరన్ లెగ్ శాస్త్రి,కళ్ళు చిదంబరం,తిరుపతి ప్రకాష్తో పాటు భారీ తారగానం పెట్టి పెద్ద స్థాయిలో సినిమా ఓపెన్ చేయడం జరిగింది. అప్పుడప్పుడే ప్రత్యూష మరణం తోటి ఉమ్మడి తెలుగు రాష్ట్రం తో పాటు భారతదేశమంతా సంచలమైన సంఘటన కావడంతో నాటి ప్రింట్ మీడియా, అప్పుడప్పుడే వస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా, దూరదర్శన్లు ఈ సినిమా గురించి ఊహకందని ప్రచారం చేయటంతో ఒక్కసారిగా ఈ సినిమాకు హైప్ వచ్చింది. దీంతో ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్న వర్ధమాన హీరో భయపడి ఆమె మరణం వెనక చాలామంది పెద్దలు ఉన్నారు దయచేసి మీరు ఇచ్చిన అడ్వాన్స్ వెనక్కి తీసుకోండి భవిష్యత్తులో మీ సినిమాలో తక్కువ రెమ్యూనరేషన్ కి నటిస్తాను నన్ను క్షమించండి అని అడ్వాన్సుని వెనక్కి ఇవ్వడం జరిగింది. హీరోతో పాటు రచయిత,గేయ రచయిత, గాయకులు కూడా భయపడి అడ్వాన్స్ లను వెనక్కిఇచ్చేసారు.

## హే బల్‌వంత్ లాంటి సినిమా కోసం
# ఎదురు చూశాను

**ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి, ఈషా వంటి బ్లాక్‌బస్టర్స్ చిత్రాలను అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటిల సక్సెస్‌ఫుల్ ద్వయం తాజాగా నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై 'హే బల్‌వంత్ ( హే భగవాన్ చిత్రం టైటిల్ మార్పు) అనే ఫుల్‌లెంగ్త్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. గోపీ అచ్చర దర్శకత్వంలో త్రిశుల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి.నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీని ఫిబ్రవరి 20న రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో హీరో సుహాస్ మంగళవారం పాత్రికేయులతో ముచ్చటించారు. ఆ విశేషాలివి.**

**హే భగవాన్ నుండి హే బల్‌వంత్ టైటిల్ మార్చడానికి కారణమేమిటి?**
భగవాన్ అంటే భగవంతుడు అనే అర్థం వస్తుంది కాబట్టి టైటిల్ మార్చాలని సెన్సారు వారు సూచించడంతో హేబల్‌వంత్‌గా మార్చాం. సినిమాలో నరేష్ క్యారెక్టర్ పేరు మార్చాం. సినిమా టైటిల్‌తో పాటు సినిమా కాన్సెప్ట్‌ను కూడా సెన్సారు వాళ్లు పరిగణనలోకి తీసుకున్నారు.

**ఈ సినిమాలో మీ పాత్ర ఎలా ఉంటుంది?**
చిన్నప్పటి నుంచి బిజినెస్ చేయాలని ఆలోచించే కుర్రాడు, నాన్న బిజినెస్‌ను టేకప్ చేయాలని అనుకుంటాడు. అప్పుడు అతనికి ఎదురైన పరిణామాలు ఏమిటి? నాన్న బిజినెస్ ఏమిటి? ఇలా సినిమా పూర్తి ఎంర్‌టైన్‌మెంట్‌గా, నా పాత్ర కూడా వినోదాత్మకంగా ఉంటుంది.

**ఈ సినిమా చాలా తక్కువ వర్కింగ్ డేస్‌లో ఈ సినిమాను పూర్తి చేశారట?**
అవునండి.. నా కెరీర్‌లో సినిమా ఒకే కాగానే పూర్తిచేసి చాలా త్వరితగతిన విడుదల చేస్తున్న సినిమా హే బల్‌వంత్ సినిమా కూడా ఎంతో క్వాలిటీగా ఉంటుంది. నా కెరీర్‌లో మళ్లీ ఇంత ఫాస్ట్‌గా సినిమా జరుగుతుందా అనిపించింది.

**సినిమా ఒకే చేయడానికి కారణం?**
కథ వినగానే నచ్చింది. ముఖ్యంగా ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఎమోషన్‌గా కనెక్ట్ అయ్యాను. సినిమా మేము అనుకున్నదాని కంటే వందరెట్లు బెటర్‌గా ఉంది.

**ఈ సినిమా సుహాస్ 2.0 అనుకోవచ్చా?**
అంత పెద్ద పదాలు వాడకండి. కాకపోతే ఈ సినిమా అయితే నాకు విజయాన్ని అందిస్తుందనే నమ్మకం ఉంది.

**ప్రతి సినిమా కోసం మీ ఎఫర్ట్ పెడుతున్నారు? కానీ సరైన సక్సెస్ రాలేకపోతే ఎలా అనిపిస్తుంది?**
విజయం కోసం ఎదురుచూడటమే.. బాధగా అనిపిస్తుంది. కానీ వెంటనే తదుపరి సినిమాకు రెడీ అవుతున్నాను.

**హే బల్‌వంత్ పట్ల ఎలాంటి అంచనాలు ఉన్నాయి?**
ఈ సినిమాపై అందరికి నమ్మకం ఉంది. వంశీ నందిపాటి గారు మాకు ఈ సినిమాకు ఎంతో ధైర్యం ఇస్తున్నారు. వరుస ఫెయిల్యూర్స్ తరువాత అందరూ కంట్రోల్‌గా ఆలోచించి చేయమని అన్నారు., ఇంట్లో మా శ్రీమతి కూడా చెప్పింది. అందుకే మంచి సినిమాలు చేయాలని కొంత బ్రేక్ ఇచ్చి హేబల్ వంత్ చేశాను.

**తమిళ్ సినిమా మందాడిలో మీ పాత్ర ఎలా ఉండబోతుంది.**
మందాడిలో మెయిన్ విలన్ తమిళ్ సినిమా. సినిమా రిజల్ట్ తరువాత తమిళంలో బిజీ అయ్యే అవకాశం ఉంది. నేను వెయిట్ చేసిన లుక్ అండ్ క్యారెక్టర్. అంబాజీ పేట సినిమా చూసి ఈ సినిమా కోసం నన్ను అప్రోచ్ అయ్యారు.



# అందరికి రిలేట్ అయ్యే బుకీ



అజయ్ దిషన్, ధనుషా హీరో హీరోయిన్స్ గా గణేష్ చంద్ర దర్శకత్వంలో రూపొందిన యూత్ ఫుల్ ఎంటర్టైనర్ బుకీ. విజయ్ ఆంటోనీ సమర్పణలో శరవంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్స్ పై రామంజేయులు జవ్వాజీ నిర్మించారు. సునీల్, లక్ష్మి మంచు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే తమిల్ లో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ ని అందుకుంది. తెలుగులో ఈ సినిమా ఫిబ్రవరి 20న గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ వేడుకకు మంచు లక్ష్మి గారు రావడం చాలా ఆనందంగా ఉంది. వారితో కలిసి మరిన్ని చిత్రాలు చేయాలని కోరుకుంటున్నాను. గణేష్ అద్భుతమైన డిఓపీ, దర్శకుడు. ఈ సినిమా మ్యాసివ్ హైబడ్జెట్ మూవీలా కనిపించడానికి కారణం కూడా తన విజన్. ఈ సినిమా తర్వాత కచ్చితంగా మీరందరూ ఆయన్ని సపోర్ట్ చేస్తారు. భాష్యశ్రీ గారితో బిచ్చగాడు నుంచి జర్నీ కొనసాగుతోంది.

ఈ సినిమాకి ఇచ్చిన అద్భుతమైన మాటలు రాశారు. అజయ్ మార్గన్ తో చాలా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. బుకీ కూడా తన నటన మీ అందరినీ అలరిస్తుంది. తెలుగు ఆడియన్స్ ఒక మంచి టాలెంట్ ని సపోర్ట్ చేస్తారు. తనని కూడా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. ధనుషా స్క్రీన్ పై చాలా క్యూట్ గా ఉంటుంది. ఈ సినిమాలో లక్ష్మి గారు, సునీల్ గారి పెర్ఫార్మెన్స్ అదిరిపోతుంది. ఈ సినిమా క్లైమాక్స్ చూస్తున్నప్పుడు ఖచ్చితంగా కన్నీళ్లు వస్తాయి. అంతా రిలేట్ చేసుకునేలా ఉంటుంది. నిర్మాత రామ్ గారితో మార్గన్ నుంచి అసోసియేషన్ ఉంది. సురేష్ ప్రొడక్షన్స్ కి కృతజ్ఞతలు. వారితో మా అసోసియేషన్ కొనసాగుతుంది. చాలా మంచి సినిమా. ఫిబ్రవరి 20న థియేటర్స్ లో చూసి తప్పకుండా మీరందరూ సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044